ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

20-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 170, పేజీలు : 10+4 వెల : 6.50


'పుతిన్‌ను అరెస్టుచేస్తే రష్యాతో యుద్ధం ప్రకటించినట్లే'

ఉద్ధవ్ థాకరే, అజిత్ పవార్ల తొలిసారి భేటీ 5లో



## నేటినుంచి వర్షాకాల పార్లమెంట్

### వాడివేడి అస్త్రశస్త్రాలతో విపక్ష ఐక్యకూటమి సిద్ధం

### చర్చకు వస్తున్న 21 కొత్త బిల్లులు, ఏడు పాత బిల్లులు

**న్యూఢిల్లీ,జులై 19:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ప్రతిపక్షాలు అస్త్రశస్త్రాలు సిద్ధంచేసుకుంటుండగా కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకోవాలని అధికారపక్షం సిద్ధం అవుతోంది. రెండువైపులా ప్రత్యేక కూటముల సమావేశాలు నిర్వహించి వేటికవే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం అవుతున్నట్లు ప్రకటించుకున్నాయి.
విపక్ష కూటమి మొత్తం కొత్తపేరుతో ఇండియాగా అవతరిస్తుంటే ఎన్డీయే కూటమిలోకి సుమారు 38 పార్టీలవరకూ వస్తున్నట్లు ప్రకటించుకున్న కూటములు ఇపుడు వర్షాకాల సమావేశాలపై దృష్టిసారించాయి. ప్రత్యేకించి ఉమ్మడి పౌరశిక్షాస్మృతి బిల్లును ప్రవేశపెట్టేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నిస్తోంది. లాకమిషన్ నివేదిక ఇప్పటికే న్యాయశాఖకు వెళ్లింది. పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా సిఫారసులను సేకరించింది. ఇక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడమే తరువాయి. అలాగే ఢిల్లీలో అధికారుల ≫2

# అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

- సీజనల్ వ్యాధులపట్ల తక్షణ చర్యలు
- అందుబాటులో డెంగీ, మలేరియా పరీక్షా కిట్లు
- గుంటూరులో వ్యర్ధాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే కర్మాగారం
- దోమల నివారణకు 10,628 థర్మల్ ఫాగింగ్ మిషన్లు: సిఎం జగన్



**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తరుణవ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. డెంగీ, టైఫాయిడ్, మలేరియా వంటి తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా వ్యాధుల ముందస్తు నియంత్రణను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో ఫీవర్ సర్వే జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయి నుంచి అంటే విలేజ్ హెల్త్‌క్లినిక్‌లనుంచి ప్రాథమిక,సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలు, జిజిహెచ్‌ల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచామన్నారు. ఆయా వ్యాధులను గుర్తించే పరీక్షల కిట్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజలకు వైద్యఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచుతామన్నారు. ఇదే సందర్భంలో వర్షాల వలన వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుద్ధ పరిస్థితులు చక్కదిద్దుతున్నామన్నారు. సిఎం జగన్ తరుణవ్యాధులపై అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.
గ్రామాల నుంచి నగరాలవరకు పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం, స్వచ్ఛమైన మంచినీరు, పరిసరాల పరిశుభ్రతలు ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లుతో పాటు ఇతర వైద్య సిబ్బంది అన్ని సమయాల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఫీవర్ సర్వే నివేదికలను అనుసరించి వైద్యసేవలను అందించేదిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో ఎంతటి వ్యయం ఎంతైనా భరించడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాడలంటే ప్రతి గ్రామం, పట్టణం, నగరం పరిశుభ్రంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని 65నాన్ అమృత్ సిటీల్లో సెప్టిక్ టాంక్‌ల నుండి సేకరించిన వ్యర్థాలను శుద్ధి చేసేందుకు పీకల్ స్లడ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్‌టిటిపి) ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. క్లిన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ. లిటర్‌ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పర్చాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించడం ఎంత ముఖ్యమో, వాటిని పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.
విలేజ్ క్లినిక్‌ల ద్వారా నీరు, గాలిలో కాలుష్యంపై పరీక్షలు చేయించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యంపైనా నివేదికలు తెప్పించుకుని ఎప్పటికప్పుడు చర్యలను తీసుకోవాలని తెలిపారు. మంచినీటి ట్యాంక్‌లను పరిశుభ్రం చేయించాలన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నిరంతరం దృష్టిపెట్టాలన్నారు. ఎక్కడా కుడా మురుగునీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లలో అత్యాధునిక విధానాలను పాటించాలన్నారు. క్లాప్ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తున్న కమాండ్ కంట్రోల్ రూపంలో సమర్ధలైన అధికారులను పెట్టాలన్నారు. క్లిన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ. లిటర్‌ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పర్చాలన్నారు. గ్రామాల్లో డస్ట్‌బిన్స్ లేని వాళ్ళకు డస్ట్‌బిన్స్ ఇవ్వాల ≫2




### హెచ్-1 బి వీసాలు పెంచండి

#### భారత్ టెక్కీ కంపెనీల డిమాండ్

**వాషింగ్టన్, జులై 19:** నిపుణుల కొరత తీవ్రంగా ఉండడంతో హెచ్1బి వీసాల కోటాను 65వేల నుంచి రెట్టింపు చేయాలని 2,100 చిన్న, మధ్య శ్రేణి ఐటి కంపెనీలు అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశాయి. వీటిల్లో భారతీయుల నిర్వహణ లోనివి కూడా చాలా ఉన్నాయి. అక్కడి టెక్నాలజీ కంపె ≫2




### శక్తివంతమైన పాస్‌పోర్టుల్లో సింగపూర్ నం.1

**సింగపూర్, జులై 19:** ప్రపంచంలో శక్తిమంతమైన పాస్‌పోర్టు కలిగిన దేశంగా సింగపూర్ జపాన్‌ను అధిగమించి ఈ యేడాది అగ్ర స్థానంలో నిలిచింది. ఈ పాస్‌పోర్టు ఉన్న వారు వీసా రహితంగా, వీసా ఆన్ అరైవల్ విధానంలో ప్రపంచవ్యాప్తంగా 192 దేశాల్లో పర్యటించవచ్చు. గత అయిదేళ్లుగా తొలి స్థానంలో కొనసాగుతున్న జపాన్ ఈసారి మూడోస్థానానికి పడిపోయింది. వీరి పాస్‌పోర్టు ద్వారా గతంలో 193 ≫2



### విశాఖలో భార్యాభర్తల ఆత్మహత్య

#### నిరుద్యోగుల నుంచి ఒత్తిడే కారణం

**విశాఖ క్రైమ్- ప్రభాతవార్త:** విశాఖలో మరో విషాదం నెలకొంది. పిఎంపాలెం పిఎస్ పరిధిలో భార్యాభర్తలు ఉసురు తీసుకొన్నారు. మృతులు వివిధ సంస్థల్లో ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి డబ్బులు కలెక్ట్ చేశారు. దీంతో నిరుద్యోగుల నుంచి డబ్బులు చెల్లించమని ఒత్తిడి వచ్చింది. భార్యాభర్తలకు నిధులు సమకూరక పోవడంతో ≫2

## అటు ఎన్డీయే, ఇటు 'ఇండియా'కూ దూరం




### ఢిల్లీకి వెళ్లని వైఎస్సార్సీ, బిఆర్ఎస్, టిడిపి, ఎంఐఎం

### మేము అంటరానివాళ్లమా? విపక్షాలపై ఎంఐఎం ఆగ్రహం

### అమిత్‌షాతో సహా బిజెపి పెద్దలతో వరుసగా పవన్ కల్యాణ్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై19:** వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఇప్పటి నుంచే దేశ రాజకీయాలు వాడి వేడిగా సాగుతున్నాయి. ఒకవైపు ఎన్డీయే కూటమి సంఖ్య రీత్యా అదనంగా పలు పార్టీలను చేర్చుకోగా, విపక్ష కూటమి మాత్రం తమతో కలిసొచ్చే వారిని ఆహ్వానించి ఇండియా పేరుతో కూటమిగా ఏర్పడింది. రెండు దఫాలు సమవేశమైన విపక్షాల కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరో ఖరారు చేయకుండా ఇతర మిత్రపక్షాలకు అవకాశాన్ని ఇచ్చింది. ఎన్డీయే కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి మళ్లీ మోడీయేనని బిజెపి స్పష్టం చేసింది. అయితే ఈ రెండు కూటముల వద్దకు తెలుగు రాష్ట్రాలనుంచి అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ(ఏపీ), భారత్ రాష్ట్ర సమితి(తెలంగాణ) వెళ్లలేదు. ఎపి సిఎం వైస్ జగన్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో సఖ్యంగానే ఉన్నా, ఆయన ఎన్డీయే కూటమిలోకి ఆహ్వానం లేదు. అదే జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఎన్డీయే సమావేశానికి రావాల్సిందిగా తొలిసారి ఆహ్వానించారు. ఆయన వెళ్లారు కూడా. వచ్చే ఎన్నికల్లో బిజెపి, జనసేన కలిసి పోటీ చేసేందుకు బిజెపి అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ ఉంది. ఆ రెండు పార్టీలు పొత్తులు పెట్టుకునేందుకు సన్నద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయికూడా. బిజెపి ఎపి నూతన అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇటీవల పదాధికారుల సమావేశం నిర్వహించి జనసేన పార్టీతో పొత్తు ఉంటుందని, బిజెపి, జనసేన కలిసి పనిచేస్తాయని స్పష్టం చేశారు. ఎన్డీయే సమావేశానికి తెలుగు దేశం పార్టీనిఆహ్వానించలేదు. జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ మాత్రం టిడిపి, బిజెపి, జనసేన కలిసి వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఓడించాలని పట్టుబడుతున్నారు. కానీ తెలుగుదేశం పార్టీని మాత్రం బిజెపి దగ్గరకు రానీవ్వడం లేదు. బిజెపి అధిష్ఠానం ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదు. ఎన్డీయే సమావేశం తర్వాత ఢిల్లీలోనే ఉన్న ఎపి బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జ్ మురళీధరన్‌తో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. టిడిపిని కలుపుకుపోవాలని బిజెపి అధిష్ఠానంపై ఆయన వత్తిడి చేస్తున్నట్లు సమాచారం. బిజెపితో టిడిపిని కలిపేందుకు పవన్ చేస్తున్న ప్రయత్నాలపై సిపిఐ అగ్రనేత నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నారాయణ చేసిన వ్యాఖ్యలపై జనసేన తెలంగాణ ప్రాంత ఇన్‌చార్జ్ శంకర్‌గౌడ్ తీవ్రంగా స్పందించారు. ఇన్నాళ్లూ నారాయణ వయసుకు గౌరవం ఇచ్చామని, తమ అధినేతపై ఇంకోసారి నోరు జారితే బుద్ధి చెబుతాం అంటూ హెచ్చరించారు.
కాగా, పవన్ కల్యాణ్ మరోసారి కేంద్ర పెద్దలను ఒప్పించే యత్నాలు చేస్తున్నారు. ఈమేరకు బుధవారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిశారు. గురువారం కూడా ఆయన ఢిల్లీలోనే ఉండనున్నారు. ఇదిలా ఉండగా, ఏపీలోని వైఎస్సార్సీ ప్రభుత్వం కేంద్రంతో సఖ్యతగా ఉన్నా వ్యూహాత్మకంగా ఎన్డీయేతో దూరంగా ఉన్నట్లు సమాచారం. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎన్డీయే కూటమికి, ఇండియా కూటమికి దూరంగా ఉంటూ జాతీయ స్థాయిలో విస్తరించే యోచనలో ఉంది. పాట్నాలో విపక్షాల కూటమి తొలి సమావేశ వివరాలను తెలియజేసేందుకు సమాజ్‌వాద్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ హైదరాబాద్‌కు వచ్చి బిఆర్ఎస్ అదినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. విపక్ష కూటమిలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న బిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి పార్టీలకు దూరంగా ఉంటూ ప్రత్యామ్నాయ పార్టీగా విస్తరించే యత్నాల్లో ఉంది. ఇప్పటికే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి పలు పార్టీల స్థానిక నేతలు హైదరాబాద్‌కు వచ్చి బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. బెంగుళూరులో జరిగిన విపక్షాల సమావేశానికి తమను ఆహ్వానించకపోవడంపై ఎంఐఎం పార్టీ మండిపడింది. ఎంఐఎం అధికార ప్రతినిధి వారస్ పఠాన్ మాట్లాడుతూ... విపక్షాల సమావేశానికి పిలవకుండా ఎంఐఎంను ఎలా విస్మరిస్తారని ప్రశ్నించారు. విపక్ష పార్టీలు తమను అంటరాని పార్టీగా చూస్తున్నాయని దుయ్యబట్టారు. వారికి తాము అంటరానివాళ్లుగా కనపడుతున్నామని మండిపడ్డారు.



బుధవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

## పోలవరం పనులు తనిఖీ చేసిన మంత్రి అంబటి

**పోలవరం జులై 19 ప్రభాతవార్త:** ఈ సీజన్లో వచ్చే గోదావరి వదరలకు ఎర్తకం రాక్ ఫీల్డ్ డ్యాం ప్రాంతంలో చేస్తున్న ఇసుకతో ఫల్ ఫీలింగ్ పనులకు ఎటువంటి ఆటంకాలు లేవని త్వరతగతిన పనులు చేసేవిధంగా ముందుకు సాగుతున్నట్లు జలవనులరుల మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం పోలవరం ప్రాజెక్టులోని గోదావరి నది మధ్యలో ఏర్పాటు చేసిన ఎగువ, దిగువ కాపర్ డ్యాం, డయాఫ్రమ్ వాల్ స్పిల్ వే గైట్ బండ్ ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ ఎగువ, దిగువ కాపర్ డ్యాంలు నిర్మాణం చేపట్టి 5 సంవత్సరాలు పూర్తయిందన్నారు. నిపుణులు చెప్పినదానిని బట్టి ఈ కాపర్ డ్యాంలకు 3 సంవత్సరాలకే గ్యారంటీ ఉంటుందని ఈ మధ్యలోనే ఎర్త్ కం రాక్ ఫీల్ డ్యాం పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఇది మా తప్పితం కాదు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుదే. ఆయన చేసిన తప్పుల వల్ల ఎగువ కాపర్ డాం ద్వారా సిపిజిలు ఏర్పాడాయని అన్నారు. ప్రస్తుతానికి పనులు జరుగుతున్నాయని అన్నారు. గోదావరి వరద మరింత బాగా పెరిగితే ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎగువ కాపర్ డ్యాం నుంచి వచ్చే సిపిజిని ఏవిధంగా తొలగించాలని ఇంజనీర్లుతో చర్చించడం జరిగిందన్నారు. గైడ్ బండ్ కుంగి పోయిందని పెద్ద ఎత్తున రాశారని, దీని వల్ల నష్టం ఏమిటి అని ప్రశ్నించారు. గైడ్ బండ్ అనేది ప్రాజెక్టు డిజైన్‌లో లేదు గోదావరి వదర ఉధృతికి సుడిగుండాలు ఏర్పాడి స్పిల్ వే పై భారం ఎక్కువ ఉంటుందనే ఉద్దేశంలో గైడ్ 81 కోట్ల రూపాయలు నిర్మించామన్నారు. ఎగువ కాపర్ పెంచడం జరిగిదని ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. 55 వేల జాతీయ ప్రాజెక్టు విషయంలో ప్రొటోకాల్ పాటించకుండా గత ప్రభుత్వం ఇష్టంవచ్చినట్లు పనిచేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టులో ఎగువ, దిగువ కాపర్ డ్యాం, స్పిల్ చానెల్, పైలెట్ చానెల్, అప్రోచ్ చానెల్, నదిని మళ్లించడం వైఎస్సార్సీ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. కేంద్ర జలసంఘం, నేషనల్ హైడ్రో ప్రాజెక్టు కొర్పొరేషన్ నిపుణులు డయాఫ్రమ్ వాల్ పరిశీలించిన తరువాత వారి సూచనలు మేరకు డయాఫ్రమ్ వాల్‌కు మరమత్తులా లేక దానికి సమాంతరంగా మరో డయాఫ్రమ్ వాల్ నిర్మించడమా అన్నది జరుగుతుందన్నారు.



బుధవారం అమిత్‌షాతో భేటీ అయిన పవన్ కల్యాణ్

## అమిత్‌షాతో పవన్ భేటీ

**విజయవాడ, జులై19,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షాను జెఎస్పీ నేత పవన్ కలుసుకున్నారు. నేటి సాయంత్రం తరువాత అమిత్‌షా జెఎస్పీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీతో కలిసి భేటీ అయ్యారు. ఎన్డీఏ పక్షాల సమావేశానికి పవన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అంశాలపై ప్రస్తావన రాకపోవడంతో ఆయన బిజెపి నేతలను కలుస్తున్నారు. ఈ ఉదయం బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మురళీధరన్‌ను కలుసుకున్నారు.
ముందుగా అనుకున్న షెడ్యూల్‌ను అనుసరించి బుధవారం ఆయన పర్యటన ముగియవలసి ఉంది. అయితే పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో చివరి క్షణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి, అనుహ్యంగా ఆయనకు అమిత్‌షాతో భేటీ అవకాశం లభించింది. ఈ భేటీలో పవన్ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలపై చర్చించారు. రాష్ట్రంలో పొత్తులు విషయాన్ని ప్రస్తావించారు. టిడిపితో కలిసి పోటీ చేస్తే ఎపిలో జగన్ పాలనకు ఫుల్‌స్టాప్ పెట్టవచ్చునని అమిత్‌షాకు పవన్ వివరించా రంటున్నారు. ఈ అంశం ఎన్నికలకు ముందు ఆలోచిద్దామని అమిత్‌షా పవన్‌కు చెప్పినట్లు సమాచారం.
ముందు ఎపిలో బిజెపి, జెఎస్పీ పొత్తులో కలిసి వున్నందున ఒక కార్యచరణతో ఉభయ పార్టీలు ముందుకు వెళ్లాలని అమిత్‌షా పవన్‌కు సూచించినట్లు చెబుతున్నారు. పవన్‌కు త్వరలో రూట్ మ్యాప్ వస్తుందని పవన్‌కు తెలిపినట్లు సమాచారం. రాష్ట్ర బిజెపి నేత పురంధే ≫2

## అప్పులపై శ్వేతపత్రం

### బిజెపి చీఫ్ పురంధేశ్వరి డిమాండ్



**విజయవాడ,జులై19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత నాలుగేళ్లలో ఎపి ప్రభుత్వం చేసిన అనాధికారిక అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంద్రేశ్వరి డిమాండ్ చేసారు. జనసేన పార్టీ తమ మిత్ర పక్షమని, త్వరలోనే పవన్ కల్యాణ్‌తో బేటీ అవుతామన్నారు. విజయవాడలోని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో పురంద్రేశ్వరి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పొత్తులపై పార్టీ అధిష్టానం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకంటుందన్నారు. ఎపిలోని ఆర్ధిక పరిస్థితిని కేంద్ర ఆర్ధిక మంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. జగన్ ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో రూ.7.14లక్షల కోట్ల మేర అప్పు ఉందన్నారు. కాంట్రాక్టర్లుకు చెల్లించాల్సిన బిల్లులతో సహా గత ప్రభుత్వ హాయంలో రూ.2.65 లక్షల కోట్ల మేరకు అప్పు చేసారని విమర్శించారు.
మద్యం ద్వారా ఆదాయంపైన రూ.8300కోట్లు అప్పు తెచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.71వేల కోట్లు మేర బిల్లులు చెల్లించాల్సి వుందన్నారు. రాష్ట్రానికి సొంత వనరుల ద్వారా వచ్చే రూ.90వేల కోట్లు ఉందన్నారు. డెవల్యూషన్ కింద కేంద్రం రూ.35వేల కోట్లు రాష్ట్రానికి ఇస్తోందన్నారు. 40 శాతం వడ్డీలకు కడుతున్నారన్నారు, బడుగులకు న్యాయం చేసేందుకే అప్పులు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందన్నారు. ఆస్తు ≫2

## ఉమ్మడి పౌరస్మృతిపై ఆందోళన వద్దు

### ముస్లిం సంఘాలకు సిఎం జగన్ భరోసా 7లో



బుధవారం న్యూఢిల్లీలో అంగోలా దేశ రాయబారి నుంచి ధ్రువపత్రాలను స్వీకరిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

≫న్నారు. ప్రతి ఇంటికి నీలం,ఆకుపచ్చ, ఎరుపురంగు చెత్త బుట్టలను పంపిణీ చేసి చెత్తను సేకరిస్తారు,దీనితో పాటుగా ఇంటి వద్దనే కంపోస్టు చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రజలను ప్రోత్స హిస్తోందన్నారు.ప్రతి ఇంటి నుండి సేకరించిన తడి చెత్త,పొడి చెత్త,ప్రమాదకర వ్యర్థాలను గార్బేజ్ టిప్పర్ల ద్వారా గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ సెంటర్లు తరలిస్తారు. తిరిగి అక్కడ నుంచి తడి,పొడి చెత్తలను వేర్వేరు వాహనాలో ట్రీట్‌మెంట్ ప్రాజెక్టుల వద్దకు చేర్చుతారు.అనంతరం చర్యల్లో భాగంగా తడి చెత్తనుంచి కంపోస్టు ఎరువు,బయోగ్యాస్‌లను తయారు చేస్తారు.పొడి చెత్తలో ఉన్న హానికర వ్యర్థాలను నిర్మూలించడంతో పాటుగా, వాటిలో ఉపయోగించిన వస్తువులను వినియోగంలోకి తీసు కుని వచ్చే ప్రయత్నం చేస్తారు. తద్వారా రాష్ట్రం లోని గ్రామాలు,నగరాలు నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సంపూర్ణంగా శుద్ధి చేయాలనే సంకల్పం తోనే క్లాప్ పనిస్తున్నదని వివరించారు. గుంటూరులో వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారం సిద్ధమైన నేపథ్యంలో ఇతర ప్రతిపాదిత నగరాల్లోను ఈ ప్లాంట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగా వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు ప్రజలందరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పరిశుభ్రమైన వాతావరణం అవసరమన్నారు. పారి శుధ్య పరిస్థితులు మెరుగ్గా ఉండాలన్నారు. వాతావరణానికి, ప్రజలకు హానికరమైన వ్యర్థాల తొలగింపులో అత్యుత్తమ విధానాలు పాటించాలన్నారు. ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధతో చేయాలన్నారు. పల్లెలు,పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీని వినియోగించాలన్నారు. గ్రేడ్-2,గ్రేడ్-3 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు క్లాప్ కింద నిర్దేశించిన వాహనాలన్ని పూర్తి స్థాయిలో పనిచేయాలన్నారు. ఆ వాహనాలన్నింటిని ఆయా నగరాలు, పట్టణాలకు,నగర పంచాయతీలకు, పంచాయతీలకు చేరవేయాలన్నారు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌ను వీలైనంత త్వరగా తెప్పించి కోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత కంపెనీలతో మాట్లాడుకుని ఆయా వాహనాలను సత్వరమే తెప్పించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పట్టణాలు,నగరాల్లో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు నుంచి సమీప ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు గార్బేజ్‌ను తొలగించడమే కాకుండా దుర్వాసన ఆ ప్రాంతంలో రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త రవాణా కోసం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 14వేల త్రిచక్ర వాహనాలు పనితీరు సరిగ్గా ఉండాలన్నారు. చెత్త సేకరణను మరింత వేగవంతంగా చేసేందుకు 10వేలకుపైగా ఉన్న గ్రామాలు, పట్టణాలకు సమీపంలో ఉన్న గ్రామాలకు 1000 ఆటోలు పంపిణీచేసినట్లు వివరించారు. మాస్కులు, శానిటరీ పాడ్‌లు వంటి వ్యర్థాల ద్వారా వ్యాధులు వ్యాపించకుండా,వాటిని అధిక ఉష్ణోగ్రతల వద్ద కాల్చి భస్మంచేసి పర్యావరణ హితంగా మార్చేందుకు 6,417 ఇన్సినరేటర్ పరికరాలను కూడా ప్రభుత్వం చేయనున్నదన్నారు. కమ్యూనిటీ టాయిలెట్ల పరిశుభ్రత కోసం 10,731 హైజెనిక్ టాయిలెట్ క్లీనర్లు కేటాయించామన్నారు. గ్రామీణ, పట్టణ,నగర ప్రాంతాల పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో పారిశుధ్య మెరుగుదల కార్య క్రమాల అమలు,సేకరించిన వ్యర్థాల తొలగింపు సంబంధించిన సాంకేతిక విధానాల అమలుపై దృష్టి పెట్టింది. వ్యర్థాలనుంచి విద్యుత్తుతో పాటు,ఇతర ఉత్పత్తులను సాధించే దిశలో చర్యలుండాలన్నారు. అందరికీ ఆరోగ్యం ఉండాలనే కీలక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు. వర్షాకాలంలో సాధారణంగా డెంగ్యూ,మలేరియా వంటి తరుణ వ్యాధులు ప్రబలే అవకాశముందన్నారు. అందువలన దోమల నివారణకు 10,628 థర్మల్ ఫాగింగ్ మిషన్లు పంపిణీ చేస్తామన్నారు,135 మేజర్ పంచాయతీలలో సమగ్ర ద్రవ వ్యర్థాల నిర్వహణ చేపట్టనున్నారన్నారు. మరో వైపు 10,645 గ్రామ పంచాయతీల్లో వర్మి కంపోస్టు నిర్వహణ, రీసైక్లింగ్ కాని వ్యర్థాలను దగ్గరలో వున్న సిమెంట్ ఫ్యాక్టరీలకు, వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలింపు కార్యక్రమం కూడా ఈ ప్రభుత్వం చేపడుతుందన్నారు గ్రామీణ ప్రాంతాల మాదిరిగానే,నగరాల్లో కూడా క్లీన్ ఆంధ్రప్రదేశ్ కోసం స్వచ్ఛమైన కార్యచరణ ప్రణాళికతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆరుబయట మల, మూత్ర విసర్జనను అడ్డుకట్టవేసేందుకు రాష్ట్రంలోని మున్సిపాలిటీ పరిధిలో జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో 1500 పబ్లిక్ టాయిలెట్లు నిర్మించనున్నారన్నారు. చెత్త సేకరణ,రవాణా మరింత మెరుగు పర్చేందుకు 3,097 ఆటో టిప్పర్లు,1800ల ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేయనున్నామన్నారు.124 మున్సిపాలిటీల్లో 231 గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు.పీపీపీ విధానంలో 72 మునిసిపాలిటీల్లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట (ఐఎస్‌డబ్ల్యుఎం) ప్రాజెక్టుల వ్యవస్థాపనకు చర్యలు తీసుకున్నామన్నారు. లక్షకుపైగా జనభా ఉన్న 32 మున్సిపాలిటీల్లోని డంప్‌సైట్‌లలో వ్యర్థాల నిర్మూలనకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మురళీధరన్‌తో పవన్ కల్యాణ్ భేటీ దృశ్యం

# ఎపి రాజకీయాల ప్రస్తావన రాలేదు

## ఎన్డీఎ భేటీపై జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ, జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో రాజకీయ పరిణామాలపై ఎన్డీఏ సమావేశంలో ఎటువంటి ప్రస్తావన రాలేదని,చర్చలు జరుగలేదని జనసేన (జెఎస్పీ) అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లారు. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పవన్ పాల్గొన్నారు. సమావేశ అంశాలను మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. ఎన్డీఏ పక్షాల సమావేశంలో భవిష్యత్తులో ఎన్డీఏ కూటమి ఏ విధంగా భారతదేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాలో చర్చ జరిగిందన్నారు, దేశ ప్రజలకు అత్యున్నత జీవన విధానం అందించేందుకు, అభివృద్ధి సాధించేందుకు ఎలాంటి విధానాలు తీసుకుని రావాలనే అంశంపై అవగాహన కొచ్చినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై ఈ సమావేశంలో ప్రస్తావనకు రాలేదని వివరించారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అనుసరించాల్సిన వ్యూహం,పొత్తులు,సీట్లు సర్దుబాటు మీద మాట్లాడలేదన్నారు. మొత్తం దేశ రాజకీయాలు, భవిష్యత్తు వ్యూహాలపైనే ప్రధానం చర్చ జరిగిందన్నారు. ఎన్డీయే కూటమిలో ఇప్పటికే 38 పార్టీలు ఉన్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తపార్టీ ఎన్డీఏ కూటమిలో చేరే అవకాశాలు ఉన్నాయనే అంశంపై ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఏలాంటి పరిణామమైన అనువ్యూహంగా జరుగవచ్చునన్నారు. ఎపిలో జగన్ ప్రభుత్వాన్ని కూలద్రోయడమే తమ లక్ష్యంగా ఉందని పవన్ స్పష్టం చేశారు. ఇక ఢిల్లీలో పవన్ తన పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం భారతీయ జనతా పార్టీ ఎపి వ్యవహారాల ఇన్‌ఛార్జ్, కేంద్రమంత్రి మురళీధరన్‌తో భేటీ అయ్యారు.ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ తన ట్విటరు వేదికగా వెల్లడించారు. బీజెపీ కూడా ఈ అంశానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది..మురళీధరన్‌ను ఆయన ఇంటి వద్ద పవన్ కలుసుకున్నారు.పవన్ మురళీ ధరన్‌తో కలిసి టిఫిన్ చేశారు.భారతీయ జనతా పార్టీతో పొత్తు, 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూట మిని మరింత బలోపేతం చేయడం తదితరాలపై మురళీ ధరన్‌తో పవన్ చర్చించినట్లు తెలిసింది, జెఎస్పీ, బీజెపీ కలిసి ముందుకు సాగితే రాష్ట్రంలో మంచి విజయాలను సాధిస్తామని వెల్లడించారు.

# అమిత్‌షాతో పవన్ భేటీ

≫శ్వరితో భేటీ అయి రాష్ట్రంలో కలిసి ముందుకు వెళ్లాలని అమితషాకు తెలిపినట్లు ప్రచారంలోకి వచ్చిన అంశం.పవన్ వ్యూహాత్మకంగా ప్రచార ప్రసంగాలు చేయాలని అమిత్‌షా పవన్‌కు సూచించారు.రాష్ట్రంలో ఏయే నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయనే అంశంపై నివేదిక పత్రాలను పవన్ అమిత్‌షాకు అందించినట్లు సమాచారం. తాజాగా వినవచ్చిన కథనాలను అనుసరించి పవన్ రేపు కూడా ఢిల్లీలో పర్యటిస్తారని తెలుస్తోంది. ఆయన ప్రధాని నరేంద్ర మోడీ అప్పాయింట్ లభించే అవకాశం ఉందంటున్నారు.

# వీసాలు పెంచండి

≫నీలు యేటా వేల సంఖ్యలో భారత్, చైనా వంటి దేశాలనుంచి నిపుణులను నియమించు కొంటున్నాయి. ఐటి సర్వీస్ అనే అసోసియేషన్ లోని 241 మంది సభ్యులు మంగళవారం కాంగ్రెస్ నల్ అడ్వకసీ డే నిమిత్తం సమావేశమయ్యారు. నిపుణుల కొరత అంశాన్ని కాంగ్రెస్ సభ్యులు, సెనెటర్లకు తెలియచేయాలని నిర్ణయించారు. నిపుణుల కొరత తమ వ్యాపారం, అమెరికా అభివృద్ధిపై ప్రభావం చూపిస్తోందని వారు పేర్కొన్నారు. దీంతో 1,30,000 హెచ్1బి వీసాలు జారీచేయాలని కోరడంతో పాటు, స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం) విద్యపై పెట్టుబడులు పెంచాలని కోరారు. ఫలితంగా స్థానికంగా నిపుణులను తయారు చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఐటి సర్వీస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, దేశంలోని 23 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాం. 1,75,000 ఉపాధి అవకాశాలు, నిపుణుల ఉద్యోగాలను సృష్టించగలం. దేశ జిడిపికి యేటా 12 బిలియన్ డాలర్లు అందిస్తాం అని వెల్లడించారు. ఐటి సర్వీస్ బృందం విజ్ఞప్తులకు అనుగుణంగా ఇండో-అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు రాజా కృష్ణమూర్తి హైస్కిల్డ్ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ ఫర్ ఎంప్లాయిమెంట్ చట్టాన్ని ప్రతిపాదించారు. ఈ చట్ట పోటీతత్వాన్ని పెంచడంతోపాటు నిపుణుల కొరతను కూడా తీరుస్తుందని ఆయన వెల్ల డించారు. ఉద్యోగ సృష్టి, భవిష్యత్తు ఆర్థిక నిర్మాణం కోసం దేశీయ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులతో టెక్నాలజీ అభివృద్ధిలో ముందుండాలి. ప్రపంచంలో సృజనాత్మకత, టెక్నాలజీలో అమెరికా లీడర్‌గా ఉండాలని ఆయన వెల్లడించారు.

# సింగపూర్ నం.1

≫దేశాల్లో పర్యటించే అవకాశం ఉండేది. కానీ ప్రస్తుతం 189 దేశాల్లో మాత్రమే పర్యటించవచ్చు. హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ తాజాగా ఈ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో జర్మనీ, ఇటలీ, స్పెయిన్ రెండో స్థానంలో నిలిచాయి. ఈ దేశ పాస్‌పోర్టులు ఉన్నవారు 190 దేశాల్లో తిరిగే అవకాశం ఉంటుంది. గతేడాదితో పోలిస్తే భారత్ అయిదు స్థానాలు మెరుగు పరుచుకుంది. 85వ స్థానం నుంచి 80వ స్థానానికి చేరుకుంది. ఈ పాస్‌పోర్టుతో 57దేశాల్లో పర్యటించ వచ్చు. ఆస్ట్రియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, స్వీడన్, లక్సెంబర్గ్ మూడో స్థానంలో నిలిచాయి. ఆస్ట్రేలియా, హంగేరి, పోలాండ్ ఆరో స్థానంలో కొనసాగుతోంది. కెనడా, గ్రీస్ పాస్‌పోర్టులతో 185 దేశాల్లో విహరించవచ్చు. అమెరికా, బ్రిటన్ మాత్రం 184 దేశాలకు వీసా లేకుండానే ప్రయాణించే వీలుతో ఎనిమిదో ర్యాంక్‌లో నిలిచాయి. ఈ పాస్‌పోర్టుతో 183 దేశాల్లో తిరిగేందుకు అవకాశం పొందవచ్చు. పాకిస్తాన్ 100వ స్థానంలో నిలిచింది. ఇక చివరి స్థానంలో తాలిబన్ అధికారంలో ఉన్న అఫ్గానిస్తాన్ నిలిచింది. ఈ పాస్‌పోర్టు ఉన్న వారు కేవలం 27 దేశాలకు మాత్రమే వీసా లేకుండా వెళ్లవచ్చు. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ సమాచారం ఆధారంగా హెన్లీ, పార్ట్‌నర్స్, పరిశోధకుల బృందం ప్రతియేటా ఈ జాబితా రూపొందిస్తుంది. తాజాగా హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ పేరుతో తాజా జాబితాలో విడుదల చేసింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 143875
2nd Prize Rs.7000/- 38087
3rd Prize Rs.3500/-
01498 17537 27079 38209 41765
46676 54151 54374 69601 86080
4th Prize Rs.200/-
2835 3657 4327 4533 5219 6242 6332
7728 7941 9104
5th Prize Rs.100/-
0152 0199 0643 0825 1829 3744 4092
4113 7418 9349
6th Prize Rs.50/-
0032 1215 3277 4702 6183 8353 9401
0254 1272 3382 4888 6250 8501 9479
0281 1388 3452 5000 6622 8503 9500
0293 1440 3470 5061 6780 8541 9531
0413 1634 3477 5120 6884 8561 9550
0694 1759 3528 5180 6912 8598 9581
0711 1867 3774 5334 7000 8653 9649
0761 2429 3869 5372 7322 8695 9679
0784 2651 3928 5488 7643 8797 9816
0928 2662 3965 5605 7740 8910 9850
0955 2855 4050 5669 7798 8949
0965 2879 4164 5725 7829 8994
0988 2902 4400 5745 7875 9013
1178 2948 4628 6010 8034 9324
1204 3199 4638 6032 8277 9337

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 453192
2nd Prize Rs.7000/- 26974
3rd Prize Rs.3500/-
20922 24127 30921 60445 66364
75341 77247 84387 91928 99622
4th Prize Rs.200/-
0854 1497 2143 3347 4472 4700 5521
6476 6592 7567
5th Prize Rs.100/-
0028 4118 4378 6018 7179 7568 7776
9422 9772 9780
6th Prize Rs.50/-
0151 1415 2935 4722 6336 8135 9345
0185 1612 2936 4724 6373 8473 9373
0226 1636 3023 4876 6405 8579 9397
0246 1676 3314 5006 6425 8587 9410
0455 1778 3388 5047 6532 8667 9575
0508 1840 3633 5265 6667 8695 9767
0520 2098 3782 5288 7115 8696 9861
0532 2150 3832 5302 7509 8728 9896
0638 2248 4066 5528 7600 8789 9910
0814 2601 4250 5540 7663 8902 9968
1043 2687 4383 5700 7674 8909
1215 2702 4545 5798 7691 8924
1260 2824 4568 5808 7748 8973
1397 2868 4586 5865 7780 9120
1406 2895 4625 6285 7919 9175

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 741250
2nd Prize Rs.7000/- 48759
3rd Prize Rs.3500/-
12566 36148 36711 44971 63294
67498 71142 75929 87777 97939
4th Prize Rs.200/-
1266 1420 2338 3262 7003 8244 8683
8948 9686 9766
5th Prize Rs.100/-
0350 1471 2190 2913 3044 4169 4516
7234 9141 9811
6th Prize Rs.50/-
0041 1199 2660 5229 6791 8235 9284
0058 1317 3015 5292 7096 8262 9395
0152 1385 3045 5356 7166 8267 9485
0224 1397 3063 5473 7174 8461 9506
0253 1504 3117 5532 7219 8695 9630
0279 1703 3795 5556 7278 8773 9788
0625 1723 4012 5862 7327 8830 9818
0651 1831 4069 5898 7416 8851 9907
0663 1968 4218 5907 7502 8861 9947
0727 1977 4388 6055 7589 8970 9993
0836 2127 4633 6270 7918 9105
0957 2334 4653 6271 8008 9115
1022 2623 4752 6354 8039 9152
1025 2624 4959 6422 8046 9175
1161 2648 5193 6660 8223 9220

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 239426
2nd Prize Rs.7000/- 90806
3rd Prize Rs.3500/-
05397 13995 19634 21606 25530
48713 54001 59374 77850 94104
4th Prize Rs.200/-
0377 1208 3069 3860 7447 8125 8272
9341 9453 9784
5th Prize Rs.100/-
0643 2555 5616 5816 5853 6715 8533
8916 9697 9978
6th Prize Rs.50/-
0130 1557 3280 4292 5703 7706 9163
0293 1739 3307 4318 5908 7873 9318
0376 1809 3341 4369 5968 7915 9372
0507 1847 3348 4446 6052 8007 9432
0559 2008 3582 4502 6239 8090 9509
0863 2166 3686 4739 6436 8194 9650
1106 2209 3687 4805 6639 8301 9829
1263 2258 3768 5132 6786 8335 9869
1291 2325 3837 5147 6793 8467 9943
1411 2381 3885 5176 6832 8519 9952
1429 2527 3962 5191 7016 8551
1440 2864 4029 5241 7096 8575
1482 2945 4037 5293 7106 8677
1483 2981 4166 5511 7483 8815
1551 3206 4246 5590 7667 8825

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 919651
2nd Prize Rs.7000/- 30070
3rd Prize Rs.3500/-
04860 08554 40981 47993 50337
50594 53218 57298 65215 96905
4th Prize Rs.200/-
0949 2168 2943 5881 6272 6754 6829
7496 8109 8238
5th Prize Rs.100/-
1429 2486 2963 3115 4378 5220 7962
8576 8748 9265
6th Prize Rs.50/-
0029 1246 3139 4508 6162 7555 9142
0091 1273 3202 4706 6168 7663 9321
0225 1340 3375 4735 6197 7736 9415
0228 1482 3459 4856 6341 8196 9539
0564 1972 3501 4953 6420 8290 9654
0574 2210 3541 5131 6483 8332 9703
0656 2345 3542 5497 6506 8456 9800
0691 2388 3588 5545 6631 8510 9815
0780 2404 3714 5581 6698 8764 9904
0926 2502 3760 5760 6827 8800 9936
0927 2600 3771 5767 6913 8898
0931 2733 3795 5836 7126 8935
1008 2966 3836 5930 7262 9005
1027 2985 3907 6077 7400 9053
1232 3128 4372 6134 7506 9120

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 728943
2nd Prize Rs.7000/- 88791
3rd Prize Rs.3500/-
02031 35545 41631 42928 55557
60509 76479 89174 94597 98376
4th Prize Rs.200/-
0484 0540 0653 5971 6132 6324 7293
7315 7334 9604
5th Prize Rs.100/-
1042 1310 3961 4780 5370 7198 7917
8007 9322 9579
6th Prize Rs.50/-
0041 1761 3101 4765 6076 7313 8698
0056 1769 3248 4817 6113 7472 8732
0073 1785 3309 4907 6115 7588 8736
0183 1976 3370 5068 6379 7591 8751
0192 1987 3495 5330 6410 7709 8972
0409 2052 3581 5418 6451 7745 9014
0550 2139 3885 5747 6572 7866 9100
0606 2229 3949 5774 6883 7878 9627
0611 2257 3980 5784 6982 8178 9692
0630 2348 4028 5832 7161 8189 9699
0889 2867 4030 5838 7191 8226
1074 2920 4072 5848 7222 8353
1166 2935 4216 5997 7285 8517
1400 2946 4413 6065 7291 8635
1454 3053 4523 6075 7307 8677

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 612910
2nd Prize Rs.7000/- 23558
3rd Prize Rs.3500/-
06654 10833 38171 58001 63138
71478 77758 83525 87050 93005
4th Prize Rs.200/-
0264 0382 1853 2257 3264 3549 4967
5484 8588 8976
5th Prize Rs.100/-
0760 0848 2855 2978 5380 6342 6384
7982 8325 9551
6th Prize Rs.50/-
0181 1399 3389 4732 6479 7771 9028
0207 1464 3463 4966 6492 7917 9147
0277 1598 3475 5077 6515 8048 9284
0356 1709 3497 5140 6539 8062 9298
0472 1733 3571 5336 6546 8191 9326
0521 1759 3730 5521 6590 8257 9388
0581 1870 3989 5615 6675 8324 9668
0632 2039 4030 5658 6735 8334 9694
0658 2086 4236 5729 6935 8435 9830
0771 2239 4427 5734 6982 8447 9840
0790 2608 4595 5940 7027 8564
0839 2662 4644 6092 7376 8694
0881 2819 4650 6213 7383 8851
1084 3062 4654 6240 7436 8963
1109 3343 4695 6383 7631 9015

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 155853
2nd Prize Rs.7000/- 23008
3rd Prize Rs.3500/-
12413 12825 15092 18695 29687
35911 49966 67556 72483 77332
4th Prize Rs.200/-
0209 1020 1137 2700 3016 4291 5379
5684 7115 8642
5th Prize Rs.100/-
0627 1660 3346 5918 7043 7550 8340
8558 8604 9182
6th Prize Rs.50/-
0002 2197 3471 4662 6255 7144 8859
0078 2299 3500 4724 6357 7359 8920
0231 2403 3533 4758 6380 7542 8960
0242 2447 3653 4814 6421 7580 9105
0349 2662 3848 4911 6436 7616 9142
0397 2742 4073 4931 6590 7775 9390
0433 2823 4090 5047 6598 7907 9730
0468 2854 4117 5062 6681 8080 9762
0674 2947 4123 5091 6684 8085 9795
0905 3153 4163 5326 6717 8135 9930
1281 3235 4183 5397 6763 8399
1383 3299 4188 5501 6955 8587
1509 3327 4438 5670 7030 8625
1744 3362 4583 5707 7039 8809
2110 3390 4625 5815 7133 8827

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 126393
2nd Prize Rs.7000/- 49154
3rd Prize Rs.3500/-
16465 22834 30860 37488 40559
41461 42068 60051 81243 93284
4th Prize Rs.200/-
1041 1629 1762 3061 4803 6180 8682
9275 9638 9705
5th Prize Rs.100/-
0022 2733 2735 3058 4866 4994 6047
8032 8641 9966
6th Prize Rs.50/-
0009 1562 3082 4336 5930 7344 8884
0120 1613 3090 4428 6137 7576 8966
0192 1744 3092 4506 6206 7711 9120
0231 1824 3133 4675 6270 7756 9139
0442 2032 3178 4711 6305 7850 9281
0703 2281 3266 4746 6356 8208 9505
0736 2339 3331 4832 6546 8235 9562
0761 2443 3375 4864 6564 8367 9567
0831 2605 3433 5293 6573 8390 9768
0858 2611 3801 5365 6632 8435 9914
0884 2616 3811 5373 6890 8480
1158 2786 3891 5493 6896 8521
1275 2958 3923 5645 6972 8640
1300 2976 3938 5753 7132 8655
1438 3046 4265 5771 7333 8784

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 542961
2nd Prize Rs.7000/- 34276
3rd Prize Rs.3500/-
03947 06882 12574 17464 29756
31429 39331 41408 78584 86091
4th Prize Rs.200/-
2825 3706 4155 4207 4965 5182 6379
6571 8867 9546
5th Prize Rs.100/-
0836 2779 3671 4656 5086 5505 7533
7656 8741 9803
6th Prize Rs.50/-
0050 1421 2730 4133 5228 7198 8516
0064 1539 2734 4326 5392 7625 8561
0347 1543 2745 4347 5594 7686 8661
0379 1622 2901 4387 5757 7693 8698
0395 1771 3032 4394 5832 7708 8899
0563 1781 3164 4410 5858 7854 9048
0634 1891 3221 4529 6062 7895 9367
0686 1919 3342 4669 6158 7930 9399
0838 1982 3373 4994 6168 8258 9726
0966 1993 3393 5017 6174 8312 9957
0981 2046 3404 5096 6749 8341
1068 2137 3441 5119 6798 8351
1248 2215 3465 5141 6827 8445
1252 2547 3720 5160 6920 8448
1253 2638 3933 5168 6975 8453

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 735305
2nd Prize Rs.7000/- 68728
3rd Prize Rs.3500/-
13707 24610 35541 46410 57784
68236 79144 79934 81612 92236
4th Prize Rs.200/-
2852 3126 3721 4409 4754 5117 5554
5699 7312 8131
5th Prize Rs.100/-
1197 3412 4474 5598 5995 7788 9358
9533 9671 9799
6th Prize Rs.50/-
0007 1110 2823 4080 5764 7041 9017
0033 1282 3005 4145 6027 7594 9085
0057 1335 3008 4391 6031 7688 9348
0071 1447 3192 4480 6131 7822 9459
0169 1458 3204 4622 6279 7891 9469
0356 1476 3245 4742 6333 8116 9482
0378 1768 3314 4949 6507 8171 9574
0409 1956 3315 5026 6545 8226 9596
0571 1974 3582 5032 6546 8274 9681
0590 2108 3622 5062 6568 8399 9971
0692 2209 3698 5141 6636 8620
0709 2427 3737 5307 6732 8624
0818 2458 3852 5390 6801 8938
0972 2617 3930 5447 6855 8944
1103 2620 3981 5611 6958 8959

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 523196
2nd Prize Rs.7000/- 56751
3rd Prize Rs.3500/-
12697 23707 34610 45302 56317
67793 78617 89364 89934 91769
4th Prize Rs.200/-
1359 1604 2179 2413 2772 2892 3241
4617 7599 8258
5th Prize Rs.100/-
0690 0863 3595 4530 6530 7825 8152
8823 9030 9832
6th Prize Rs.50/-
0124 1642 2505 3615 5446 7266 8836
0142 1667 2578 3711 5712 7463 9028
0243 1690 2580 3751 5727 7499 9118
0426 1793 2617 3860 5879 7578 9206
0455 1900 2680 3893 6030 7669 9268
0461 2033 2695 3911 6074 7687 9363
0571 2060 3084 3913 6077 7697 9386
0588 2152 3107 4218 6104 7749 9534
0653 2162 3188 4575 6125 7779 9601
1013 2181 3261 4992 6437 8089 9649
1049 2305 3341 5004 6741 8260
1070 2402 3372 5069 6801 8333
1191 2412 3569 5149 6872 8471
1305 2463 3579 5221 7082 8720
1591 2467 3607 5382 7114 8756

# భార్యాభర్తల ఆత్మహత్య

≫ఆత్మహత్యకు పాల్ప డ్డారు. ఈ విషాద ఘటన విశాఖలోని మధురవాడ, కొమ్మాదిలో జరిగింది. ఎంవీకే ప్రసాద్ (54), రాజరాజేశ్వరి (50) భార్యాభర్తలు. స్మార్ట్ విలేజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా కవిటి కేంద్రంగా ఉన్న సంస్థలో ప్రతినిధులుగా పనిచేస్తు న్నారు. వివిధ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, ముందుగా శిక్షణ, ఆపై నియామకాలు ఉంటాయని ప్రచారం చేశారు. స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ విశాఖ ప్రాంతానికి ప్రతినిధులుగా ఉన్న ఎంవీకే ప్రసాద్, రాజరాజేశ్వరి దంపతులను నమ్మి పలువురు నిరుద్యోగులు ఒక్కొక్కరు రూ. 20 వేల నుంచి రూ. 25 వేల వరకు ఆ సంస్థకు డిపాజిట్ల కింద ముట్టజెప్పారు. రోజులు గడుస్తున్నా సదరు సంస్థ వారికి ఉద్యోగాలు ఇవ్వకపోగా... కట్టిన డిపాజిట్లు చెల్లించలేదు. ఉత్తరాంధ్ర ఉభయ గోదావరి జిల్లాల్లో నిరుద్యోగులకు బురిడీ కొట్టించడంతో దంపతులకు నిరుద్యోగుల నుంచి ఒత్తిడి వచ్చింది. నిరుద్యోగులకు తిరిగి చెల్లింపులు చేసే క్రమంలో భార్యాభర్తలు సొంతఇంటిని కూడా అమ్ము కున్నారు. అయినప్పటికీ బాధితుల సంఖ్య పెరిగిపోవడంతో పాటుగా వాళ్లపై బాధితులు రణస్థలం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేశారు. ఈ క్రమంలో ఆగస్టు 20న బాధితులకు చెల్లింపులు చేస్తామని రణస్థలం పోలీసులు ఎదుట భార్యాభర్తలు ఎంవీకే ప్రసాద్, రాజరాజేశ్వరిలు బైండోవర్ అయ్యారు. ఇదిలా వుండగా దంపతులకు నిధులు సమకూరకపోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పీఎంపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. పీఎంపాలెం సీఐ వై.రామకృష్ణ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్షాకాల పార్లమెంట్

≫ బదలీలు, నియామకాలకు సంబంధించి సుప్రీం ఇచ్చిన తీర్పును గౌరవిస్తూనే రాజధాని ప్రాంతంలో బదలీలు, నియామకాలు భద్రత సమస్యతో ముడిపడి ఉన్నందున కేంద్రానికే ఉండాలంటూ వాదిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక ఆర్డినెన్స్‌ను కూడా తెచ్చి అందుకు సంబంధించిన బిల్లును కూడాప్రవేశపెడుతోంది. ఇక దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు, వరదల భీభత్సం వంటివాటిపై రాష్ట్రాలనుంచి వచ్చే నివేదికలపై కూడా చర్చకు తెరతీస్తోంది. ప్రతిపక్షాలను సమర్ధవంతంగా ఈ బిల్లులపరంగా ఎదుర్కొనాలనిచూస్తుంటే విపక్షాలు మాత్రం ఉమ్మడిపౌరస్మృతి, ఢిల్లీలో అధికారుల నియామకాలు బదలీలకు సంబంధించిన ఆర్డినెన్స్‌పై నిరసనలతోపాటు మణిపూర్ హింసపైనా చర్చకు పట్టుబట్టాలనినిర్ణయించాయి. అంతేకాకుండా పార్లమెంటు సమావేశాలు జరిగే ప్రతిరోజు ముందుగా అన్ని రాజకీయ పార్టీలుకూడా రాజ్యసభ ప్రతిపక్షనేత ఛాంబర్‌లో సమావేశం కావాలని నిర్ణయించాయి. ప్రత్యేకప్రస్తావన కింద మణిపూర్ హింసను చర్చకు లేవనెత్తాలని, అంతేకాకుండా మణిపూర్ సిఎంను తొలగించాలన్న డిమాండ్‌నుకూడా సభలో లేవనెత్తాలనిచూస్తోంది. ఇప్పటివరకూ 115 మందికిపైగా చనిపోయిన మణిపూర్‌లో ఇప్పటికీ రావణకాష్టం రగులుతూనే ఉందని, ఈనేపథ్యంలో మణిపూర్ హింస, ఉమ్మడిపౌరస్మృతి, ఢిల్లీ ఆర్డినెన్స్ వంటివాటిని ప్రధానంగా ప్రస్తావించి అధికార పక్షాన్ని ఇరుకునపెట్టేందుకు ఈసారి విపక్షాల కూటమి సర్వశక్తులు ఒడ్డుతోంది. మణిపూర్‌పై జరిగే చర్చలో ప్రధాని సైతం పాల్గొనేవిధంగా డిమాండ్‌లేవనెత్తేందుకు సిద్ధం అవుతున్నాయి. అలాగే స్వయంప్రతిపత్తికలిగిన సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంస్థలను ప్రతిపక్ష నాయకులపైకి పురిగొలుపుతూ రాజకీయ కక్షలతో కుట్రపూరితంగా దాడులు,సోదాలకు పాల్పడుతూ భయాందోళనలకు గురిచేయడం అప్రజాస్వామిక చర్యగా విపక్షాలు అభివర్ణిస్తున్నాయి. అంతేకాకుండా ఆదాయపు పన్ను సోదాలు కేవలం ఎంపికచేసిన ప్రతిపక్ష నేతలపైనే జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్షం మండిపడుతోంది. ప్రజాందోళనలకు సంబంధించిన సమస్యలు పార్లమెంటులో ప్రస్తావించే వాతావరణం ఎన్డీయే ప్రభుత్వం కల్పించడంలేదని, జాతులమధ్య వైరంపై సమగ్రస్థాయిలో చర్చలుజరపాలని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సూచించింది. అలాగే అటవీసంరక్షణ చట్టానికి సవరణలను కూడా వ్యతిరేకించాలని, జీవవైవిధ్యచట్టం సవరణలను కూడా తీవ్రంగా వ్యతిరేకించాలనినిర్ణయించాయి. ఈ సవరణలవల్ల అడవులు మరింతగా అంతరించిపోయే ప్రమాదం ఉందని, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని చెప్పారు. అంతేవిధంగా హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లలో ఎస్టీజాతుల జాబితాను విస్తరించే బిల్లుకు మాత్రం మద్దతిచ్చేందుకు విపక్షం సానుకూలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీనాయకుడు ఎంపి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ హయాంలోనే అన్ని అంశాలపైనా సమగ్ర చర్చలుజరిగేవని అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలేదా అధికారపక్షం లేవనెత్తిన అన్ని అంశాలపైనా అర్థవంతమైన చర్చలుజరిగేవని గుర్తుచేసారు. గత మేనెల 19వ తేదీనే కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వపరిధిలోను, దేశరాజధానిపరిసరప్రాంతాల్లోను గ్రూప్‌ఎ అధికారుల నియామకాలు, బదలీలపై ఆర్డినెన్స్ నుప్రవేశపెట్టింది. ఆమ్ ఆద్మీప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి కేంద్రం వ్యవహరిస్తోందని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాల హక్కులను కేంద్రం కాలరాస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఈ ఆర్డినెన్స్ స్థానంలో వచ్చే బిల్లును వ్యతిరేకించేందుకు ఢిల్లీ, పంజాబ్‌ముఖ్యమంత్రులు దేశంలోని అన్ని విపక్ష రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి మద్దతునుసైతం కోరినసంగతి తెలిసిందే. వర్షాకాల సమావేశాల్లోనే ప్రభుత్వం మొత్తం 21 కొత్త బిల్లులుప్రవేశపెడుతోంది. ఏడు పాత బిల్లులను కూడా చర్చకు ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం అయింది. మొత్తం 15 సార్లు సమావేశాలు జరుగుతాయి. వీటిలోముఖ్యమైనది డిజిటల్ వ్యక్తిగత డేటా సంరక్షణ బిల్లు,కాలం చెల్లిఇన 65 చట్టాలను రద్దుచేయడం లేదా వాటిని సమూలంగా మార్పులుచేయడం వంటి బిల్లుకూడా ఒకట ఉంది. పోస్టాఫీసు చట్టంపరిధిలో జరిమానాలు, జైలుశిక్షల చట్టానికి సవరణలు, బహుళ రాష్ట్రాల సహకార సొసైటీలసవరణ బిల్లు, మధ్యవర్తిత్వంబిల్లు, ఎస్టీజాబితా సవరణ బిల్లు వంటివి ఉన్నాయి.

# అప్పులపై శ్వేతపత్రం

≫లను సృష్టించాల్సిన ప్రభుత్వం ఉన్న ఆస్తులను తనఖా .పెట్టి రుణాలను తెచ్చుకుంటుందన్నారు. భూములు తనఖా పెట్టి వచ్చిన రుణంతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేస్తారా?,చిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందని పురంద్రేశ్వరి ఆరోపించారు.

ఎపిలో సిద్ధాంత పరంగా భావజాలం కుదరని పార్టీలతో విపక్షాల కూటమి 'ఇండియా' ఏర్పడిం ఉన్నన్ని కోర్టు ధిక్కార కేసులు ఏ రాష్ట్రంలోను లేవని తెలిపారు.

## వారం - వర్జ్యం

**20-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
తదియ తె.03-57; ఆశ్లేష ఉ.09-24
వర్జ్యం రా.10-42 ల 12-28
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ సౌఖ్యం. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** చోర భయం పొంచి వుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** స్వల్ప ధన నష్టం. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** ఉద్యోగులకు బాగుంటుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**కన్య:** ఖర్చులు అధికం. పాత బాకీలు తీరుస్తారు. వ్యాపారులకు లాభం.

**తుల:** ప్రతికూలతలున్నా పనులు పూర్తి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం. కుటుంబ సమస్యలు అధికం.

**ధనుస్సు:** అనారోగ్య సమస్యలుంటాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**మకరం:** రుణాలు తీరుస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కుంభం:** ఆలోచనలు స్థిరంగా ఉంటాయి. ప్రముఖులను సందర్శిస్తారు.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆగస్టు 7న టిటిడి ధర్మకర్తలమండలి చివరి సమావేశం!





## 12న ముగియనున్న ప్రస్తుత బోర్డుపదవీకాలం

## నూతన బోర్డు ఛైర్మన్‌గా జంగాకృష్ణమూర్తి పేరు తెరపైకి!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుత ధర్మకర్తలమండలి పదవీకాలం ఆగస్టు 12వతేదీతో ముగుస్తోంది. దీనికి ముందే ఆగస్టు 7వతేదీ తిరుమలలోని అన్నమయ్యభవన్‌లో ప్రస్తుత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరగనున్న చివరి సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు వెలువడ్డాయి. బహుశా ఆగస్టు 7న జరిగే సమావేశం ప్రస్తుత ధర్మకర్తలమండలికి చివరిదిగా ఉంటుందని టిటిడి వర్గాలతోబాటు అధికార వైఎస్సార్సీ శ్రేణుల్లోనూ చర్చమొదలైంది. ఈ ఏడాది జూన్ 19వతేదీ తిరుమలలో ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. మూడునెలల కోసారి సమావేశం కావడం జరుగుతుంది. అలాంటిది ఆగస్టు 7న అత్యవసరంగా ప్రస్తుత పాలక మండలి సమావేశం నిర్వహించి, 12వతేదీకి పాలకమండలి రద్దయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో కొనసాగుతున్న 28మంది బోర్డు సభ్యుల పదవులు రద్దుకానున్నాయి. ఆ తరువాత టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ ఎంపిక లాంఛనంగా జరగనుంది. 2019మేనెలలో ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీ అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో నామినేటెడ్ పోస్టు భర్తీలో భాగంగా ఒంగోలు మాజీ ఎంపి, తన చిన్నాన్న వైవి సుబ్బారెడ్డికి అత్యంత ప్రాధాన్యత ఉన్న టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. రెండేళ్లపాటు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బోర్డు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సామాన్యభక్తులకు దేవదేవుని దర్శనభాగ్యం మరింత సులభతరం చేస్తూ విఐపి బ్రేక్ దర్శనాల్లో ప్రక్షాళన చేపట్టారు.

సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లను ప్రారంభించి సామాన్యభక్తులు సులభంగా వెంకన్నను దర్శించుకునే భాగ్యం కల్పించారు. ఇంకా అప్పటివరకు అమలైన పలు రకాల దర్శనాలకు లడ్డూప్రసాదాల పంపిణీని కూడా ఏకగ్రీవంగా రద్దుచేసి, ఒకేగొడుగు క్రిందకు అన్ని దర్శనాల భక్తులను తీసుకువచ్చారు. ఏ దర్శనం చేసుకున్న భక్తుడికైనా ఒక ఉచిత లడ్డూ అందించే విధానం అమలుచేశారు. ధర్మప్రచారానికి పెద్దపీట వేశారు. కల్యాణమస్తు కార్యక్రమం చేపట్టేందుకు శతవిధాలా చూసినా కాలం కలసిరాలేదు. 2020 నుంచి 2022వరకు కరోనా వైరస్ ప్రభావంతో చాలావరకు టిటిడి ఆదాయంపై కూడా ప్రభావం చూపింది. 2021లో మొదటివిడత పాలకమండలి సమావేశం పదవీకాలం ముగిసింది. ఓ దశలో సుబ్బారెడ్డిని రాజ్యసభకు పంపుతారని ప్రచారం కూడా జరిగింది. అప్పట్లోనే పలువురు కీలక నేతలు టిటిడి ఛైర్మన్ కుర్చీకోసం తమతమ ప్రయత్నాలు సాగించినా చివరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 2021 జులైలోనే రెండవ దఫా కూడా టిటిడి ఛైర్మన్ పదవిని తనసొంత బాబాయి సుబ్బారెడ్డికే కట్టబెట్టారు.

అయితే ఆ సమయంలో ఆయన అమెరికా పర్యటనలో ఉండటంతో ఛైర్మన్‌గా నియమించిన తరువాత కొంతకాలం వేచిచూసి మళ్లీ ఆగస్టులో బాధ్యతలు చేపట్టారు. రానున్న ఎన్నికల సంవత్సరానికి పార్టీని బలోపేతం చేసుకుని, పార్టీలో నాయకులు, కార్యకర్తలను సమన్వయంగా నడిపించేలా ఉత్తరాంధ్ర పార్టీ బాధ్యతలు పూర్తిగా ఇప్పటికే వైవి సుబ్బారెడ్డికి జగన్ అప్పగించిన విషయం విదితమే. పార్టీలో కీలకమైన వ్యక్తిగా కూడా చలామణి అవుతుండటంతో ఇప్పుడు 2024 ఎన్నికల్లో మళ్లీ గెలుపు అవసరం ఉందని భావించి ఉత్తరాంధ్ర పార్టీని ఆయన చేతుల్లో పెట్టి పూర్తిసమయం పార్టీ కార్యక్రమాలకే గడిపేలా అవకాశం కల్పిస్తున్నారు. దీంతో ఆగస్టు 12వతేదీతో ముగియనున్న టిటిడి ఛైర్మన్ పదవికి తాజాగా పల్నాడు జిల్లాకు చెందిన కీలకనేత, బిసి వర్గానికి చెందిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పేరు తెరపైకి వచ్చింది.

**క్రియాశీలకనేత,నిబద్ధతతో సేవలు "జంగా"కు కలిసొచ్చిన అవకాశం:**

వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ఏర్పాటయినప్పటినుంచి ఉమ్మడి గుంటూరుజిల్లా పల్నాడు ప్రాంతవాసి అయిన జంగా కృష్ణమూర్తి బిసి యాదవ వర్గంకు చెందిన కీలకనేత.ఆయన పార్టీలో తొలినుండి క్రియాశీలకంగా వ్యవహరిస్తుండటం, అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నమ్మిన వ్యక్తిగా కొనసాగుతూ నిబద్ధతతో సేవలందిస్తున్నారు.

ప్రస్తుతం ఆయన వైఎస్సార్సీ ఎమ్మెల్సీగా, అసెంబ్లీ బిసి సంక్షేమ కమిటీ ఛైర్మన్‌గా కూడా కొనసాగుతున్నారు. పార్టీలో బిసినేతలతో,క్రిందిస్థాయిలో కార్యకర్తలతోనూ సత్సంబంధాలు కలిగివుంటున్నారు. గతంలో ఎమ్మెల్యేగా, టిటిడి బోర్డులో సభ్యుడుగా కూడా కొనసాగిన అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో టిటిడి ప్రతిష్టను, హిందూ ధర్మపరిరక్షణకు ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించగలరనే నమ్మకంతో జగన్ జంగా కృష్ణమూర్తి పేరును పరిశీలించినట్లు వైఎస్సార్సీ వర్గాలు చెబుతున్నాయి. ఆగస్టు 12వతేదీ తరువాత జంగా కృష్ణమూర్తి పేరును ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, బోర్డు సభ్యుల నియామకం కూడా చేపట్టేందుకు కసరత్తు మొదలుపెట్టింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం కొనసాగుతున్న టిటిడి ధర్మకర్తలమండలి సభ్యులందరూ రాజీనామా చేయాల్సిందే. ఎన్నికల వేళ బోర్డుసభ్యులుగా కూడా పార్టీలో సమర్థవంతంగా సేవలందించే ,ప్రజలతో మమేకమై పనిచేసే కొత్తవారికే అవకాశం దక్కనుందనేది సమాచారం.



## శ్రీనివాససేతు వారధి పనుల ప్రక్రియ

# వేగవంతం చేయాలి

## ఆగస్టు 5కి నిర్మాణం పూర్తికావాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో యాత్రికుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న శ్రీనివాససేతు చివరిదశ పనులు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఆగస్టు 5వతేదీకి అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. శ్రీనవాససేతు నిర్మాణంలో భాగంగా రైల్వే ఓవర్‌బ్రిడ్జిపై గడ్డర్స్ ఏర్పాటు తదితర పనులను వేగవంతంచేయాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మీడియన్స్, డ్రైనేజీ, డివైడర్లు, సుందరీకరణ, తారురోడ్లు పనులను ఒకే సమయంలో పూర్తిచేయాలన్నారు. బుధవారం టిటిడి పరిపాలన భవనంలోని ఇఒ ఛాంబర్‌లో టిటిడి జెఇఒ సదాభార్గవి, నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, నగరపాలకసంస్థ ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, నగరపాలకసంస్థ ఎస్ఇ మోహన్, ఇఇ చంద్రశేఖర్, ఆఫ్కాన్స్ప్రతినిధి రంగస్వామితో కలసి శ్రీనివాససేతు పనులపై సమీక్షించారు.ఆగస్టు 5వతేదీకి శ్రీనివాససేతు పనులు పూర్తిచేసి యాత్రికులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న భూగర్భంలోని విద్యుత్ వైర్లను తొలగించేందుకు తగినంతమంది సిబ్బందిని పంపించాలని ఎస్పిడిసిఎల్ సిఎండి సంతోష రావుకు విజ్ఞప్తి చేశారు. మీడియన్స్ ఏర్పాటు, కాలువలు, సెంట్రల్ డివైడర్లు, వీధుల ఆధునీకరణ, అవసరమైన చోట్ల పెయింటింగ్, ఎలక్ట్రికల్, మొక్కల పెంపకం తదనుగుణంగా వేగవంతం చేయాలన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,జూలై 19 ప్రభాతవార్త:** ఈ నెల 21న శ్రీకాళహస్తి,వెంకటగిరి సరిహద్దుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతన్న నేస్తం కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ బహిరంగ సభ విజయవంతం చేయటానికి తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మూడు రోజులుగా ఇద్దరునాయకులు పరుగులు తీస్తున్నారు. సమీక్షలు జరుపుతున్నారు. అంతేకాక గ్రామాలకు వెళ్లి పిలుపు నిస్తున్నారు. ఇప్పటికే శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం నుంచి భారీ ఎత్తున జనసమీకరణకు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికే జనసమీకరణ బాధ్యతను పార్టీ నాయకులకు అప్పగించారు. జనాన్ని తరలించటానికి బస్సులను ఏర్పాట్లు చేసారు. సచివాలయ, వాలంటీర్లకు బాధ్యతలు అప్పగించారు. సిఎం బహిరంగ సభ అంటే ఎంఎల్ఏ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన సభను సూపర్ సక్సస్ చేయటానికి పరుగులు తీస్తున్నారు.

బుధవారం మధ్యాహ్నం నుంచి ఎంపి,ఎంఎల్ఏ ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.ఓ వైపు నాయకులు మరో వైపు అధికారులు సిఎం సభను విజయవంతం చేయటానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి,ఏర్పేడు మండలాల నుంచి భారీ ఎత్తున జనసమీకరణకు ప్రయత్నిస్తున్నారు. ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జెసి డికె.బాలాజీ, ఎస్పీ పమేశ్వరరెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిలరఘురాం.



## వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచిజరగాలి

### తిరుమలలో మాజీ గవర్నర్ నరసింహన్

**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని వేడుకున్నట్లు మాజీ గవర్నర్ ఇఎస్ఎల్ఎన్ నరసింహన్ తెలిపారు. దేవుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు, మాజీ గవర్నర్ హోదాలో తొలిసారిగా బుధవారం ఉదయం నరసింహన్ దంపతులు తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన మాజీ గవర్నర్ అనంతరం సన్నిదిలోకి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గ్రామీణ ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని జగన్ ప్రభుత్వం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



బుధవారం కనిగిరి మండలం హాజిత్‌పురం గ్రామంలో యువగళం కార్యమ్రకంలో పాల్గొన్న నారాలోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో నెలకొందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌అన్నారు. బుధవారం యువగళం ద్వారా 2100 కిలోమీటర్లు పూర్తి చేసిన నారా లోకేష్ కనిగిరి మండలం హాజిత్‌పురం గ్రామంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ శిలాఫలకాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. తొలుత గ్రామంలోకి అడుగుపెట్టిన నారా లోకేష్‌కు గ్రామస్తులు పూలు చల్లుతూ బాణసంచా పేలుస్తూ డప్పువాయిద్యాలతో భారీగా ఘన స్వాగతంపలికారు. అడుగడుగునా టిడిపి శ్రేణుల హర్షధ్వానాలతో ఆ ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నారా లోకేష్ మాట్లాడుతూ ఐదు కోట్ల మంది ప్రజల ఆశీస్సులతో యువగళం పాదయాత్ర జరుగుతుందని అన్నారు. తాను అధికారంలోకి వచ్చాక హాజిత్‌పురం గ్రామంలో తాగునీటికి కొరత లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం చేపట్టి ఇంటింటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. లీటరు వెయ్యి రూపాయలకు విలువైన నీళ్ల తాగే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి సామాన్య ప్రజలకష్టాలు ఎలా తెలుస్తాయని సభాముఖంగా అన్నారు. గుక్కెడు నీళ్ల ఇవ్వలేని ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలకు దౌర్భాగ్యం పట్టిందని అన్నారు. గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్రం 18వస్థానంలో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి దాచుకోవడం, దోచుకోవడం తప్ప ప్రజల యొక్క స్థితిగతులు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఈసందర్భంగా హాజిస్‌పురం గ్రామానికి చెందిన 800కుటుంబాల వారు లోకేష్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. గ్రామప్రజలు లోకేష్‌కు తెలియజేస్తూ వేలాది సంవవత్సరాలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తాగునీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండటంతో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నామని అన్నారు. వర్షం పడితే తప్ప ప్రజలకు నీరందే పరిస్థితి లేదన్నారు. గత టిడిపి పాలనలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం మంజూరు చేశారు. కాని ఈ వైఎస్సార్సీ ప్రభుత్వంలో అది అమలు జరగలేదని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమ్మర్ స్టోరేజ్‌ట్యాంకును హాజిస్‌పురం గ్రామంలోప్రవేశపెడతానని, వాటర్‌గ్రిడ్ ఏర్పాటు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు తాగునీటి కష్టాలకు చెక్‌పెడతానని నారా లోకేష్ హాజిస్‌పురం గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం కనిగిరి టిడిపి ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని నారా లోకేష్ ఘనంగా సన్మానించారు.



## టిటిడికి వాహనం విరాళం

**తిరుమల,జులై 19 ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌కు చెందిన దాత డాక్టర్ బాల భాస్కర్‌రెడ్డి కుటుంబం తిరుమల తిరుపతి దేవస్థానానికి వాహనం విరాళమిచ్చారు. బుధవారం సాయంత్రం బ్యాటరీతో నడిచే ఈ వాహనానికి ఆలయం ముందు టిటిడి అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనాన్ని టిటిడి డిఐ జానకిరామిరెడ్డికి అందజేశారు. భక్తుల రవాణాకు సౌకర్యంగా ఈ వాహనం ఉంటుంది.

## ఎఎన్‌యులో 8మంది ప్రొఫెసర్లను తొలగించిన పాలకమండలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై19, ప్రభాతవార్త:** వర్సిటీ పాలకమండలి సమావేశం బుధవారంజరిగింది. ఈ సమావేశంలో 8మంది ప్రొఫెసర్లను విధుల నుంచి తొలగించాలని నిర్ణయించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈనిర్ణయం తీసుకున్నట్లు పాలకమండలి ఛైర్మన్, ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను వీసి వివరిస్తూ వర్సిటీలో నూతనంగా ఏర్పాటుచేయనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ కోర్సులను నూతన భవనం నిర్మించేందుకు ఆమోదం లభించిందన్నారు. త్వరలోనే ఈ భవన నిర్మాణం చేపడుతామని వివరించారు. వర్సిటీలో బి.ఏ.ఎల్ఎల్‌బి (హానర్స్), బిబిఏ ఎల్ఎల్‌బి (హానర్స్) 5ఏళ్ళ ఇంటిగ్రేటెడ్ లా కోర్సులను వర్సిటీ ప్రారంభించనుంది. అదేవిధంగా వర్సిటీలో సిఏఎస్ పదోన్నతులకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ ప్రకారం అర్హతలు ఉంటే వారి చేసుకునే వినతిని పరిగణలోకి తీసుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు పాలకమండలి నిర్ణయం తీసుకుందని వీసి చెప్పారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులపై చర్చజరిగినట్లు ఆయన వివరించారు. 2017, 2018లలో ఆయా యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్‌పోస్టులకు నోటిఫికేషన్‌లువచ్చాయి. వాటిద్వారా పలు యూనివర్సిటీల్లో నియామకాలు జరిగాయి. వీటిపై కొందరు కోర్టును ఆశ్రయించగా పలు విచారణల అనంతరం కొద్ది రోజుల క్రితం హైకోర్టు ఆ నోటిఫికేషన్‌లను రద్దుచేసింది. హైకోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకుని అన్ని యూనివర్సిటీ పాలకమండళ్ళు ఆయా పోస్టుల్లో నియమితులైన వారిని తొలగిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈక్రమంలోనే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కూడా పాలకమండలి సమావేశంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. కాగా వర్సిటీలు తొలగించిన వారిని గతంలో ఉన్న పోస్టులలో కొనసాగేందుకు ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుంది.

# పరిశ్రమలు ఏర్పాటు చేయండి



బ్రిటిష్ హై డెప్యూటీ కమిషనర్‌కు మెమొంటో అందిస్తున్న దృశ్యం

## సకల సదుపాయాలు కల్పిస్తాం

### బ్రిటిష్ డిప్యూటి హై కమిషనర్‌తో పాలకుల భేటి

**శ్రీకాళహస్తి,జూలై 19 ప్రభాతవార్త:** తిరుపతి,శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల మధ్య పరిశ్రమల ఏర్పాటుకు సకల సదుపాయాలు కల్పిస్తాం. పెట్టుబడులతో ముందుకు రావాలని బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ గురేత్ విన్ ఓవెన్ వారి బృందంతో తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి,శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అభ్యర్థించారు. రెండు రోజుల పాటు హై కమిషనర్ బుధవారం వైఎస్సార్సీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏర్పడ్డ భారీ పరిశ్రమల గురించి వివరించారు.అలాగే విమానాశ్రయానికి సమీపంలో డిక్సన్ కంపెనీలు, శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో పవర్ ప్రాజెక్టులు, భారీ ఇనుము ఉక్కు పరిశ్రమలు అలాగే శ్రీకాళహస్తి మండలంలో అపాచి పరిశ్రమ, పాగాలి సమీపంలో టైర్ల ఫ్యాక్టరీ,సమీపంలో 10వేల జగనన్న కాలనీ గురించి వివరించారు. అన్ని పరిశ్రమలు లాభాల బాటలో నడుస్తున్నాయని నాయకులు వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం పరిశ్రమలకు అందించని సహకారం జగనన్న ప్రభుత్వం అందిస్తుందన్నారు. సింగిల్ విండో సిస్టంతో అనుమతులు అందిస్తున్నామని వారికి నాయకులు వివరించారు.ఇక్కడ కార్మికుల సమస్య లేదన్నారు. విద్యావంతుల కోసం ఐఐటిటి, ఐసర్ ఈ ప్రాంతాల్లోనే ఉందని వారికి శ్రీకాళహస్తి నియోజవర్గ నైసర్గిక స్వరూపాన్ని చూపారు.ఇక రోడ్డు సదుపాయాలు, రైల్వే మార్గాలు,విమానమార్గాలు ఉన్నాయని, జాతీయ రహదారులు విశాఖ పట్టణం చెన్నైలతో అనుసంధానం చేస్తునామని పోర్టు కూడా సమీపంలోనే ఉందని బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ బృందానికి వివరించారు.

**వచ్చే వారం హైదరాబాదులో సమావేశం:**

ఇక్కడ వాతావరణం నాయకుల చొరవ పరిస్థితిని విన్న బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ ఓవెన్ మాట్లాడుతూ తాము రెండు రోజుల పాటు ఇక్కడ పరిశ్రమలు, సంప్రదాయ కళలు కళాకారుల జీవితాలను గురించి అధ్యయనం చేసామని ఇక ఎంపి, ఎంఎల్ఏల చొరవ తమకు నచ్చిందన్నారు. వచ్చే వారం హైదరాబాదులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసామని తమనిర్ణయం అక్కడ ప్రకటిస్తామని మీతో సహకరిస్తామని డెప్యూటీ కమిషనర్ ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో హెడ్‌ఆఫ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టేమెంట్ వరుణ్‌మాలి, పొలిటికల్ ఎకనామి సలహాదారు నళినిరఘురామ్‌న్, ఓడూరు గిరిధర్‌రెడ్డి, బోర్డు సభ్యులు మున్నారాయల్, జయశ్యాం, నందా, మునిరెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఆటో కార్మికులకు బ్రిటిష్ డెప్యూటి కమిషనర్‌చే వితరణ:**

శ్రీకాళహస్తిలోని ఆటోకార్మికులకు ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్‌చే లైసెన్సులను అందజేసారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ అర్హత ఉండి లైసెన్సులేక పోలీస్‌శాఖ వారితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులకు ఉచిత లైసెన్సులను అందజేసి సామాజిక సేవలను అందించినట్లు ఎంఎల్ఏ బ్రిటిష్ బృందానికి వివరించారు.ఈ సందర్భంగా ఆటోకార్మికులు తమకు ఎంఎల్ఏ అండగా ఉన్నారని తమకు ఏ ఇబ్బంది కల్గినా అన్నలా ఆదరించి పరిష్కరిస్తున్నారని బ్రిటిష్ బృందానికి వివరించారు.ఒక లైసెన్సు తీసుకోవాలంటే కనీసం రూ.2వేలు కావాలని, అలాంటిదేమి లేకుండా తమకు ఎంఎల్ఏ తన సొంత సొమ్ములతో లైసెన్సులు ఇప్పించారని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ పరిశీలకులు ఓడూరు గిరిధర్‌రెడ్డి, బిఎంఎస్ఆర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సురేష్; ఖాదర్‌బాషా,మోహన్, శ్రీనివాసరావు,ఫారుఖ్, తదితరులు పాల్గొన్నారు.



## ముంబైలో వెంకన్న ఆలయం త్వరగా పూర్తిచేస్తాం

### రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా

**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మందిభక్తుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం తరహాలోనే ముంబైలో త్వరలో గోవిందుని ఆలయాన్ని నిర్మించేందుకు పనులు చేపట్టామని రేమాండ్స్అధినేత గౌతమ్ సింఘానియా తెలిపారు. స్వామివారి ఆలయాన్ని నిర్మించే అదృష్ట, అవకాశం కలగడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే పలు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యాబోధనకు అవసరమైన అన్ని సహాయ సహాకారాలు అందిస్తున్నామన్నారు.బుధవారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన సింఘానియా ఉదయం విఐపి బ్రేక్ సమయంలో వేంకటేశ్వరుని దర్శించుకున్నారు.

## తిరుపతిలో పట్టాలు తప్పిన 'పద్మావతి' ఎక్స్‌ప్రెస్

### రైల్వేస్టేషన్‌లో షంటింగ్ సమయంలో ప్రమాదం



**తిరుపతి,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** సికింద్రాబాద్ నుండి ప్రతిరోజూ తిరుపతికి నడిచే పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ఉదయం వేళ తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరి ప్రయాణీకులను దించేసిన తరువాత రైలు షంటింగ్ చేసి స్టేషన్‌లోనే ఆపివేస్తారు. తిరిగి ఈ రైలు సాయంత్రం 4.55 గంటలకు తిరుపతినుంచి బయలుదేరుతుంది. ప్రతిరోజూలాగే బుధవారం ఉదయం తిరుపతికి చేరిన పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు బోగీల నుంచి ప్రయాణీకులందరూ పూర్తిగా దిగేశారు. ఆ తరువాత రైలును పైలెట్ కొంతదూరం ముందుకు నడిపించి షంటింగ్ చేసి స్టేషన్‌లోనే నిలుపుతారు. ఈ సమయంలో రైలు షంటింగ్‌కు వచ్చేటపుడు ప్రమాదవశాత్తు పట్టాలు తప్పింది. ఓ బోగీ పట్టాలు తప్పడంతో ఉదయం వేళ తిరుపతి స్టేషన్‌కు రావలసిన పలు రైళ్లకు అంతరాయం కలిగింది. రైల్వే మెకానిక్‌లు, ఇంజనీరింగ్ సిబ్బంది సాంకేతికంగా సిద్ధం చేసి పద్మావతిని వెనక్కుతీసుకువచ్చారు. ఈ కారణంగా తిరుపతి నుంచి పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రం 4.55గంటలకు బయలుదేరాల్సి ఉండగా బుధవారం రాత్రి 7.45గంటలకు రైల్వే అధికారులు రీషెడ్యూల్ చేశారు.

అలాగే రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలును రీషెడ్యూల్ చేశారు. తిరుపతి-నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ కూడా రీషెడ్యూల్ అయ్యింది. ఇదిలా ఉండగా తిరుపతి రైల్వేస్టేషన్ నుండి సాయంత్రం 5.30గంటలకు బయలుదేరాల్సిన రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రాత్రి 8గంటలకు బయలుదేరుతుందని రైల్వే అధికారులు ప్రకటించారు. అయితే తిరుపతి రైల్వేస్టేషన్ చరిత్రలో షంటింగ్ సమయంలో పట్టాలు తప్పడం ఇదే మొదటిసారి అని రైల్వేఅధికారులు పేర్కొన్నారు. తిరుమల దర్శనానికి వచ్చే యాత్రికులు తిరుగుప్రయాణంలో కూడా పద్మావతిఎక్స్‌ప్రెస్‌లోనే ప్రయాణిస్తుంటారు.

## పట్టుబడిన ఎర్రచందనం విక్రయానికి అనుమతి

### 5,600 టన్నులు విక్రయానికి గ్లోబల్‌టెండర్లు

### అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండి ప్రదీప్ కుమార్



**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోని శేషాచలం అటవీప్రాంతంలో విస్తారంగా ఉన్న ఎర్రచందనం సంపదను పరిరక్షించుకునేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, నిఘాను తప్పించుకుని పలు రకాలుగా అక్రమంగా ఎర్రచందనం తరలిస్తూ పట్టుకున్నవాటిని త్వరలోనే విక్రయిస్తామని రాష్ట్ర అటవీఅభివృద్ధి కార్పొరేషన్ ఎండి ప్రదీప్‌కుమార్‌తెలిపారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని, త్వరలోనే గ్లోబల్ టెండర్లద్వారా 5,600 టన్నుల ఎర్రచందనం విక్రయాలు జరుగుతాయన్నారు. శ్రీశైలం అడవుల్లో పులులు, శేషాచలం అడవుల్లో చిరుతల సంతతి పెరగడం శుభపరిణామమన్నారు. తిరుమలకువచ్చే నడకమార్గంలో భక్తులకు ఇబ్బంది లేకుండా టిటిడి, అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

బుధవారం ఉదయం అటవీశాఖ అధికారులతో కలసి తిరుమలకు వచ్చిన ప్రదీప్‌కుమార్ ఉదయం విఐపి బ్రేక్ సమయంలో వేంకటేశ్వరుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు రంగనాయకుల మంటపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

అద్భుతాలలో అద్భుతం,
దైవం సృష్టించిన మహాద్భుతం మనిషి.

- కార్లైల్

# తిరోగమిస్తున్న సహకార వ్యవస్థ!


'అప్పిచువాడు వైద్యుడు, నెప్పుడు నెడతెగకపారు యేరును ద్విజుడున్ జొప్పిన ఊరునుండుము చొప్పడకున్నట్టి ఊరు చొరకుము సుమతీ అంటూ కొత్త ప్రదేశంలో స్థిరపడాలనుకునే వారికి సుమతీ శతకకారుడు కొన్ని సూచనలు ఇచ్చారు. అందులో అన్నింటికంటే ముఖ్యమైనది అప్పు. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. అప్పుకు అంతటి ప్రాధాన్యత ఉంది. ఇది కొత్తగా చెప్పేదికాదు. ఎంతో అనుభవంతో కాచి వడబోసి వెల్లడించిన సుమతీశతక నీతి ఇది. పూర్వీకుల నుంచి కూడా గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతూ ఉండేది. ఆ గ్రామంలో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించే వారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు బస్తా రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధవడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుం బాలు వీధినపడ్డాయి. దీని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులతో సతమతమై కుదేలైపోతున్న రైతులను గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతా రామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభిసీతారామయ్య భూములు తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్ని, వడ్డీ చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు పెత్తందారులకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసా దంగా పరిణమించింది. గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో ఆ బాధలు తప్పి పోయాయని రైతులు ఆనందించారు. అంతేకాకుండా రుణగ్రస్తులపై అలాంటి అవమానకర ఒత్తిడిలు తీసుకు రాకుండా ప్రభుత్వం కూడా ముందు జాగ్రత్తలు తీసుకొని వంటపాత్రలు తీసుకెళ్లరాదని స్పష్టమైన నిబంధనలు రూపొందించింది. సహకార వ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగి కోట్లాది రూపాయలు అప్పులిచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇలా రైతులు, కార్మికులు, తదితర వర్గాలను వడ్డీవ్యాపారుల, దళారుల కబంధ హస్తాల నుండి కాపాడే అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ప్రారంభమైన సహకార వ్యవస్థ గత రెండు, మూడు దశాబ్దాలుగా పతనావస్థకు చేరుకుంటుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒకనాడు రైతులకు కార్మికులకు ఇతర వర్గాలకు కల్ప తరువుగా ఉన్న ఈ సహకార రంగంలో మితిమీరిన రాజకీయ జోక్యం ఆరంభం కావడంతో క్షీణదశ మొద లైందనే చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింతగా పటిష్టం చేసి అన్నివర్గాలకు ఆ సేవ విస్తరింప చేస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపు స్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. ఇప్ప టికే తెలుగు రాష్ట్రాల్లో కొన్నివేల సహకార సంఘాలు మూతపడ్డాయి. అదే దారిలో మరికొన్ని పయనిస్తు న్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేక మంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణ వసూళ్లలో కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరు గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం అవుతున్నా యేమోననిపిస్తున్నది. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఓ రైతు అప్పు చెల్లించలేదని ఇంటి తలుపులు తీసుకు వెళ్లారు. ఆ తలుపులతో అప్పులు తీరవని తెలిసినా అవమానకర పరిస్థితులు ఆ అన్నదాతకు కల్పించేందుకే అలా వ్యవహరించారు. ఇక సొసైటీల్లో సహకార సంఘాలు అవసరానికి మించి ఆదాయ వ్యయాలతో నిమిత్తం లేకుండా ఉద్యోగులను నియమించడంతో జీతాలు కూడా చెల్లించ లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఓట్ల కోసం భూములు లేనివారిని కూడా సభ్యులుగా చేర్చే విధానానికి శ్రీకారం చుట్టారు. జీతాలు ఇవ్వలేక పోవడంతో కొందరు ఉద్యోగులు రైతుల వద్ద నుంచే రుణాలు వసూలు చేసుకొని వాడుకున్నారు. మరొకపక్క రైతులకు తెలియకుండా వారి పేరున రుణాలు తీసుకొని భోంచేసిన పెద్దల హస్తలాఘవం కూడా వ్యవస్థకు చేటు తెచ్చింది. కావడి ఎన్ని వంకలు తిరిగినా ఇంటికి చేరాల్సిందే అన్నట్లు ఈ భారమంతా రైతులు మోయాల్సిందేనన్న వాస్తవాన్ని నేతలు పట్టించుకోవడం లేదు. మొత్తం మీద 'ఒకరి కోసం అందరు కలిసి .... అందరి కోసం ఒకరు నిలిచి..' అన్న సహకార స్ఫూర్తికే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులు ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంది.

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.



డేనియల్ వెబ్‌స్టర్

# వైద్యం సేవనా, వ్యాపారమా?

**ప్రాథమిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలేతప్ప అవకతవక సంస్క రణలతో వారిపై భారాన్ని పెంచి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయకూడదు. క్యూబా, థాయిలాండ్, యూరప్ వంటిచోట్ల ఉన్న మెరుగైన వైద్య ఆరోగ్య సేవల అనుభవాన్ని అధ్యయనంచేసి వైద్య రంగాన్ని మెరుగుపర్చుకోవాలి. లేదంటే ఈ తప్పుడు విధానాల వల్ల అంటువ్యాధులు ప్రబలి, జాతీయ భద్రతకే ముప్పు వాటిల్లవచ్చు. మనవైద్యరంగాన్ని నిర్వీర్యపరిచే ఇలాంటి బిల్లులు సమా నత్వాన్ని చాటలేవు. వైద్యాన్ని మొత్తం ప్రభుత్వపరంచేసి, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరిచే విధానాలు మాత్రమే ప్రజల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడగలవు. సేవారంగాన్ని వ్యాపారం మింగేస్తే అలాంటి దేశానికి భవిష్యత్తు ఉండదు. ఈవిషయాన్ని పాలకులు కనీసం ఈ ఎన్నికల వేళ అయినా గుర్తించాలి.**



మన్నారం నాగరాజు

భారత రాజ్యాంగం ఒక పౌరుడికి వైద్యానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 రైట్ టు లైఫ్ అంటే అందరికీ బతికే హక్కుని కల్పిస్తోంది. ఆరోగ్యహక్కు కూడా దీని పరిధిలోకి వస్తుందని 1996లోసుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్యసేవలను అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆ తీర్పులో స్పష్టం చేసింది. బతికేహక్కు ఉండటమంటే కేవలం ఊపిరి పీల్చుకుంటూ బతకడమనే కాదు, గౌరవంగా జీవించే హక్కు, జీవనోపాధిని కలిగి ఉండే హక్కు, ఆరోగ్యహక్కు ఇలా అన్నింటికి పరిధిని విస్తరించారు. మనదేశంలో 1947వ సంవత్సరంలో సగటు జీవిత కాలం 32సంవత్సరాలు ఉండేది. 1951లో 37.2, ఇప్పుడు సగటున 70 సంవత్సరాలకు మించే ఉన్నది. ఇక భారతదేశంలో వివిధ ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతూ సమాజంలోని సామాన్య మానవుని ఆర్థిక, సామాజిక వ్యవస్థను నిర్వీర్యం చేసి సంక్షోభంలోకి నెట్టుతున్నాయి. పుట్టిన బిడ్డ నుంచి చనిపోయే వృద్ధుని వరకు వయసుతో నిమిత్తం లేకుండా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ఆస్పత్రుల్లో చౌకధర నాణ్యమైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తూ డాక్టర్లకే అంతుచిక్కని విధంగా తయారు కావడం జరుగుతున్నది. లక్షలాది మంది ఆరోగ్య సంరక్షణకు సరైన సౌకర్యాలు అందక అసువులు బాస్తున్నారు. ఈ నేపథ్యంలో సామాన్య మానవుడు ఆరోగ్యఖర్చులు భరించలేక ఆరోగ్య భద్రత కొరవడి రోడ్డున పడే పరిస్థితి కలుగుతున్నది. అసంక్రమిత వ్యాధులైన కేన్సర్, మధుమేహం, గుండెపోటు, రక్తపోటు, కిడ్నీ సంబంధిత వ్యాధులు సంక్రమిత వాధ్యులైన క్షయ,న్యూమోనియా, కలరా, టైఫాయిండ్, హైపటైటిస్, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల తీవ్రత రోజురోజుకు పెరుగుతూ మానవాళిని కబళిస్తున్నాయి. ఈ వ్యాధులకు ప్రభుత్వ హాస్పిటల్లో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వలన ప్రైవేట్ హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ గ్రామీణ, పట్టణ పేద ప్రజలు వైద్య ఖర్చులు భరించలేక ఆర్థికంగా నష్టపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ప్రబలుతున్న వ్యాధులకు సమగ్రమైన కారణాలు తెలుసుకుంటూ నివారణ చర్యలు, సౌకర్యాలపై దృష్టి పెడుతూ ఆరోగ్య ముప్పును అరికట్టవలసిన అవసరం ఉన్నది. భారతదేశంలో పారిశుద్ధ్య లోపం వలన పెరుగుతున్న జనాభాకు సరిపడా స్వచ్ఛమైన మంచినీరు అందకపోవడం, సరైన మురుగునీటి వ్యవస్థ లేకపోవడం, అదే విధంగా పరిశ్రమలు, వాహనాల కాలుష్యాల ప్రభావం వలన ప్రజలు రోగాలబారిన పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేకపోవడం పరాకాష్ట. ఇక ప్రైవేట్ వైద్య కళాశాలలు 90వ దశకం తర్వాత విపరీతంగా పుట్టుకొచ్చాయి. వాటిని నియంత్రించి, ప్రమాణాలకి చేరని వాటిని రద్దు చేసి, మిగిలిన వాటిని ప్రభుత్వపరం చేయాలి. అప్పుడు నియంత్రణ సజావుగా, సమానంగా ఉంటుంది. అంతేగానీ, హెచ్చుతగ్గులను అలాగే ఉంచి సమానత్వం ఎలా సాధిస్తారు? ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలల్లో డీమ్డ్ యూనివర్సిటీల్లో 80 శాతం సీట్ల ఫీజుని ప్రభుత్వం నిర్ణయిస్తుంటే, 15శాతం సీట్లు ప్రైవేట్ కాలేజీ చేతిలో ఉండేవి. ఇప్పుడు ఈ బిల్లుల్లో దాన్ని 50 శాతం చేశారు. ఇది పేదలకి ఎలా ఉపకరిస్తుంది? అందుకే దీన్ని 'ప్రజా వ్యతిరేక, పేదల వ్యతిరేక' బిల్లుగా డాక్టర్లు అభివర్ణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లని పెంచే దిశగా ఈ బిల్లుని ఏర్పరిచామని చెప్పే ప్రభుత్వం ఇలా ధనికులకి కోటాని పెంచి, పేదలకి అవకాశాలు తగ్గించేస్తోంది. కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్లుగా కొందరికి లైసెన్స్ ఇచ్చే అధికారం ఈ కమిషన్‌కు ఉంది.ఈ మధ్య స్థాయి ప్రాక్టీషనర్ల స్థాయి ఏమిటనేది స్పష్టం చేయడం లేదు. కానీ వారు ప్రాథమిక వైద్యస్థాయిలో కొన్ని మందులు వాడవచ్చని ప్రతి



పాదించారు. ఎంబిబిఎస్ కాని వారికి ఆరు నెలల బ్రిడ్జి కోర్సు ఏర్పాటు చేసి వారిని గ్రామీణ డాక్టర్లుగా గుర్తించే ప్రతిపాదనని అందరూ అడ్డుకోగా, ఇప్పుడు మాటలు మార్చి,అదే ప్రతిపాదనను దొడ్డితోవన తీసుకొచ్చి, నకిలీ డాక్టర్లకి అవకాశం కల్పిస్తున్నారు. అల్లోపతి డాక్టర్లు పల్లెలకు పోవడం లేదని, పల్లెల్లో ఆరోగ్య వ్యవస్థని పటిష్టం చేయడం కోసం ఈ చర్య తప్పదని అంటున్నారు. ప్రతియేటా 60 వేల మంది డాక్టర్లు తయారవుతున్నారు. వారిలో కొద్ది మందికి మాత్రమే కాంట్రాక్టు ఉద్యోగాలు దొరుకుతున్నాయి. మిగిలిన వారు పల్లెలకి పోతామని, దానికి తగిన వసతులు కల్పించమని, జీతాలు తగినట్టు ఇవ్వమని చెబుతూ కొన్ని సౌకర్యాలు ఇవ్వమని కోరుతున్నారు. కానీ ఈ నిరుద్యోగుల మొర ఆలకించకపోగా, నిపుణులని పక్కకినెట్టి, అరకొర వైద్యం తెలిసిన వారిని అందలమెక్కించి ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. ఏ రంగానికి ఆ రంగాన్ని వృద్ధి చేయకుండా అడ్డదారిలో వైద్యాన్ని ప్రవేశపెడితే, ఆయుష్ విద్యార్థులు మాత్రం తమ ప్రమాణాలని ఎలా పెంచుకోగలరు? వైద్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచి ప్రభుత్వ వైద్య సంస్థల ప్రమాణాలని పెంచి అల్లోపతి డాక్టర్ల నియామకాలను పెంచితే సమస్య పరిష్కారం అవుతుంది కానీ ఇలా చిట్కాలతో సమస్య తీరదు. నిజానికి డాక్టర్ల కొరత లేదు. స్పెషలిస్టుల కొరత ఉంది. పీజీ సీట్లు పెంచి, వారి నైపుణ్యాన్ని పెంచి వారిని ప్రభుత్వ రంగంలో నిలిపి ఉంచుకోగలిగితే వైద్య రంగం పురోగమిస్తుంది. కానీ అన్ని రంగాల్లో లాగానే వైద్యరంగంలో కూడా కార్పొరేట్లకి రాయితీలు ఇస్తూ ప్రాథమిక వైద్యసేవలని దెబ్బతీస్తున్నారు. మనదేశంలో ప్రాథమిక ఆరోగ్య విధానం దిగజారిపోతోంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచే విధానాలు అంటువ్యాధులని నియంత్రించే ప్రాథమిక సూత్రాలు అడుగంటిపోతున్నాయి. జీవన విధాన మార్పులతో వచ్చే వ్యాధులకి మాత్రమే ప్రాధాన్యతనిచ్చే కార్పొరేట్ వైద్యం రాజ్యమేలుతోంది. ప్రజల జీవన ప్రమాణాలని పెంచే ప్రాథమిక ఆరోగ్య సేవలు నత్తనడకన సాగుతున్నాయి. దీన్ని సరిచేయడానికి ఫ్యామిలీ మెడిసిన్ ప్రాముఖ్యతని అన్ని దేశాలూ గుర్తిస్తున్నాయి. కానీ మనదేశంలో మాత్రం ఈ నిపుణుల సేవలని అందిపుచ్చుకోవడంలో విఫలం అవుతున్నాం. అన్ని వయసుల వారిని అన్ని ప్రాథమిక వ్యాధులని పరీక్షించగల నైపుణ్యంగల ఈ డాక్టర్లని, ఈ రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో వీరి సేవలను ఉపయోగిస్తే ప్రాథమిక స్థాయిలో ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఏ వృత్తికి ఆ వృత్తి స్వయం నిర్ణయాధికార హక్కు ఉండాలి. అలా వైద్యవృత్తిని వైద్యులు నియంత్రించాలి గానీ ప్రభుత్వాలు కాదు. ప్రైవేట్ కళాశాలలని ప్రభుత్వపరం చేయడానికి బదులు వారికి 50 శాతం సీట్ల ఫీజులపై పెత్తనాన్ని అప్పగించడం సమానత్వం ఎలా అవుతుంది? వైద్యవిద్యని మేథ కాక డబ్బు నియంత్రిస్తే నీట్ ఎందుకు? నెక్ట్స్ ఎందుకు? కష్టపడి చదవడం ఎందుకు? పేదల నోట్లో మన్ను ఎందుకు? విద్యని కొనుక్కునే డాక్టర్లు సామాన్యుల ఆశాజ్యోతులవుతారా? విద్యవైద్యం పూర్తిగా ప్రభుత్వపరంగా ఉండి ప్రజల అవసరాలను తీరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ ప్రస్తుతం ఈ రెండు రంగాల్లో ప్రైవేట్ సంస్థలు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వం తన బాధ్యతని దులిపేసుకోవడంతో ప్రజలు 80 శాతం వైద్యఖర్చులను తామేభరిస్తూ నిరుపేదలవుతున్నారు.రైతుల ఆత్మహత్యలకి కారణాల్లో వైద్యపరమైన అప్పులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయంటే అతిశయోక్తికాదు. సేవారంగాలను వ్యాపార రంగాలుగా మార్చడం మానాలి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పెంచి అందులో నైపుణ్యం గల డాక్టర్లని నియమించి, వైద్య, విద్యాప్రమాణాలను పెంచి, వాటి అనుబంధ ఆస్పత్రులకి కేటాయింపులు పెంచి, నాణ్యమైన పరికరాలు అందిస్తే వైద్యం అందరికీ అందుబాటులోకి వస్తుంది. ప్రాథమిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలే తప్ప అవకతవక సంస్కరణలతో వారిపై భారాన్ని పెంచి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయకూడదు. క్యూబా, థాయిలాండ్, యూరప్ వంటి చోట్ల ఉన్న మెరుగైన వైద్య ఆరోగ్య సేవల అనుభవాన్ని అధ్యయనం చేసి మన వైద్య రంగాన్ని మెరుగుపర్చుకోవాలి. లేదంటే ఈ తప్పుడు విధానాల వల్ల అంటువ్యాధులు ప్రబలి, జాతీయ భద్రతకే ముప్పు వాటిల్లవచ్చు. మనవైద్యరంగాన్ని నిర్వీర్యపరిచే ఇలాంటి బిల్లులు సమానత్వాన్ని చాటలేవు. వైద్యాన్ని మొత్తం ప్రభుత్వపరంచేసి, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరిచే విధానాలు మాత్రమే ప్రజల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడగలవు. సేవారంగాన్ని వ్యాపారం మింగేస్తే అలాంటి దేశానికి భవిష్యత్తు ఉండదు. ఈ విషయాన్ని పాలకులు కనీసం ఈ ఎన్నికల వేళ అయినా గుర్తించాలి. ●

# పేదరికాన్ని పాతరేయని అభివృద్ధి నిరర్థకం!

బి. మధుసూదన్‌రెడ్డి

పేదరికం ప్రపంచ మానవాళికి పట్టిన శాపం. డిజిటల్ యుగంలో ఆకలి చావులు ఆక్షేపణీయం. ఆర్థిక, సామాజిక అసమానతల ఊబిలో ప్రపంచ జనాభా విలవిల్లాడుతున్నది. ఆకలి కేకల నేపథ్యంలో అభివృద్ధి హాస్యాస్పదం అవుతున్నది. పేదరికమే లేని సమాజ స్థాపన సుసాధ్యం కావడానికి పటిష్ట అడుగులు పడాలి. పేదరిక భూతాన్ని పొలిమేర్లు దాటించాలి. ప్రపంచవ్యాప్తంగా 110 అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన 6.1 బిలియన్ జనాభాలో 1.1 బిలియన్ల జనాభా (18 శాతం జనాభా) పేదరికం కోరల్లో చిక్కారని, ఇందులో 534 మిలియన్ల పేదలు సబ్-సహారా ఆఫ్రికా దేశాల్లో 389 మిలియన్ల పేదలు దక్షిణ ఆసియా దేశాల్లో 485 మిలియన్ల అభాగ్యులు కడుపేదరికంలో బక్కచిక్కి అస్తిపంజరాల్లా బతుకులు ఈడుస్తున్నారని, 566 మిలియన్ల 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన పిల్లలు పేదరికం మగ్గుతూ ఉన్నారని తెలుస్తున్నది. ప్రపంచ పేదల్లో 66.7 శాతం (730 మిలియన్లు) పేదలు మధ్య ఆదాయ, అల్పాదాయ దేశాల్లో ఉన్నారని అర్థం అవుతున్నది. పేదరిక రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దల్లో 13.4 శాతం ఉన్నట్లు గమనించారు. వీరితోపాటు 20 నుంచి 33.3 శాతం జనాభా పేదరికం అంచున దుర్బలత్వ దశలో ఉన్నారని, ఇండియాలో 18.7 శాతం జనాభా పేదరిక ఉచ్చులో పడడానికి సిద్ధంగా ఉన్నారని తేల్చారు. పేద పిల్లల్లో 84 శాతం గ్రామీణ బాలలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇటీవల ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, యూఎన్‌డిపి)తో కలిసి ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ (ఓపిహెచ్ఐ) సంయుక్తంగా నిర్ణయించిన మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్-2023 (బహుమితీయ పేదరిక సూచిక 2023) ఆధారంగా



'అన్‌స్టాకింగ్ గ్లోబల్ పావర్టీ, డాటా ఫర్ హై ఇంపాక్ట్ ఆక్షన్' అనబడే నివేదికను విడుదల చేశాయి. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ)-2023 నిర్ణయించడానికి ఆరోగ్యం (పోషకాహారం, బాలల మరణాల రేటు, వైద్య సదుపాయాలు) విద్య, (పాఠశాలలో చదివే సంవత్సరాలు, పాఠశాల హాజరు) జీవన ప్రమాణాలు (వంట ఇంధనం, పారిశుధ్యం, సురక్షిత తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఆస్తిపాస్తులు) అనబడే ముఖ్య అంశాలను ప్రమాణాలను తీసుకొని అధ్యయనం చేశారు. గత 15ఏళ్లలో ఇండియాతోపాటు చైనా, కాంబోడియా, కాంగో, ఇండోనేషియా, మొరాకో, సెర్బియా, వియత్నాం లాంటి 25 దేశాల గ్లోబల్ ఎంపిఐ విలువలు సగానికి తగ్గడం గమనించారు. ఇండియాలో 2005-06లో 55.1 శాతం ఉన్న పేదరికం 2019-20 వరకు 16.4 శాతానికి తగ్గడం జరిగింది. 2005-06లో ఇండియాలో 645 మిలియన్ల బహుమితీయ పేదరికం ఉండగా, 2019-20లో 230 మిలియన్లకు చేరడంతో 15 ఏళ్లలో 415 మిలియన్ల ప్రజలు పేదరికం ఉచ్చు నుంచి బయటపడడం కొంత ఊరటను ఇస్తున్నది. ఇండియాలో పోషకాహార లోపం 2005-06లో 44.3 శాతం ఉండగా 2019-20లో 11.8 శాతానికి పడిపోవడంతోపాటు పిల్లల మరణాల రేటు 4.5 శాతంనుంచి 1.5 శాతానికి తగ్గడం జరిగింది. ప్రపంచ జనాభాలో 10 శాతం ఉన్న అల్పాదాయ దేశాల్లో 35 శాతం పేదరికం తిష్ట వేయడం విచారకరం. ప్రపంచ దేశాల్లో పట్టణ జనాభా కన్నా పల్లెల్లోనే పేదరికం అధికంగా ఉన్నట్లు తేలింది. ఐరాసా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2030 నాటికి పేదరికాన్ని తగ్గించాలని అంచనా వేసినప్పటికీ కరోనా మహమ్మారి సునామీతో విద్య, ఆరోగ్యం, ఆహార ఆదాయాలు తగ్గిపోవడంతో పేదరిక సమస్య మరింత జటిలం అవుతున్నట్లు అర్థం అవుతున్నది. ●

# ప్రజావాక్కు

## రహదారి నిర్మాణానికి మోక్షమెప్పుడు?

శ్రీకాకుళంజిల్లా నియోజకవర్గంలో కీలకమైన మక్కువ సాలూరు రహదారి నిర్మాణానికి మోక్షం కలగకపోవడం బాధాకరం. స్థానిక ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు నిధులు మంజూరై రెండేళ్లగడిచినా 20శాతంమేర మాత్రమే పనులు ఇప్పటివరకు జరిగాయి. ఇప్పటివరకు సుమారు రూ. మూడు కోట్ల మేర పనులు జరిగినా సకాలంలో బిల్లుల చెల్లింపులు కాకపోవడం వలన అర్థాంతరంగా పనులు ఆగిపోయాయి అని మీడియాలో నిత్యం వార్తలు వస్తున్నాయి. కాగా ఏళ్లు గడుస్తున్నా మక్కువ సాలూరురహదారినిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మక్కుల నుంచి శంబర, మామిడిపల్లి మీదుగా సాలూరు చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది. 20 కిలోమీటర్ల దూరానికి అదనంగా ఏడు కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సివస్తోంది. రహదారి పూర్తిగా గతుకుల మయం అవడం వలన ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో మండల కేంద్రా నికి చేరుకునే ఈ రహదారి నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వైద్యశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలో ఖాళీలభర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడుమాసాలకు ఒకసారివస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడంలేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడం లేదన్నది స్పష్టమవుతున్నది.నిశితంగా పరిశీలిస్తే వైద్య,ఆరోగ్య శాఖలో పని చేయడానికి అనువైన పరిస్థితులు లేవు. మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత, వేతనాలు, ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆ పైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు.

-కె. రామారావు, నల్గొండజిల్లా

## పెరుగుతున్న నేరాలు

నేరాలు, హత్యలురోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమకుటుంబానికి అన్యాయం చేశారనేకారణం వల్ల, ప్రేమ వ్యవహారాల వల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందింది.తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలుచేస్తూ ఉండవచ్చు.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

## వ్యవహారశైలి మారాలి

**ఒకప్పుడు** అధికార, ప్రతిపక్ష సభ్యులు హుందాగా సద్విమర్శలు చేసుకునేవారు.సునిశితమైన వ్యాఖ్యలతో రాజకీయపరమైన సిద్ధాంతపరమైన లోపాలనుప్రస్తావించేవారు.చట్టసభల లోపల, వెలుపల స్నేహభావంతో మెలిగి తమ వ్యక్తిత్వాలతో ప్రజలను ఆకట్టుకునేవారు. కానీ ఇప్పటిపరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా మారిపోయింది. నేటి మన రాజకీయపార్టీల నాయకులు తిట్లు, అశ్లీలమైన పదాలతో బూతుపురాణాలకు సైతం దిగుతున్నారు. పరస్పరదాడులు, ప్రతికారాలకు పాల్పడుతున్నారు. ఈ చర్యల వల్ల ప్రజల్లో రాజకీయాలన్నా, పార్టీల నాయకులన్నా ప్రేమ భావన తగ్గిపోయి చులకనభావం ఏర్పడుతున్నది. నాటి నేతల వ్యవహారశైలిని, నడవడికను ఆదర్శంగా తీసుకుని మెలిగినప్పుడే నేటినాయకులు ప్రజావిశ్వాసం చూరగొనే వీలుంది. ఫలితంగా రాజకీయాలకు, నాయకులకు గౌరవం ఇనుమడిస్తుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## పిల్లలకు విలువలు నేర్పండి

**పిల్లలకు** నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.మైనర్ పిల్లలకి వాహనాలు ఇవ్వకండి. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచండి. సెల్‌ఫోన్లలో ఆటలు కాకుండా,శారీరక శ్రమ కలిగించే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి. తద్వారా క్రీడాస్ఫూర్తి పెరిగి ఒత్తిడికి దూరంగా ఉండేటట్లు నేర్పండి.సంబంధాలు తెలియచేయడానికి నాన్నమ్మ, అమ్మమ్మలుండే గ్రామాలకు తీసుకువెళ్లండి.మంచి విలువలు తెలియచేసే పుస్తకాలు చదివించండి. విహార యాత్రలకు తీసుకువెళ్లండి. వీలైనంతవరకు పిల్లలతో గడపడానికి ప్రయత్నించండి. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజినీర్లు అనే భావన నుండి ముందు తల్లిదండ్రులు గ్రహించి పిల్లలకి మంచి వ్యక్తిత్వం నేర్పండి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

## పనుల్లో జాప్యం

ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, కల్వర్ట్‌లపై వంతెనలపనులుచాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్మాణపు పనులకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి పనుల వివరాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలి. గుత్తేదారు ఆలసత్వం వీడే విధంగా చూడాలి. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, వంతెనలు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి వచ్చేటట్లు ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలి.


-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

# ఎన్నికల సంక్రాంతిలో ఎగరబోయే పార్టీల పందెంకోళ్లు!



రాసేరాం

చదరంగం ఆటలో ఎత్తుగడలు బహుపసందుగా ఉంటాయి. సక్రమంగా ఆట సాగుతున్నది. గెలుస్తానని అనుకుంటున్న సమయంలో ప్రత్యర్థి అనూహ్యంగా పావులు కదిపి 'షా' చెప్పటంతో గెలుపు ఓటమిగా మారుతుంది. ప్రస్తుతం మనదేశంలో రాష్ట్రాలలో చదరంగం ఆట రీతిలోనే రాజకీయ క్రీడ సాగుతున్నది. నిన్నటి విజయ దుందుభి మోతలు చెవుల్లో మార్మోగుతుండగానే, ఓటమి మృదంగం ఇవాళ్ల చెవులు చిల్లులు పడేట్లు వినపడటం, విడ్డూరమే కానీ వికృత రాజకీయ విన్యాసాలు ఎల్లకాలమూ చెల్లుబాటు కావన్న సంగతి ఊరూ వాడా చాటి చెబుతున్నది. మనదేశం మాట అటుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ రాజకీయ పార్టీతో ఎవరు ఉన్నారు? ఎవరు ఎవరికి శత్రువులు, ఎవరికి మిత్రులు? అన్న సంగతి ఎవరైనా ప్రస్తుత పరిస్థితులలో చెప్పగల సాహసం చేయగలరా? కావాలనే రాజకీయ నాయకులు అయోమయాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లి ఓటర్ సహనానికి పరీక్ష పెడుతున్నారు. తెలంగాణలో నిన్నటి టి.ఆర్.ఎస్ ప్రస్తుత బిఆర్‌ఎస్, బిజెపి బద్ధశత్రువు. కాంగ్రెసుకు అనుకూల శత్రువు. ఇవ్వాల్టి రోజున బి.ఆర్.యస్ కాంగ్రెస్‌కు బద్ధశత్రువు. బిజెపికి దగ్గరవుతున్న శత్రువు. నిప్పులు చెరిగిన నాయకుడు బండి సంజయ్ కుమార్, బిజెపి బండి పగ్గాలు విధిలేక అందరికీ ఆప్తుడు అనిపించుకున్న కిషన్‌రెడ్డికి, అప్పచెప్పక తప్పలేదు. సొంతపార్టీ కాటేసిందా అన్న అనుమానం ప్రజలకు కలిగించేలా జరిగిన సంఘటనతో ఎవరు శత్రువులు? ఎవరు మిత్రులు? అన్న సందేహం జనంలోకి సామాన్యులకు కలగడంలో ఆశ్చర్యం ఏకోశానా లేదు. అయితే ఇది రాజకీయ ఎత్తుగడ అని రాజకీయ విశ్లేషకులు భావించినా, ఇలాంటి ఎత్తుగడల వల్ల నాయకులు ఎవరిని ఉద్ధరిస్తున్నారు? ఎవర్ని దూరం పెటుడుతున్నారన్న మర్మం అర్థంకాని అయోమయంలో దగ్గర్లో పడ్డ ఎన్నికల్లో బిజెపి అభిమానులు, బిఆర్‌యస్ వ్యతిరేకులు, అదేమాదిరి బిఆర్‌ఎస్ అభిమానులు, బిజెపి వ్యతిరేకులు ఎవరికి ఓటువేసి గెలిపించాలో తెలియని తికమక స్థితిలో ఊగిసలాడుతున్నారు. ఆ విధంగా రాజకీయ లెక్కలు తెలంగాణలో క్లిష్టంగా మారాయి. కాంగ్రెస్ రేవంత రెడ్డి అనీ అనని మాట రాజకీయ విద్యుత్తును ప్రవహించేట్లు చేసింది. బిఆర్‌యస్ 'పవర్'ను ఆయుధంగా మార్చుకొని కాంగ్రెసును వెనకడుగు వేసేటట్లు మాటల యుద్ధం ప్రారంభించింది. దీంతో



బిఆర్‌యస్, బిజెపికి 'కామన్ శత్రువు'గా తెలంగాణలో కాంగ్రెసు మారబోతున్నదా? అయోమయం అనే పదానికి అర్థం తెలంగాణలో ఆవిర్భవిస్తున్న పార్టీల రాజకీయ శత్రుత్వం చెప్పకనే చెబుతుంది. ఎలక్షన్లు దగ్గరపడుతున్న కొద్దీ చిత్ర విచిత్ర రాజకీయ విన్యాసాలు మాటల తూటాలు జనం మధ్యలోకి వస్తాయి! అయితే ఇది నిజమైన యుద్ధప్రణాళికా, శత్రువులను పార్టీలు నిర్ణయించుకున్నాయా లేదా అనే బ్రహ్మపదార్థం ఇప్పట్లో ఎన్నికల రిజల్టు వచ్చేదాకా అంతుపట్టని విషయంగానే ఓటర్లకు ఉండొచ్చు ఏమో కానీ, పార్టీల అధినేతలకు మాత్రం రాజకీయ చదరంగంలోని పావులు ఏవిధంగా ప్రయాణిస్తున్నాయో ఖచ్చితంగా తెలుసునని రాజకీయ విశ్లేషకులు అనుకోవటాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదేమో! ఇక ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు అర్థం చేసుకోవాలంటే అందరు దేవుళ్లు కలిసివచ్చి ప్రయత్నించినా అర్థం చేసుకోలేరు. కురుక్షేత్ర యుద్ధం ముందు కృష్ణుడు భగవద్గీత ద్వారా తత్వం బోధపర్చినట్లు ఎపి రాజకీయ పంచవింశతికను మరో కృష్ణుడు అవతరించి విప్పక తప్పదేమో! కేంద్రంలోని పాలక పార్టీతో ఎ.పిలోని అన్నిపార్టీలు అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీలు అరమరికలు లేకుండా ప్రేమ ప్రయాణాన్ని సాగిస్తున్నాయి. ఒక పార్టీ ఇతిహాసంలోని సత్యభామలా కలహాలతో, మరో పార్టీ మరో భామలా నేను పక్కచూపుల యింతిని కాను నీ పూబంతినే అనే రీతిలో వ్యవహరిస్తుంటే పెద్ద ప్రతిపక్ష పార్టీ రుక్మిణిలా పూల బాణాలతో నిశ్శబ్దంగా పూజిస్తున్న సినిమా అందరూ తనివితీరా చూస్తున్నారు. కానీ కృష్ణుడి రూపంలోని పాలకపార్టీ రొట్టె విరిగి ప్రస్తుతం నేతిలో ఉన్నట్లుగానే ఉంది. కానీ ఎన్నికలు వచ్చేసరికి నిప్పుల్లో నడుస్తున్నామా అన్న భావనతో ఎటూ తేల్చుకోలేక, ఎన్ని పక్కచూపులు చూసినా, ఎలక్షన్ల ఆవల ఒడ్డున ఉన్న విజయతీరానికి జట్టుకట్టేనే వెళ్లగలదేమో! అదీ సందేహాస్పదమే! అటూఇటూ తేల్చుకోలేక నడిసంద్రాన మునిగి తేలుతున్న కమ్యూనిస్టు పార్టీలు యథావిధి సిద్ధాంత పలుకులు పలుకుతూ తమ అస్తిత్వం నిలుపుకోవడం కోసంపడుతూ లేస్తూ మునిగి తేలుతున్నాయి. ఇది ఎపి రాజకీయ చిత్రమాలిక. దేశంలోని అన్ని పార్టీల మాదిరే తెలుగురాష్ట్రాల పార్టీలు సంక్షేమం, అభివృద్ధి సూత్రాలను బయటకు ప్రజల కోసం వల్లేవేస్తున్నాయి. కానీ సొంత అజెండా సొంత క్షేమాన్ని మోచేయి మడతల మాటున దాచి ఓటర్లను మభ్యపెడుతున్నాయి. రాజకీయ పార్టీలకు ప్రజల చేతిలోని ఆయుధపు పదును ఓట్ల పెట్టెలను తెరిచినప్పుడే బహిర్గతమవుతుంది. ఓటర్లు ఎగరకు ఎగరకు కోడిపిల్లా ఎన్నాళ్లకైనా బిసిమిల్లా అని ఏ పార్టీలకు చెబుతారో అప్పుడు గాని తెలియదు. అప్పటిదాకా ఈ రాజకీయ పందెపుకోళ్లు ఎగురుతూనే ఉంటాయి. ఎగరనివ్వండి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## పాక్ సైన్యంలో సీమా హైదర్ సోదరుడు!



న్యూఢిల్లీ, జులై 19: పబ్జీఆడుతూ, ఉత్తరప్రదేశ్ యువకుడు సచిన్ మీనాను ప్రేమించి వీసాలేకుండా నలుగురు పిల్లలతో భారత్‌లోకి ప్రవేశించిన పాకిస్తాన్ మహిళ సీమా హైదర్‌కేసులో మరిన్ని విస్తుపోయే విషయాలు వెలుగు చూశా యి. ఆమెకు పాకిస్తాన్ సైన్యంతో సంబంధముఉన్నట్లు తెలుస్తోంది. ఈ విష యాన్ని సీమా భర్త గులామ్ హైదర్ ఓ భారతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో వెల్లడించారు. సీమా హైదర్ సోదరుడు ఆసిఫ్ పాకిస్తాన్ సైన్యంలో చేరాడని, ఆమె బంధువు పాక్ సైన్యంలో ఉన్నతస్థాయి అధికారిగా ఉన్నట్లు తెలిపారు. సీమా సోదరుడు కరాచీలో పనిచేస్తున్న సమయంలో అతడిని కలు సుకున్నట్లు గులామ్ తెలిపారు. అయితే అతడు ప్రస్తుత పాక్ సైన్యంలో పని చేస్తున్నాడా? లేదా అనే విషయం తనకు తెలియదని చెప్పాడు. అలాగే ఆమె బంధువు ఇస్లామాబాద్‌లోని పాక్ సైనికకార్యాలయంలో పనిచేస్తున్నట్లు గులామ్ తెలిపారు. గత రెండురోజులుగా సీమా హైదర్‌తో పాటు ఆమెకు ఆశ్రయం కల్పించిన సచిన్ మీనా, అతడి తండ్రిని యూపీ ఏటిఎస్ అధికారులతోపాటు, ఇంటెలిజెన్స్‌సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. ఆమెకు ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నాయా? అనేకోణంలో అధికారులు విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమా పేరిట ఉన్న పాకిస్తాన్ గుర్తింపు కార్డుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటితోపాటు ఆమె పాస్‌పోర్టు, ఇతర ధ్రువపత్రాలు, పిల్లల వివరాలకు సంబంధించిన అన్ని పత్రాలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

# ఆటోలో ప్రయాణిస్తే కిలో టమాటాలు ఉచితం..



చండీగఢ్, జులై 19: దేశవ్యాప్తంగా టమాటా ధరలు చుక్కలనంటున్నాయి. కొన్నిచోట్ల కిలో టమాటా ధర రూ.250 నుంచి రూ.300 వరకు పలుకుతోంది. ఈ క్రమంలో కొందరు వాటి వినియోగాన్నే మానేస్తే, మరికొందరు ప్రభుత్వం రాయితీ ధరకు అందించే దుకాణాల ముందు క్యూ కడుతున్నారు. తాజాగా ఓ ఆటోడ్రైవర్ తన ఆటోలో ప్రయాణించే వారికి ఉచితంగా కిలో టమాటాలు ఇస్తున్నాడు. అయితే ఇందుకు అతడు ఒక నిబంధన పెట్టాడు. తన ఆటోలో కనీసం ఐదుసార్లు ప్రయాణించిన వారికి మాత్రమే టమాటాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపాడు. పంజాబ్‌లోని ఛండీగఢ్‌కు చెందిన అరుణ్ గత 12 యేళ్లుగా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొద్ది రోజులుగా దేశవ్యాప్తంగా టమాటా ధరలు ఆకాశాన్ని తాకడంతో ప్రజలకు తన వంతు సాయం చేయాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. ఉచిత టమాటాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆటో వెనుక భాగంలో అంటించడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. 'నాకున్న ఏకైక ఆదాయ మార్గం ఆటోనే. దీని ద్వారా ఇలాంటి సేవలు అందించడం నాకు ఎంతో సంతృప్తినిస్తుంది' అని తెలిపాడు. అలాగే పాకిస్తాన్‌తో త్వరలో జరగబోయే క్రికెట్ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే.. ఛండీగఢ్‌లో ఐదు రోజుల పాటు తన ఆటోలో ఉచిత ప్రయాణం అందిస్తానని వెల్లడించాడు. అరుణ్ గతంలో కూడా భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్ చేసి విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భంగా ఛండీగఢ్‌లో కొద్దిరోజుల పాటు ఆటోలో ఉచిత ప్రయాణం అందించాడు. అంతేకాకుండా తన ఆటోలో గర్భిణీలకు, ప్రమాద బాధితులకు ఉచిత ప్రయాణం అందిస్తున్నందుకు ఛండీగఢ్ పోలీసుల నుంచి సత్కారం కూడా అందుకున్నాడు. ఇప్పటికే తన ఆటోలో భారత సైనికులకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నాడు.



## పాకిస్థాన్ పరిస్థితి కష్టమే..ఐఎంఎఫ్ తాజా నివేదిక

ఇస్లామాబాద్, జులై 19: రానున్న ఎన్నికలు, ఇప్పటికే అంగీకరించిన ప్యాకేజీతో సంబంధం లేకుండా పాకిస్తాన్‌కు మరోసారి ఆర్థిక సాయం చేయాల్సిన అవసరంవుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) పేర్కొంది. ఈ మేరకు ఒక నివేదిక పేర్కొంది. 'పాక్‌లో ఉన్న చెల్లింపు సమస్యల ఒత్తిడిని దృష్టిలో పెట్టుకొని చూస్తే, ఇప్పటికే అంగీకరించిన ప్యాకేజీ కాకుండా కూడా నిరంతర సర్దుబాట్లు, రుణదాతల సాయం అవసరం' అని సంస్థ 120 పేజీల నివేదికలో వెల్లడించింది. పాక్ ఆర్థిక మంత్రి ఇషాక్ దార్, స్టేట్ బ్యాంకు ఆఫ్ పాకిస్తాన్ గవర్నర్ జమీల్ అహ్మద్ సంతకం చేసిన ఆర్థిక, ద్రవ్య విధానాల ఒప్పందం ఆధారంగా ఐఎంఎఫ్ ఈ నివేదికను విడుదల చేసింది. పాక్ ఆర్థిక సమస్యలు సంక్లిష్టం,బహుముఖంగా ఉన్నాయని వీటి కారణంగా దేశానికి తీవ్రమైన ముప్పు పొంచివుందని పేర్కొన్నారు. 'పాకిస్తాన్‌కు కొంతకాలం పాటు విధానాల సవరణ, చెల్లింపుల సామర్థ్యాన్ని కాపాడుకోవడానికి మరో ఒప్పందం చేసుకోవాల్సిన అవసరముంది'అని సదరు నివేదికలో అంతర్జాతీయ ద్రవ్యనిధి వెల్లడించింది. పాక్ ఆర్థిక కష్టాలను తప్పించుకోవడానికి ఆస్తుల అమ్మకానికి పెట్టింది. ఇటీవల ఇస్లామాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా ఔట్ సోర్సింగ్‌కు ఇచ్చేసింది. అంతేకాకుండా కరాచీ, లాహోర్‌లోని విమానాశ్రయాలకు చెందిన కీలక భూములను కూడా 25యేళ్ల లీజుకు ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు అంతర్జాతీయ రుణాల చెల్లింపులకు కూడా నిధులు లేకపోవడంతో ఐఎంఎఫ్ 3 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజీకి అంగీకరించింది.

## లోక్‌సభ ఎన్నికలకుముందే గుజరాత్ బిజెపిలో కుమ్ములాటలు



అహ్మదాబాద్, జులై 19: రాష్ట్రంలో ఇద్దరు బిజెపి నేతలమధ్య చెలరేగిన వివాదాస్పదచర్చ బిజెపిలో ఉన్న అంతర్గత విభేదాలను స్పష్టంచేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు మోడీ, అమిత్‌షాల సొంతరాష్ట్రంలో కూడా బిజెపిలో అంతర్గత కుమ్ములాటలున్నాయన్నది స్పష్టంచేస్తోంది. ఇద్దరునేతల మధ్య ఉన్న సంబంధాలు బెడిసికొట్టాయి. రాజ్‌కోట్ లోక్‌సభ ఎంపి మోహన్ కుందారియా, ఎమ్మెల్యేల జీతుసోమానిలు ఇటీవలే ఒకరిపై ఒకరు పోటీపడి మరీ పరోక్ష విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. వాం కనేర్‌నుంచి సోమాని ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రెండురోజులనుంచి ఇద్దరిమధ్య ఎక్కడా పొసగడంలేదు. నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు గైర్హాజరవుతున్నారు. రెండురోజులముందు రాజ్యసభకు ఎన్నికయిన వాం కనీర్ రాయల్ ప్రతినిధి కేశ్రీదేవిసింగ్ ఝాలా భారీ ఎత్తున ర్యాలీ నిర్వ హించారు. ఆయన ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికైన సంద ర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆర్యాలీకి వాంకనీర్ ఎమ్మెల్యే హాజరుకాలేదు. కుందారియా సోమానికి వ్యతిరేకంగానే వ్యవహరించి ఆయన హాజరుకాలేదు. పార్టీలో ఉన్న లోపాలను ఆయన ఎత్తిచూపిస్తున్నారు. ఈ సంఘటన తర్వాత కుం దారియా ఒక నర్మగర్భమైన వ్యాఖ్యలు కూడా సోమానిపై చేసారు. ఆ తర్వా త ఎమ్మెల్యే సైతం ఎంపిపై ఘాటుగా స్పందించారు. మోహన్‌భాయి విభ జించు పాలించు రాజకీయాలు అవలంభిస్తున్నారని తెలిపారు. బిజెపి ఎంపి కుందారియా ఒక సామెత తను కూడా ఎమ్మెల్యేపై ప్రయోగించారు. ఒక రైతు తన పొలంలోని పంటను మొత్తం ఒక ఎద్దులబండిలోకి తీసుకుని వెళుతుంటే బండిప క్కనే ఒక జాగిలం కూడా వస్తుంది. జాగిలంతానే ఈపంట మొత్తం తీసు కెళుతున్నట్లు భావిస్తుంటుంది.అయితే వాస్తవానికి ఈపంట ఉన్న బండిని ఎద్దుకదా లాగేది అంటూ వ్యాఖ్యలుచేసారు. ఎంపి ఈతరహా ప్రసంగంపై వాంకనీర్ బిజెపి ఎమ్మెల్యే స్పందిస్తూ గడచినకొన్నేళ్లుగా మోహన్‌భాయ్ విభజించు పాలించు రాజకీయాలు అవలంభిస్తున్నారని పేర్కొన్నారు.2017 ఎన్నికల్లో కూడా ఎంపి తనకు వ్యతిరేకంగాపనిచేసారని, అలాచేయడంవల్ల అటు ప్రభుత్వానికి, పార్టీకి ద్రోహంచేసారని ఆ తర్వాత 2022లో తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసారని, అయినా కూడా ప్రజలమద్దతుతో తాను ఎన్నికయ్యానన్నారు. ఎంపి తీరుపై తాను హైకమాండ్‌కు ఫిర్యాదులు చేసానని, సోమాని వివరించారు. ఎంపి కుందారియా మాట్లాడుతూ తనకు ఎవ్వరితోనూ ఎలాంటి పొరపొచ్చాలు లేవన్నారు. అయితే 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి చెందిన ఓడిపోయిన అనేక మంది అభ్యర్థులు తాము తమసొంతపార్టీ నాయకుల కుట్రలతోనే ఓటమి పాలయ్యామని చెప్పారు. ఇపుడు వారిలో సోమాని కూడా చేరారు.



## బంధువుతో గొడవ..పిల్లలను చంపడానికి కారుతో గుద్దించిన తండ్రి

లక్నో, జులై 19: యుపిలోని లక్నోలో ఒక వ్యక్తిపై ఉన్న కోపాన్ని అతని ముగ్గురు పిల్లల మీద చూపిస్తూ వారిని కారుతో గుద్ది చంపే ప్రయత్నం చేశాడు ఓ మూర్ఖుడు. అదృష్టవశాత్తు ఆ పిల్లలకు ఎటువంటి హానీ జరగలేదు. వెంటనే అక్కడున్నవారు అప్రమత్తమై పిల్లల్ని ఆసుపత్రికి తరలించగా, ప్రమాదమేమీ లేదని చిన్నచిన్న గాయాలు మాత్రం తగిలాయని తెలిపారు వైద్యులు. మలిహాబాద్ సమీపంలోని సింధర్వ గ్రామం కాజీఖేడలో సీతారాం తన కుటుంబంతో నివసిస్తున్నాడు. సీతారాంకు అతని బంధువు గోవింద్ యాదవ్‌తో తరచుగా గొడవలు జరిగేవి. ఇటీవల వారిమధ్య వివాదం మరింత ముదరడంతో సీతారాంపై ఉన్న కోపాన్ని అతని పిల్లలపై ప్రదర్శించాడు గోవింద్. జులై 13న సీతారాం ముగ్గురు పిల్లలు శివాని(8), స్నేహ(4), కృష్ణ(3) మార్కెట్‌కు వెళ్తుండగా అటుగా స్విఫ్ట్ డిజైర్ కారులో వచ్చిన గోవింద్ వారిని చంపాలనే ఉద్దేశ్యంతో నిర్దయాక్షిణ్యంగా కారుతో గుద్దించేశాడు. అదృష్టవశాత్తు పిల్లలకు ఎటువంటి తీవ్రగాయాలు కాలేదు. అక్కడున్నవారు పిల్లలను వెంటనే ఆసుపత్రికి తరలించి నిందితుడు పారిపోకుండా పట్టుకున్నారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అక్కడున్న సిసికెమెరాల్లోరికార్డయిన దృశ్యాలను సాక్ష్యాధారాలుగా సేకరించారు పోలీసులు.

# 'ఇండియా'పై అప్పుడే గుసగుసలు

### ఎన్నికల కమిషన్ అనుమతించదంటూ ట్విట్టర్‌లో నెటిజన్ల పోస్టులు, బీహార్ సిఎం నితీశ్ తొలుత అసంతృప్తి.. ఆ తర్వాత ఒకే..

న్యూఢిల్లీ, జులై 19: 26 ప్రతిపక్ష పార్టీల కూటమికి 'ఇండియా' అనే పేరు పెట్టడంపై కూటమిలోని పార్టీల్లో అప్పుడే గుసగుసలు మొదలయ్యాయి. వచ్చే యేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎతో 26 ప్రతిపక్ష పార్టీల కూటమి తలపడనున్నది. మంగళవారం బెంగళూరులో మలివిడత ప్రతిపక్ష పార్టీల సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ తమ కూటమికి ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ (ఐఎన్‌డిఐఎ)గా పేరు పెట్టనున్నట్లు ప్రకటించారు. ఆ వెంటనే కూటమికి ఇండియా అనే సంక్షిప్త రూపాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తొలుత అంగీకరించనట్లు సమాచారం. ప్రతిపక్షకూటమికి ఇండియా అని పేరు ఎట్లా పెడతారని సమావేశంలోని ప్రతిపక్ష నాయకులను అడిగినట్లు సమాచారం. ఎందుకంటే అధికార బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ, విపక్షాల కూటమి ఇండియా.. ఈ రెండు శబ్ధపరంగా చూస్తే ఒకేలా ధ్వనిస్తాయని, అందుకే తాను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానన్నారు. అయితే.. ఈ కూటమిలోని మిగతా నేతలంతా ఇండియా సంక్షిప్త రూపానికే మొగ్గు చూపడంతో తాను కూడా సమ్మతించినట్లు బిహార్ సిఎం నితీశ్‌కుమార్ సమ్మతించారు. ఇదిలా ఉంటే.. జెడియు మాజీ మిత్రుడు హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఎఎం) అధ్యక్షుడు జితిన్‌రామ్ మాంఝీ నితీశ్‌కుమార్ మనోభావాలు ఇప్పుడు బయటపడ్డాయని అన్నారు. దేశరాజధాని న్యూఢిల్లీలో మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన 38 పార్టీల సమావేశానికి మాంఝీ కూడా హాజరయ్యారు. బిహార్ మాజీ సిఎం అయిన జితిన్‌రామ్ మాంఝీ ఎన్‌డిఎలో మళ్లీ చేరారు. మాంఝీ మీడియాతో మాట్లాడుతూ ఏ పార్టీ కానీ, కూటమి పేరుగానీ దేశం పేరులా ఉండకూడదని, అయితే ఓటర్ల మనోభావాలను ఆకర్షించేందుకే విపక్షాల కూటమి ఈ పేరు పెట్టి ఉండవచ్చని ఆయన అన్నారు. ప్రధాని మోడీ గ్రాఫ్ అభినందనీయమని,




2024లో కూడా మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని, దేశం వెలుపల ఉన్నవారు కూడా బలంగా విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. ఏ పార్టీ లేదా కూటమికి ఇండియా అనే పేరు ఉండటాన్ని, అది సంక్షిప్త రూపమైనప్పటికీ ఎన్నికల సంఘం అనుమతించదని కొంతమంది సోషల్‌మీడియాలో ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరారు. ఇదిలా ఉంటే.. ఇండియా అనే సంక్షిప్త రూపాన్ని తమ విపక్షాల కూటమికి పెట్టడాన్ని బిహార్ సిఎం నితీశ్‌కుమార్ ఒక్కడే కాదు.. ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్‌యాదవ్, బిహార్ డిప్యూటీ సిఎం తేజశ్వీయాదవ్ కూడా దీనిపై ఉలిక్కిపడ్డారని తెలిసింది. బెంగళూరులో విపక్ష పార్టీల సమావేశం తర్వాత జరిగిన మీడియా సమావేశంలో వారు పాల్గొనలేదు. అయితే వారు పాట్నాకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడలేదు. మీడియా ఎదురుచూసినప్పటికీ వారు తమ తమ నివాసాలకు వెళ్లిపోయారు.



## పుతిన్‌ను అరెస్టు చేస్తే..రష్యాతో యుద్ధం ప్రకటించినట్లే: దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామ్‌పోసా

డర్బన్, జులై 19: రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను తమ దేశంలో అరెస్టు చేయడం రష్యాతో యుద్ధాన్ని ప్రకటించినట్లేనని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫొస అన్నారు. ఈ యేడాది మార్చిలో పుతిన్‌పై అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) జారీచేసిన అరెస్టు వారెంట్‌పై దక్షిణాఫ్రికాలోని ప్రతిపక్ష డెమోక్రటిక్ అలయెన్స్ అక్కడి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ సందర్భంగా రమ ఫొస కోర్టుకు సమర్పించిన అఫడవిట్ కాపీలోని విషయాలను ఒక నివేదిక వెల్ల డించింది. ఐసిసి జారీచేసిన అరెస్ట్ వారెంట్ ఆధారంగా దక్షిణాఫ్రికాలో పుతిన్ ను అరెస్టు చేస్తే ఆ దేశంతో యుద్ధం ప్రకటించినట్లేనని గతంలో రష్యా స్పష్టం చేసిన విషయాన్ని ఆయన అఫడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే రష్యాతో యు ద్ధం చేయడం దక్షిణాఫ్రికా రాజ్యాంగానికి విరుద్ధమని రమఫొస కోర్టుకు తెలి పారు. ఈ నిర్ణయం రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొల్పాలన్న దక్షిణాఫ్రికా ప్రయత్నాలకు విఘాతం కలిగిస్తుందని చెప్పారు. మరోవైపు బ్రిక్స్ దేశాల వేదికను తమ దేశం నుంచి చైనాకు మార్చడం లేదా సమావేశాన్ని వర్చువల్‌గా నిర్వహించాలన్న తమ ప్రతిపాదనను బ్రిక్స్ దేశాలు తిరస్కరించినట్లు దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషతిలే తెలిపారు. ఆగస్టులో జొహాన్స్ బర్గ్ వేదికగా జరిగే బ్రిక్స్ దేశాల సదస్సు కు పుతిన్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఐసిసి సభ్య దేశంగా దక్షిణాఫ్రికా పుతిన్‌ను అరెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే దీనికి వ్యతిరేకంగా ఆ దేశం గతంలో ప్రకటన విడుదల చేసింది. గత నెలలో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫొస, రష్యాఅధ్యక్షుడు పుతిన్‌తో పాటు, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలను కలిసి యుద్ధానికి ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు.



## బెంగళూరులో ఉగ్ర కలకలం..

### భారీ పేలుడు సామాగ్రి స్వాధీనం, ఐదుగురి అరెస్టు

బెంగళూరు, జులై 19: కర్ణాటక రాజధాని బెంగళూరులో భారీ ఉగ్ర కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ఐదుగురు అనుమానిత టెర్రరిస్టులను అదుపులోకి తీసుకున్నారు.బెంగళూరులో పేలుళ్లకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందడంతో సెంట్రల్ క్రైంబ్రాంచ్ పోలీసులు బుధవారం వీరిని అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిని జునైద్, సోహైల్, ముదాసిర్, ఉమర్, జాహిద్‌గా గుర్తించారు. వీరి నుంచి సెల్ ఫోన్లతో పాటు పెద్దఎత్తున పేలుడు పదార్థాలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై తదుపరి విచారణ జరుగుతోందని సిసిబి పోలీసులు తెలిపారు. ఈ కుట్రలో మరో అయిదుగురి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.వారి కోసంజల్లెడపడుతున్నారు. కాగా అరెస్టుఅయిన నిందితులు 2017లో జరిగిన ఓ హత్య కేసుతో సంబంధం ఉన్నట్లు పోలీసులు తేల్చారు.కొంతకాలం బెంగళూరు సెంట్రల్ జైలులో శిక్షను అనుభవించారని చెప్పారు. ఆసమయంలో కొంతమంది ఉగ్రవాదులతో పరిచయం ఏర్పడి పేలుడు పదార్థాలను నిర్వహించడంలో శిక్షణ పొందినట్లు వెల్లడించారు.

## బీమారు హోదాలేని ఉత్తరప్రదేశ్: సిఎం యోగి ఆదిత్యనాథ్



లక్నో,జులై 19: నీతి ఆయోగ్ గణాంకాలతోనే ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బీమారు కేటగిరీనుంచి అధిగమించిందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. రాష్ట్రం ఇపుడు సమర్థనీయ రాష్ట్రంగా మారిందని, అత్యంత సామర్థ్యం ఉన్న రాష్ట్రంగా మారిన ఉత్తరప్రదేశ్ జాతీయ స్థూల దేశీయోత్పత్తికి భారీ వాటా అందిస్తోందన్నారు. 1573 మంది ఎఎన్ఎం హెల్త్‌వర్కర్లకు నియామక పత్రాలు అందచేసిన యోగి మాట్లాడుతూ 2015-16లో ఆరుకోట్లమంది ప్రజలు రాష్ట్రంలో 37.68శాతంమంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని, ఇపుడు పేదరికం 37.68శాతంనుంచి 22శాతానికి తగ్గిందని, ప్రస్తుతం 12శాతంగా ఉందని దీన్నిబట్టిచూస్తే ఉత్తరప్రదేశ్ పేదరికంనుంచి విముక్తిని సాధించిందని తెలుస్తోందన్నారు. గత ప్రభుత్వాల అవినీతికర విధానాలు నియామకాల్లో అవలంభించాయని, రాష్ట్రంలోని యువత ఎంతోసంక్షోభం ఎదుర్కొన్నారని, చాచా, భతీజాలమధ్య నలిగిపోయారని అన్నారు. ఎప్పుడు ప్రభుత్వ ఖాళీలు ప్రకటించినా చాచా భతీజాలిద్దరూ దోపిడిచేసారని అన్నారు. సిఎం యోగి పరోక్షంగా సమాజ్‌వాదిపార్టీ నేతలు శివపాల్‌యాదవ్, అఖిలేష్ యాదవ్‌లనుద్దేశించే అన్నప్పటికీ వారి పేర్లను ఎక్కడాప్రస్తావించలేదు. ఇపుడు ఏర్పాటుచేసిన వ్యవస్థకారణంగా ఏ ఒక్కరూ కూడా రాష్ట్ర రిక్రూట్‌మెంట్‌కమిషన్లు, లేదా బోర్డులను వేలెత్తిచూపించలేరన్నారు. అవలక్షణాలున్న పాతప్రభుత్వం ఉత్తరప్రదేశ్‌ను ఖాయిలా దిశకు తెచ్చిందని, ఆరేళ్లకాలంలోనే యుపిని ప్రగతిపథంలోకి నడిపించామన్నారు. రాష్ట్రంలో పది స్ఫూర్తిదాయక జిల్లాలు ప్రకటించామని, బహ్రైయిచ్, శ్రావస్తి, బలరామ్‌పూర్, బదౌన్, సీతాపూర్; సిద్దార్థనగర్,సంభాల్,ఖేరి, హార్డోయి, బాండా జిల్లాలు అభివృద్ధిలో వెనుకబడ్డాయన్నారు. అందువల్లనే ఈ జిల్లాల్లో వంద స్ఫూర్తిదాయక బ్లాక్‌లను గుర్తించి వాటిని అభివృద్ధిచేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యం, విదన, వ్యవసాయం, జలవనరులు, వృత్తినైపుణ్యం, ఉపాధి, ఆర్థిక అసమానతలను పూర్తిగా తొలగించామని చెప్పారు. గడచిన ఒకటి న్నరేళ్లుగా రెండోసారి పాలన పగ్గాలుచేపట్టాక మొత్తం 19సార్లు నియామక పత్రాల పంపిణీ చేసానని, 58వేల మంది అభ్యర్థులకు ఉద్యోగాలిచ్చామని చెప్పారు.ఆశా, ఎఎన్ఎం వర్కర్లను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంచేసాయన్నారు. ఖాళీలను భర్తీచేయలేదని ఆరోపించారు. జాతీయ భిన్నదృక్కోణాల పేదరిక సూచీని బట్టిచూస్తే 2023లో యుపి గణనీయంగా ప్రగతినిసాధించిందని, 24.85 శాతంనుంచి 14.96శాతానికి తగ్గిందని అన్నారు. దీన్నిబట్టిచూస్తే ఐదేళ్లలోనే 9.89శాతం పేదరికం తగ్గినట్లు తెలుస్తోందన్నారు.

## బ్రిజ్‌భూషణ్‌కు 'నిర్భయ' లాయర్



న్యూఢిల్లీ, జులై 19: మహిళా క్రీడాకారిణులను లైంగికంగా వేధించినట్లు ఆరో పణలు ఎదుర్కొంటున్న జాతీయ రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తరపున న్యాయవాది రాజీవ్ మోహన్ వాదనలు వినిపించారు. ఆయన 2012లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హోదాలో నిర్భయ కేసులో ఢిల్లీ పోలీసుల తరఫున వాదనలు వినిపించారు. నిర్భయ గ్యాంగ్‌రేప్ కేసులో నలుగురు నింది తులకు 2020లో ఉరిశిక్ష అమలైంది. ఈ కేసు దేశ స్థాయిలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసు తర్వాతే దేశంలో మహిళలపై నేరాల విషయంలో కఠిన చట్టాలను అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రెజ్లర్ల కేసుపై నిర్భయ తల్లి జూన్‌లో స్పందిస్తూ ఈ వ్యవహారంలో దర్యాప్తు సరిగ్గా జరకపోతే దేశ న్యాయవ్యవస్థకు ఓ మరకలా మిగిలిపోతుందని పేర్కొంది. మోహన్ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఎదుట హాజరై వాదనలు వినిపించారు. బ్రిజ్‌భూషణ్‌కు న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై రేపు వాదనలు విననుంది.




## వుహాన్ ల్యాబ్‌కు అమెరికా నిధులు కట్!

చైనా, జులై 19: కరోనా వైరస్ లీక్‌కు కారణమై ప్రపంచాన్ని వణికించిందన్న ఆరోపణలెదుర్కొంటున్న చైనాలోని వుహాన్ ఇన్‌స్టిట్యూట్‌కు అమెరికా నిధులను నిలిపివేసింది. ఈ మేరకు బైడెన్ కార్యవర్గం నిర్ణయం తీసుకొంది. ల్యాబ్‌లో భద్రతా చర్యలకు సంబంధించి తాము కోరిన పత్రాలు సమర్పించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ నోటీపై చేసింది. ఈ విషయాన్ని వుహాన్ ల్యాబ్‌కు కూడా తెలియచేసింది. నిధులను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. వుహాన్ ల్యాబ్ ఫెడరల్ నిబంధనలు పాటించకపోవడంతో గతేడాది సెప్టెంబర్‌లోనే సమీక్ష మొదలుపెట్టినట్లు హెచ్‌హెచ్‌ఎస్ విభాగం పేర్కొంది. వాస్తవానికి కొవిడ్ వ్యాప్తి మొదలైన 2020 తొలి నాళ్ల నుంచే ఈ ల్యాబ్‌కు అమెరికా నుంచి నిధులు ఆగిపోయాయి. దాదాపు 70 లక్షల మంది మరణాలకు కారణమైన కొవిడ్‌వ్యాప్తి దర్యాప్తుపై ల్యాబ్ సహకరించకపోవడం అమెరికా-చైనా మధ్య వివాదానికి కారణమైంది. అమెరికాలోని ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్రిస్టఫర్ వ్రే వంటి సీనియర్ అధికారులు ఈ వైరస్ చైనాలోని ల్యాబ్ నుంచి లీకై ఉంటుందనే అనుమానాలు వ్యక్తం చేశారు. 2014లో గబ్బిలాల నుంచి వ్యాపించే కరోనా వైరస్‌ల నుంచి ఎదురయ్యే ముప్పులపై అధ్యయనం చేసేందుకు అమెరికాలోని ఎన్‌ఐహెచ్ నుంచి ఎకో హెల్త్ అలయన్స్ అనే సంస్థకు నిధులు మంజూరయ్యాయి. వీటిలో కొంత మొత్తం ఈ పరిశోధనలకు వెచ్చించేందుకు వుహాన్ ల్యాబ్‌కు మళ్లించారు. దీనిపై హెచ్‌హెచ్‌ఎస్ ఆఫీస్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ దర్యాప్తు నిర్వహించారు. అమెరికాలో గెయిన్ ఆఫ్ ఫంక్షన్స్ ప్రయోగాలను నిషేధించాక, యుఎస్ ఎన్‌ఐహెచ్ నుంచి వుహాన్ ల్యాబ్‌కు ఐదేళ్లలో 6 లక్షల డాలర్లు వెళ్లాయని శ్వేతసౌధం వైద్య సలహాదారు ఆంటోనీ ఫౌచీ గతంలో అంగీకరించారు. అవి 'గెయిన్ ఆఫ్ ఫంక్షన్స్' ప్రయోగాలకు ఇవ్వలేదని తెలిపారు. కానీ చైనా ఇలాంటి ప్రయోగాలు చేయలేదని కచ్చితంగా చెప్పలేనని అప్పట్లో ఆయన పేర్కొన్నారు.

## పదేళ్ల బాలికను హింసించిన పైలట్ ఆగ్రహంతో దాడి చేసిన అమ్మాయి బంధువులు

న్యూఢిల్లీ, జులై 19: పదేళ్ల బాలికను ఇంట్లో పనికి పెట్టుకున్న ఓ మహిళా పైలట్, ఆమె భర్త ఆ చిన్నారిపై అమానవీయంగా ప్రవర్తించారు. బాలిక అని చూడకుండా ఆమెను తీవ్రంగా హింసించారు. ఈ విషయం తెలుసుకున్న చిన్నారి బంధువులు, స్థానికులు తీవ్ర ఆగ్రహానికి గురై పైలట్, ఆమె భర్తపై మూకదాడికి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఢిల్లీలోని ద్వారక ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివసిస్తున్న ఒక మహిళ ఓ విమానయాన సంస్థలో పైలట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె భర్త కూడా ఎయిర్‌లైన్స్ ఉద్యోగే. వీరు రెండు నెలల కిందట ఓ 10 ఏళ్ల బాలికను ఇంట్లో పనికి కుదుర్చుకున్నారు. అయితే బాలికను చూసేందుకు వచ్చిన ఆమె బంధువు ఒకరు చిన్నారి శరీరంపై గాయాలను గుర్తించారు. పైలట్, ఆమె భర్త చిన్నారిని హింసిస్తున్నట్లు తెలుసుకున్న బాలిక బంధువు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వచ్చేలోగా ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, బాలిక బంధువులు మహిళా పైలట్ ఇంటి ముందుకు వచ్చి ఆ దంపతులతో గొడవపడ్డారు. వీధిలోకి లాగి వారిపై మూకదాడికి దిగారు. యూనిఫామ్‌లో ఉన్న మహిళా పైలట్‌ను కొందరు మహిళలు జుట్టు పట్టి లాగి కొడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అడ్డువచ్చిన పైలట్ భర్తపైనా దాడి చేశారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మూకను అడ్డుకున్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-34

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై19:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 34 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,955 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,587మంది కోలుకోగా 1453 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,009కి చేరగా,80,21,370మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,066కి చేరింది.అందులో68,34,077మంది కోలుకున్నారు. 71,945మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 40,88,669కి చేరింది. అందులో 40,48,297మంది కోలుకున్నారు. 40,357మంది మరణించారు.

## 100కు పైగా చలానాలు చెల్లించని వాహనాలు 20 వేలు

న్యూఢిల్లీ, జులై 19: మెట్రోపాలిటన్ నగరాల్లో ట్రాఫిక్ గురించి చెప్పనక్కర్లేదు. వివిధ సందర్భాల్లో ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారిపై విధించే చలాన్లు ఎక్కువే. దేశ రాజధాని ఢిల్లీలో 100కు పైగా చలానాలు చెల్లించని వాహనాలు 20వేలు ఉన్నాయి. వాహనదారులు చలానా చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ వాహనాలు నడిపేవారి వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ట్రాఫిక్ పోలీసులు ఢిల్లీ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేశ రాజధాని ఢిల్లీలో 100కు పైగా చలానాలు చెల్లించని వాహనాలు 20 వేలు ఉన్నాయి. దీంతోపాటు 20కు పైగా చలానాలు చెల్లించని వాహనాలు 1.65 లక్షలవాహనాలు 20వేలు ఉన్నాయి. వీటిలో ఎక్కువ వాహనాలు ఇతర రాష్ట్రాల్లో రిజిస్టర్ అయినవి కావడం గమనార్హం.ఈ ఏడాది జూన్ 30 వరకు ఢిల్లీలో 6.3 లక్షల ట్రాఫిక్ అతిక్రమణ కేసులు నమోదయ్యాయి.

## జమ్మూకాశ్మీర్‌లో ఇల్లు కూలి ఐదుగురు, కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి

జమ్మూ, జులై19: జమ్మూకాశ్మీర్‌లోని కథువా జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలి ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు మృతి చెందారు. మరో చోట కొండచరియలు విరిగిపడటంతో ముగ్గురు మృత్యువాతపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్ ఖయ్యూం, ముస్తాక్ అహ్మద్‌లు బాని ప్రాంతంలో నివసిస్తున్నారు. వీరు కుటుంబ సభ్యులతో కలిసి రెండు వేర్వేరు ఇళ్లలో ఉండగా భారీవర్షాలకు అవి ఒక్కసారిగా కూలిపోయి అయిదుగురు చనిపోయారు. వారి మృతదేహాలు శిథిలాల కింద చిక్కుకుపోయాయి. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఘటనాస్థలంలో సహాయక చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి దాకా మూడు మృతదేహాలను వెలికితీశారు. మరో ఇద్దరి మృతదేహాలను బయటకు తీసేందుకు కృషి చేస్తున్నారు. మరో చోట కొండచరియలు విరిగి పడటంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఓ బాలుడు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని చాలా ప్రాంతాలు ప్రభావితమయ్యాయి. కథువా జిల్లాలోని చద్వాల్ వంతెన దెబ్బతినడంతో జమ్మూ, పఠాన్‌కోట్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. పలుచోట్ల బ్రిడ్జిలు, కల్వర్టులు, రోడ్లు దెబ్బతిన్నాయి. జమ్మూకు సమీపంలోని కత్రా వైష్ణోదేవి ఆలయ తీర్థయాత్రకు బేస్‌క్యాంప్‌గా ఉంది. ఇక్కడ గత 24 గంటల్లోనే 315 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దాంతో వరదలు తీవ్రరూపం దాల్చాయి.


## తొలిసారిగా ఉద్ధవ్‌థాకరే, అజిత్‌పవార్‌ల భేటీ



ముంబయి, జులై 19: శివసేన యుబిటి నేత ఉద్ధవ్ థాకరే మాజీ మిత్రుడు ప్రస్తుత మహారాష్ట్ర డిప్యూమటిసిఎం అజిత్ పవార్‌ను మొట్టమొదటిసారి కలుసుకున్నారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంలో చేరిన తర్వాత ఉద్ధవ్ అజిత్‌ను కలవడం ఇదే మొదటిసారి. థాకరే రాష్ట్ర శాసనమండలిసభ్యుడు కావడం సభా కార్యక్రమాలకు హాజరవుతుండటం వంటివి కొనసాగుతున్నాయి. మాజీ సిఎం కూడా బెంగళూరులో జరిగిన విపక్ష పార్టీల సమావేశంలో పాల్గొన్నారు. అజిత్‌పవార్‌ను కలిసి అభినందనలు తెలిపానని ఉద్ధవ్ ఈసందర్భంగా పేర్కొన్నారు. 2019నుంచి ఆయనతో కలిసి పనిచేసానని, ఆయన పనితీరు, శైలి, పాలన పరంగా పూర్తి అనుభవం ఉందని థాకరే అన్నారు. ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వంలోకూడా అజిత్‌పవార్ డిప్యూటి సిఎంగా పనిచేసారు. మహావికాస్ ఆగాఢి ప్రభుత్వం కుప్పకూలేంతవరకూ కూడా ఆయనే డిప్యూటిసిఎంగా పనిచేసారు. అజిత్‌పవార్ ఆర్థిక మంత్రిగాకూడా వ్యవహరిస్తున్నందున రాష్ట్ర ప్రజలకు ఇతోధిక సాయం అందించాలని కోరారు. ట్రెజరీ తాళాలు అజిత్ పవార్‌వద్దనే ఉన్నందున రాష్ట్రప్రజలకు ఇతోధిక మేలు జరుగుతుందని భావిస్తున్నట్లు పవార్‌ను కలిసిన తర్వాత ఉద్ధవ్ పేర్కొన్నారు.

# అది మన రాకెట్ శకలమేనా?

**శ్రీహరికోట (తడ), జూలై 19 ప్రభాతవార్త:** సాధారణంగా రాకెట్ ప్రయోగాలు సముద్ర తీరంలోనే జరుగుతుంటాయి. వీటిలో దశల వారీగా విడిపోయే బూస్టర్లు, పరికరాలు సముద్రంలో పడిపోవడం సహజం. అయితే ప్రస్తుతం ఆస్ట్రేలియా తీరంలో కొట్టుకొచ్చిన ఒక వస్తువు రాకెట్ శకలమేనా అంటూ గత మూడురోజులుగా సామాజిక మాధ్యమాలలో చర్చ జరుగుతోంది. విశ్వవ్యాప్త ప్రచారం జరిగిన మన చంద్రయాన్-3ని మోసుకెళ్లిన ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌కు సంబంధించిన శకలమై ఉండవచ్చని కొందరు భావిస్తున్నారు. అయితే ఆ శకలం సిలిండర్ ఆకారంలో ఉండటంతో అది రాకెట్ శకలం కాకపోవచ్చని కూడా చెప్పున్న వారూ లేకపోలేదు. ఆస్ట్రేలియా మీడియా వారైతే ఆ శకలం వద్దకు వెళ్లి కథనాలు జోడించారు. మన భారతదేశానికి సంబంధించి ఇటీవల వివిధ రకాల రాకెట్లను ప్రయోగించారు. వాటిలో కొన్ని ఆస్ట్రేలియా గగనతలంగుండానే అంతరిక్షంలోకి వెళ్లాయి. అందుకనే మన ఇస్రో రాకెట్‌కు సంబంధించిన శకలాలై ఉండవచ్చని ఆస్ట్రేలియా దేశం వారంటున్నారు. సముద్రంలో ఇటువంటి శకలాలు పడటం, వాటిలో కొన్ని కొట్టుకొచ్చి తీరప్రాంతానికి చేరడం సహజంగా జరిగేదే అని, ప్రస్తుతం దీని మీద ఇంత శోధనఎందుకని అంటున్న వారు లేకపోలేదు. అంతరిక్ష వాహకనౌకల్లో బూస్టర్లు, దశలు ఉంటాయని, వాటి ప్రయాణం ముగిసి ప్రజ్వలన ఆగిన తర్వాత అవి రాకెట్ నుంచి విడిపోయి సముద్రంలో పడటం తరచూ జరిగేదేనని అంటున్నారు. అయితే ఇందుకు సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికీ అధికారికంగా ప్రకటించలేదు. బుధవారం ఇస్రో అధికారులు దీనిమీద ఒక ప్రకటన చేశారని, అవి రాకెట్ శకలాలు అయినా వాటిని పరిశీలించకుండా తామేమీ మాట్లాడలేమని ఇస్రోవర్గాలు వెల్లడించినట్లుగాకొన్నిప్రసారమాధ్యమాలలో పేర్కొంటున్నారు.


ఆస్ట్రేలియా తీరంలో కొట్టుకొచ్చిన అంతుచిక్కని వస్తువు


ఇంటర్‌బోర్డు వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## అధ్యాపక పోస్టుల భర్తీకి విద్యార్థుల ధర్నా

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇంటర్‌బోర్డు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.బోర్డు కార్యాలయ మెట్లపైన,రోడ్డుపైన బైఠాయించిన విద్యార్థులు పలు నినాదాలు చేసారు.పలు జూనియర్ కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందన్నారు.దీని వలన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.విద్యార్థుల ఆందోళన గమనించిన పోలీసులు వారిని అక్కడ నుంచి వెళ్ళిపోవాలని కోరారు.ఈ సందర్భంలో విద్యార్థులకు,పోలీసుల నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది. తోపులాట జరిగింది.పోలీసులు విద్యార్థులను కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చి వెళ్ళిపోవాలని కోరారు.విద్యార్థులు ఆందోళనను కొనసాగించారు.ఈ నేపథ్యంలో విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీప పోలీసు స్టేషన్‌కు తరలించారు.ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేసారు.తమ సమస్యలను పరిష్కరించకుంటే సీఎం జగన్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు.ఇక శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఖండించింది.హక్కుల కోసం డిమాండ్ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు ఈ తరహా దౌర్జన్యం చేయడం సరికాదని విద్యార్థి నాయకులు వ్యాఖ్యానించారు.

## 24 నుంచి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్: నాగరాణి


చదలవాడ నాగరాణి

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఆగస్టు 3వ తేది వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయన్నారు.ఈ నెల 25వ తేది నుంచి ఆగస్టు 4 వరకు ధ్రువపత్రాలు పరిశీలన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కోర్సులు, కళాశాలల ఎంపిక ఆప్షన్లు నమోదుకు ఆగస్టు 3 నుంచి 8వ వరకు అవకాశం కల్పించామన్నారు.ఆప్షన్లు మార్పు ఆగస్టు9న చేసుకోవచ్చునన్నారు.12న సీట్లును ఖరారు చేస్తామన్నారు.సీట్లు పొందిన వారు ఆగస్టు 13-14 తేదీల్లో చేరాలని పేర్కొన్నారు.ఆగస్టు 16 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని వివరించారు. ఇంజినీరింగ్ కళాశాలలకు గరిష్టంగా రూ.లక్ష, కనిష్టంగా రూ. 42వేలు ఫీజు నిర్ణయించినట్లు సమాచారం.ఈ ఏడాది నుంచి మూడేళ్ళపాటు ఈ ఫీజులు అమలులో ఉంటాయి.గత మూడేళ్ళకు గరిష్టంగా రూ.70వేలు, కనిష్టంగా రూ.35వేలు ఫీజు నిర్ణయించారు.అయితే ధరల పెరుగుదల,ఇతరత్రా అంశాలను పరిగణనలోకి తీసుకుని ఉన్న విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమీషన్ ఫీజులను నిర్ణయించినట్లు తెలిసింది,రూ.లక్ష ఫీజు ఉన్న కళాశాలలు 10లోపు ఉన్నాయి,అత్యధిక కళాశాలలకు ఫీజు రూ.42వేలు ఉన్నట్లు సమాచారం. ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించి పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సెటలో సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చు.

# సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్

## బస్సు యాత్ర ముగింపు సభలో తెలుగుదేశం నాయకులు

**తాడేపల్లిగూడెం,జూలై19,ప్రభాతవార్త:** సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం పార్టీ అని వారు పేర్కొన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో జోన్-2 లో టిడిపి చేపట్టిన బస్సు యాత్ర ముగింపు సభ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. ఈ సభకు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వలవల బాబ్జి అధ్యక్షత వహించారు. బాబ్జి మాట్లాడుతూ సంక్షేమానికి టిడిపి పెద్దపీట వేసిందని, ఎన్టీఆర్ సంక్షేమ పథకాలకు స్ఫూర్తి అన్నారు. వైకాపా ప్రభుత్వం పది మందికి ఇచ్చి అందరికీ ఇస్తున్నట్లుగా చెప్పుకుంటుందని విమర్శించారు. లిక్కర్ డబ్బు తాడేపల్లి ఖజానాకు వెళుతోందని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో కూల్చడం..కక్ష సాధింపు...తప్ప అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. దళిత డ్రైవర్‌ను చంపి ఇంటికి పార్శిల్ చేసిన నాయకుడికి ఒక ఎమ్మెల్యే పాలాభిషేకం చేయడం దారుణమని ఖండించారు. దళితుల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి 29 పథకాలను రద్దు చేసిన చరిత్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిదని బాబ్జి విమర్శించారు. శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రం రూ.10 లక్షల కోట్లు అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నామన్నారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు ముఖ్య మంత్రి కావడం చారిత్రాత్మక అవసరమని పేర్కొన్నారు.


మినీ మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ ప్రచార పత్రాలను విడుదల చేస్తున్న టిడిపి నాయకులు

ముఖ్యమంత్రిగానే తిరిగి సభలో అడుగు పెడతానని చంద్రబాబు చేసిన శపథం నెరవేర్చే బాధ్యత కార్యకర్తలపై ఉందని అమలా పురం మాజీ ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. జనం భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అయితే పార్టీ భవిష్యత్తుకు ప్రజలు, కార్యకర్తలే గ్యారంటీ అని మాజీ ఎం.పి. మాగంటి బాబు అన్నారు. జగన్ పాలనలో జనం బ్రతుకులకు గ్యారంటీ లేకుండా అయిపోయిందని గోపాలపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకట్రాజు విమర్శించారు. రాజమండ్రి మహానాడులో చంద్రబాబు ట్రయల్‌గా సూపర్ సిక్స్ వదిలారని, పూర్తి మ్యానిఫెస్టో వస్తే వైకాపా అడ్రస్ గల్లంతు ఖాయమని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించి దుర్వినియోగం చేస్తున్నారని టిడిపి నాయకులు పసల అచ్యుతం ఆరోపించారు. ఏ దళితులైతే నాడు జగన్ ను గద్దెనెక్కించారో వారే రేపు గద్దె దింపుతారని మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ అన్నారు. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ భారతదేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. 1983 లోనే నందమూరి తారక రామారావు కూడు,గూడు,గుడ్డ నినాదంతో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో పార్టీకి బలం, బలహీనతలు ఉన్నాయని, బలహీ నతలను పక్కన పెట్టి సమిష్టిగా పని చేయాలని కోరారు. సంక్షేమం ఇచ్చింది. ఇచ్చేది టిడిపియే అన్నారు. తెలుగుదేశం పార్టీ జోన్-2 ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ అవినీతి మంత్రిని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చూసి పొరుగు రాష్ట్రాల వాళ్లు నవ్వుకుంటున్నారన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఆక్వా సాగుకు రూపాయిన్నర కే యూనిట్ కరెంటు ఇస్తామని ప్రకటించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని నాశనం చేసారని విమర్శించారు. ప్రతీ పనికి లంచం అని ఆరోపించారు. ప్రతీ దానికి ఫోన్ పే ఉండగా, బ్రాంది షాపులో ఫోన్ పే ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీతోనే సంక్షేమం పుట్టిందన్నారు. మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు.

ఇంకా ఈ సభలో ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజ నేయులు, మాజీ ఎమ్మె ల్సీ అంగర రామ్మోహన్, నరసాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు పరిమి రవికుమార్ లు ప్రసంగించారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి బడేటి చంటి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, తెలుగు మహిళా నాయకురాలు దాసరి కృష్ణవేణి, పెదతాడేపల్లి గ్రామ సర్పంచ్ పోతుల అన్నవరం, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు, గంధం సతీష్, వాడపల్లి సుబ్బరాజు, పట్నాల రాంపండు, పద్మనాభుని మురళీమోహన్, ముత్యాల సత్యనారాయణ, ఇంకా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభకు వచ్చిన నాయకులకు మాజీ ఎం.పి. మాగంటి బాబు ఎన్టీఆర్ కాంస్య ప్రతిమలను అందజేసారు.

## రైతు పక్షపాతి సిఎం జగన్: మంత్రి ఆదిమూలపు సురేష్



**యర్రగొండపాలెం, జూలై 19, ప్రభాతవార్త:** రైతులను మిస్మరించే ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని, గతంలో 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా అనుభం ఉన్న పెద్దమనిషి వ్యవసాయం దండగని, రైతులను చిన్న చూపుచూసిన ఆయనను అడ్రస్ లేకుండా చేశారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ ఆవరణంలో రూ.66.19లక్షల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వై.ఎస్.ఆర్.ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను మంత్రి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 2014 జరిగిన ఎన్నిక ముందు రైతుల రుణాలను మాఫీ చేస్తామని టీడీపీ వాగ్దానం చేసిందని అధికారంలోకి వచ్చిన ఆ పార్టి అధినేత చంద్రబాబునాయుడు అనేక ఆంక్షలు పెట్టి రైతులను మోసం చేశాడని ఆయన విమర్శించారు. 2019 ఎన్నికల్లో రైతులు ఆయనకు తగిన బుద్ధి చెప్పారని టీడీపీని అడ్రస్ లేకుండా చేశారన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అన్ని వసతులు సమకూర్చి రైతు పక్షపాతిగా నిలిచారని వ్యవసా యాన్ని పండుగ చేసుకునే విదంగా ఆయన తీర్చిదిద్దారని మంత్రి సురేష్ అన్నారు. రైతులకు అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నా ఉద్దేశ్యంతో గ్రామాలల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులలో వస్తున్న కల్తీలను వెంటనే తెలుసుకో నుటకు నియోజకవర్గానికి ఒకటి ప్రకారం టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారని రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ55కోట్లతో 50ప్రయోగశాలలను నిర్మిం చుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజల ఆశాజ్యోతి వెలిగొండ ప్రాజెక్టు అనుకున్న సమాయానికి పూర్తవుతుందని ఆ ప్రాజెక్టునుంచి కృష్ణమ్మ ఏరులైపారి రైతుల కష్టాలను తీర్చు తుందని ఆయన అన్నారు. అనంతరం రైతు భరో సా కేంద్రం, సచివాలయన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన మాజీ సిఎం చంద్రబాబు: డిప్యూటీ సిఎం నారాయణ స్వామి

**వెంకటగిరి, జులై 19, ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరి వస్తున్న సందర్భంగా వెంకటగిరిలోని నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన కార్యకర్తలు, నాయకుల సమావేశంలో డిప్యూటీ సీఎం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. చంద్రబాబునాయుడు దళితుల ద్రోహి అని విమర్శించారు. ప్యాకేజీస్టార్ పవన్ కళ్యాణ్ చేత జగన్మోహన్‌రెడ్డిని విమర్శలు చేయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు పవన్‌కళ్యాణ్‌ను ఛీ కొడుతున్నట్లు విమర్శించారు. వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉంటే ఆయన వీరిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. పవన్‌కళ్యాణ్ బీజేపీ, టీడీపీ పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని, అందరూ ఏకమైనా జగన్‌ను ఏమీ చేయలేరన్నారు. 2024 సంవత్సరంలో మరలా జగన్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. పార్టీకి క్రమశిక్షణ కలిగిన నాయకుడు రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం జనార్ధన్‌రెడ్డి అవతార పురుషులని తెలిపారు. రామ్‌కుమార్‌రెడ్డి తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన వారుగా గుర్తింపు పొందాలని తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరికి వస్తున్న సందర్భంగా అందరికీ మేలు చేస్తాడని తెలిపారు. 2024 సంవత్సరంలో జగరబోవు ఎన్నికల్లో వైసీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చేయగలిగింది రామ్‌కుమార్‌రెడ్డి చెబుతారని, ముక్కుసూటి మనస్తత్వం కలిగిన వ్యక్తి అని తెలిపారు. నన్ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో పెట్టి గెలిపించారని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సంజీవయ్య ఆదిమూలము, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్, ఎంపీపీ తనూజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

# ప్రతీకార హత్య కేసుల్లో 14 మందికి యావజ్జీవం

### ఒక్కొక్కరికి రూ.1.20లక్షలు జరిమానా

### శిక్షపడేలా కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించిన ఎస్పీ

**ప్రొద్దుటూరు క్రైం, జులై 19, ప్రభాతవార్త:** తాళ్ల ప్రొద్దుటూరు పోలీసు స్టేషన్ పరిధిలోని టి.కోడూరు గ్రామంలో 2012 మే 9న జరిగిన హత్య కేసులో అలాగే 2013 డిసెంబరు 22న జరిగిన ప్రతీకార హత్య కేసులో ముద్దాయిలైన మొత్తం 14 మందికి యావజ్జీవ కారాగార శిక్ష, ఒక్కొకక్కరికి రూ.1.20లక్షలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు 2వ ఏడీజే కోర్టు జడ్జీ జి.ఎస్.రమేష్ బుధవారం తీర్పు ఇచ్చారు. 2012లో తాళ్ల ప్రొద్దుటూరు పోలీసు స్టేషన్ పరిధిలోని టి.కోడూరు గ్రామంలో పిక్కిలి చిన్న వెంకటేష్(56), ఇతని అన్న పెద్ద వెంకటేష్‌కు సంబంధించిన ఏడుగురు ముద్దాయిలు పిక్కిలి పెద్ద శ్రీరాములు, పిక్కిలి చంద్రశేఖర్, పిక్కిలి చిన్న శివరాముడు, పిక్కిలి లక్ష్మిప్రసాద్, పిక్కిలి వెంకట శ్రీనాథ్, బెస్త గురుమూర్తి, చిన్న వెంకట కొండప్పలు మే 9 దుయం ఘర్షణ పడి మాటా మాటా పెరగింది. మనసులో పెట్టుకున్న ముద్దాయిలు అదే రోజు రాత్రి పెద్ద వెంకటేష్ ఇంటి వద్దకు వచ్చి వేట కొడవళ్లు, కట్టెలు, రాళ్లతో దాడి చేసి పిక్కిలి మహా చంద్రయ్య(28)ని హత మార్చారు. హత్యపై హతుడి చిన్నాన్న పిక్కిలి చిన్న వెంకటేష్ తాళ్ల ప్రొద్దుటూరు పీఎస్‌లో కేసు నమోదు చేశారు. మరో ప్రతీకార హత్య కేసులో టి.కోడూరు గ్రామంలో అదే గ్రామానికి చెందిన పిక్కిలి నాగార్జున, పిక్కిలి రవి, పిక్కిలి చంద్ర, లక్ష్మయ్య, పిక్కిలి రామాంజనేయులు, రామ్ మోహన్, పెద్ద వెంకటేష్‌లు గతంలో జరిగిన హత్య కేసులో మూడో ముద్దాయిగా ఉన్న చౌడరాముడు అలియాస్ బెస్త రాముడు(28)పై కత్తులు, ఈటెలు, కట్టెలతో దాడి చేసి హత మార్చారు. హత్యకు సంబంధించి హతుడి సమీప బంధువు సుబ్బరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేసి సరైన సమయంలో సాక్షులను కోర్టు ముందు హాజరు పరచడంలో కృషి చేసిన అప్పటి కొండాపురం సీఐలు శ్రీనివాసులు, మూర్తి, ఎస్సైలు మోహన్, రవికుమార్, కోర్టు కానిస్టేబుల్ నరసింహులుతో పాటు కేసులను ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంప్రసాద్‌రెడ్డిలను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.



# ఒంగోలులో దారుణం

## మూత్రం పోస్తూ యువకుడిపై దాడి

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన అమానవీయ ఘటన


### ఆరుగురిని అరెస్టుచేసిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన ఎస్పీ, డీఎస్పీలు

**ఒంగోలు క్రైం, ప్రభాతవార్త:** ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన ఘటన మరువకముందే ప్రకాశం జిల్లా ఒంగోలులో సైతం అదే రీతిలో మూత్రం పోస్తూ ఓ గిరిజన యువకుడిపై పలువురు దాడికి పాల్పడిన అమానవీయ సంఘటన చోటు చేసుకోవడం సంచలనానికి దారితీసింది. మూట నవీన్ అనే గిరిజన బాధితుడు మన్నే రామాంజనేయులు అను ఇద్దరు వరుస దొంగతనాలు చేసే పాత నేరస్తులు రాష్ట్ర వ్యాప్తంగా వీరిపై దాదాపు 50కి పైగా దొంగతనాలు కేసులు నమోదై ఉన్నాయి. వీరు కొంత కాలం జైలు జీవితం కూడా గడిపారు. ఈ ఇరువురి మధ్య ఇటీవల కాలంలో తీవ్ర విభేధాలు తలెత్తాయి. ఈ సందర్భంలో మోటా నవీన్‌ను రామాంజనేయులు మద్యం తాగుదామంటూ పిలిచి ఒంగోలు శివారులోని కిమ్స్ ఆసుపత్రి వెనుక వైపు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళాడు. మద్యం తాగిన తర్వాత రామాంజనేయులుతో పాటు వచ్చిన మరో 9 మంది యువకులు నవీన్ మీద విచక్షణారహితంగా దాడి చేసి రక్తం వచ్చేలా కొట్టారు. తనను వదిలేయాలంటూ బాధితుడు కాళ్ళ వేలపడినా వారు వినిపించుకోలేదు. అంతటితో వారి పైశాచికత్వంఆగలేదు. బాధితుడి నోట్లోమూత్రం పోసి తాగాలంటూ చితకబాదారు.అంతటితో ఆగకమూత్రం పోస్తున్న వారు తమ మర్మాంగాలను నోట్లో పెట్టుకోవాలంటూ చిత్రహింసలకు గురిచేశారు. ఈ దారుణ సంఘటన వారే సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. నెల రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన ప్రస్తుతం వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. బాధితుడు నవీన్ ఫిర్యాదు మేరకు ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు.

**ఘటనపై ఆరుగురు అరెస్టు: ఎస్పీ:** ఒంగోలులో జరిగిన అమానవీయ ఘటనపై ఆరు మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ మల్లికాగర్గ్, డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి తెలిపారు. బుధవారం ఒంగోలులోని జరిగిన విలేకర్ల సమావేశంలోవారు మాట్లాడుతూ గత నెల 19న ఘటన జరుగగ అదేరోజు ఒంగోలులో తాలూకా పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. ఈ ఘటనలో నవీన్, రామాంజనేయులుపై పలు కేసులు ఉన్నాయన్నారు. నవీన్ పలుమార్లు పోలీసులకు పట్టుబడి జైలుశిక్ష అనుభవించాడని, రామాంజనేయులు కొన్నేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని అన్నారు. మూట నవీన్‌పై దాడిలో రామాంజనేయులుతో పాటు ఒంగోలులోని ఇస్లాంపేట గోపాల్ నగర్, బాపట్ల జిల్లా వేటపాలెంకి చెందిన మొత్తం 9మంది యువకులు ఉన్నారని తెలిపారు. అందరూ మద్యం తాగిన క్రమంలో రామాంజనేయులు పాత వివాదాన్ని తోడటంతో మాట మాట పెరిగి అక్కడున్న తొమ్మిది మంది కలిసి నవీన్‌పై మూకుమ్మడి దాడి చేశారని రక్తం వచ్చేలా కొట్టారని వివరించారు. అంతే కాకుండా నోట్లో మూత్రం పోస్తూ తాగాలని బలవంతం చేస్తూ దాడి చేశారన్నారు. ఇందులో కొందరు తమ మర్మాంగాన్ని అతని నోట్లోకి చెప్పించే ప్రయత్నం చేశారని, మరికొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారని వివరించారు.

**నేరానికి గల కారణాలు:** నిందితులు మన్నం రామాంజి, నవీన్‌లు కలిసి పలు దొంగతనాలు, చోరీల కేసుల్లో జైలుకు కూడా వెళ్లారు. తరువాత దొంగతనాలు, ఆస్తుల సమాచారంపై ఇద్దరికి విభేధాలు వచ్చాయి. మోటా నవీన్‌పై ఒంగోలు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసునమోదు కాగా రిమాండ్‌కు కూడా పంపబడ్డాడు. మైనర్ బాలిక సోదరుని(మైనర్) స్నేహితుడైన అభిలాష్ ఆ బాలిక మోటా నవీన్‌ను కూడా ప్రేమిస్తుందని అతనిపై పగ పెంచుకున్నాడు. దీంతో రామాంజి, అభిలాష్ వాళ్ళ స్నేహితులతో కలిసి బాధితుడు నవీన్‌పై ప్రతికారం తీర్చుకోవాలని పథకం పన్ని దాడి చేశారని ఎస్పీ తెలియజేశారు. ఈ విలేకర్ల సమావేశంలో డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, పోలీసు అధికారులు ఉన్నారు.



# అక్రమాలను ప్రశ్నిస్తే వ్యక్తిత్వహననం చేస్తారా?

## వైఎస్ఆర్‌సిపి పేటిఎం బ్యాచ్ అకృత్యాలు ఆపాలని టిడిపి మహిళల ఆందోళన


జగ్గయ్యపేట పట్టణంలోని వినాయకుని గుడి ఎదుట నిరసన వ్యక్తంచేస్తున్న తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం సభ్యులు.

**జగ్గయ్యపేట, జూలై 19, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నిస్తే వ్యక్తిత్వాలను హననం చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా పేటిఎం బ్యాచ్ దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం నాయకులు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఆందోళన చేపట్టారు. బుధవారం సాయంత్రం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బంగారం కొట్ల కూడలిలోని వినాయకుని గుడి వద్ద మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు, కౌన్సిలర్, బిసి మహిళా విభాగ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, మాజీ జెడ్‌పిటిసి అమ్మనబోయిన రాణి, నాయని రజిని, గోనెల పద్మ, తేలపుట్ల మణెమ్మ, వేముల వజ్రం, మేళ్ళచెరువు సువార్త, పతాని దానమ్మ, అమ్మనబోయిన జ్యోతి తదితర మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తంచేశారు.

నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్ మీడియాలో వైసిపి పేటిఎం బ్చ్ తప్పుడు ప్రచారాలు చేయటం నీచమైన పద్ధతని ఆవేదన వ్యక్తంచేశారు. అనితపై అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ అసాంఘిక శక్తుల్లా ప్రవర్తిస్తున్న పేటిఎం బ్యాచ్‌కి ప్రజల చేతుల్లో చెప్పుదెబ్బలు తప్పవని హెచ్చరించారు.

# ఉమ్మడి పౌరస్మృతి అంశంపై స్పష్టత లేదు

## ముస్లిం సోదరులు ఆందోళన చెందనవసరం లేదు: సీఎం జగన్

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీనవర్గాల,మైనార్టీల సంక్షేమానికి,వారి మనోభావాలను గౌరవించేందుకు ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఉమ్మడి పౌరస్మృతి అంశంపై ఎటువంటి స్పష్టత లేని పరిస్థితుల్లో ముస్లిం సోదరులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు.ముస్లిం ప్రజాప్రతినిధులు, మత పెద్దలతో సీఎం జగన్ తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో సమావేశమయ్యారు.ఉమ్మడి పౌరస్మృతి అంశంపై తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రి జగన్‌కు తెలియజేసారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఉమ్మడి పౌరస్మృతి చట్టంపై అనే అంశంపై ఎటువంటి డ్రాఫ్టింగ్ జరుగలేదన్నారు.ఇప్పటి వరకు ఈ డ్రాఫ్ట్‌పై ఎవ్వరికి ఎటువంటి అవగాహన లేదన్నారు.అందులో ఏ అంశాలు ఉన్నాయో కూడా ఎవ్వరికి తెలియదన్నారు. మీడియాలోను,పలు చోట్ల విపరీతంగా ఈ అంశంపై చర్చ విపరీతంగా నడుస్తోందన్నారు.వాటిని చూసి ముస్లింలు పెద్ద స్థాయిలో తమ మనోభావాలను వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉమ్మడి పౌరస్మృతి చట్టానికి సంబంధించి స్పష్టమైన అవగాహనతోనే వ్యవహరిస్తామన్నారు.మీ మనస్సు నొప్పించేలా ఎప్పుడు ప్రభుత్వం వ్యవహరించదన్నారు.ముస్లిం పెద్దలకు తాను ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నారన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో మీరు ఉంటేగనుక ఏం చేసేవారన్నారు.దానిపై మీరు ఆలోచనల చేసి,తనకు సలహాలు ఇవ్వాలన్నారు. ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకుని వస్తున్నామన్నారు.ఒక రాష్ట్రానికి పాలకుడిగా ముఖ్యమంత్రి స్థాయిలో తాను ఉన్నానన్నారు.ముస్లిం ఆడబిడ్డల హక్కుల రక్షణ విషయంలో ముస్లింలే వ్యతిరేకంగా ఉన్నారంటూ పెద్ద ప్రోపగండా నడుస్తోంది.ఇలాంటి దాన్ని తిప్పి కొట్టాలన్నారు. ఒకే కడుపున పుట్టిన బిడ్డల విషయంలో ఏ తండ్రైనా, ఏ తల్లి అయినా ఎందుకు బేదభావాలు చూపుతారు.మహిళలకు సమాన హక్కుల విషయంలో ఏ మాత్రం రాజీలేదనే విషయాన్ని మన అంతా స్పష్టంగా చేద్దామన్నారు.భారత దేశం చాలా విభిన్నమైనదన్నారు.ఈ దేశంలో అనేక మతాలు,అనేక కులాలు,అనేక వర్గాలు ఉన్నాయన్నారు.ఒకే మతంలో ఉన్న వివిధ కులాలు, వర్గాలకు వివిధ రకాల సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు ఉన్నాయన్నారు.వారివారి మత గ్రంధాలు,విశ్వాసాలు, ఆచరించే సంప్రదాయాలు ఆధారంగా వారికి వారి పర్సనల్ లాబోర్డులున్నాయన్నారు.ఏ నియమైనా,నిబంధన అయినా సాఫీగా తీసుకుని రావాలనుకున్నప్పుడు నేరుగా ప్రభుత్వాలు కాకుండా ఆయా మతాలకు చెందిన సంస్థలు.పర్సనల్ లాబోర్డుల ద్వారానే జరగాలన్నారు.ఎందుకంటే వాటి మీద పూర్తి అవగాహన వారికి ఉంటుందన్నారు.కాబట్టి మినిష్టర్‌ప్రీటేషన్‌కు అవకాశం లేకుండా ఉంటుందన్నారు. కాబట్టి ఒక వేళ మార్పులు అవసరం అనుకుంటే,ఈ విషయంలో సుప్రీంకోర్టు,లా కమీషన్, కేంద్ర ప్రభుత్వం అందరు కలిసి వివిధ మతాలకు చెందిన సంస్థలు,.వారి పర్సనల్ లాబోర్డుతో మమేకం కావాలన్నారు.వారి పర్సనల్ లా బోర్డుల ద్వారా ఒక వేళ మార్పులు అవసరమైతే జరగాలి తప్ప వేరే పద్దతిలో జరిగితే అది ఇంత భిన్నత్వం ఉన్న మన దేశంలో తగదన్నారు.

ఈ సమావేశంలో ముస్లిం ప్రజా ప్రతినిధి,మత పెద్దలు సీఎం జగన్ ఇస్లాం సంప్రదాయ రీతిలో సత్కరించారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానమ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి,మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్,ఎమ్మెల్యేలు అబ్దుల్ హాఫీజ్‌ఖాన్,,నవాబ్‌భాషా,షేక్ ముస్తాఫా,ఎం ఎల్‌సీలు షేక మహమ్మద్ ఇక్బాల్,ఎండీ రుహుల్లా ఇతర ప్రజా ప్రతినిధులు,ముస్లిం మత పెద్దలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



సీఎం జగన్‌ను సత్కరిస్తున్న ముస్లిం ప్రజాప్రతినిధులు,మత పెద్దలు



నిరుపేద కుటుంబాల కూలీలకు రెవరెండ్ డాక్టర్ జయపాల్ ఫిలిప్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేసి వారితో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సామినేని

## నిరుపేద కుటుంబాలను స్వచ్ఛందంగా ఆదుకోవటం స్ఫూర్తిదాయకం

### ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూలై 19, ప్రభాతవార్త :** విదేశాల్లో ఉంటున్నప్పటికి తన స్వగ్రామంలోని పేద కుటుంబాలను ఆదుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వర్తించటం స్ఫూర్తిదాయకమని, రెవరెండ్ డాక్టర్ జయపాల్ ఫిలిప్ ప్రదర్శిస్తున్న మానవత్వం ఆదర్శప్రాయమని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు గ్రామంలో బుధవారం జయపాల్ ఫిలిప్ చేపట్టిన సేవా కార్యక్రమాల్లో ఆత్మీయ అతిథిగా ఉదయభాను పాల్గొన్నారు. జయపాల్ ఫిలిప్ తన పొలంలో వరినాట్లు వేసేందుకు వచ్చిన నిరుపేద కుటుంబాలకు బియ్యంతోపాటు అన్నదానానికి అవసరమయ్యే క్యారేజ్ పంపిణీని ఉదయభాను చేతుల మీదుగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జయపాల్ ఫిలిప్ పలు గ్రామాల పేదలకు అన్నదానం చేయటం, మహిళలకు కుట్టు శిక్షణలను నేర్పించి వారు స్వతంత్రంగా జీవించేందుకు కుట్టుమిషన్లు పంపిణీచేయటం, వారి ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య పరీక్షా, మందుల పంపిణీ శిబిరాలను ఏర్పాటుచేయటం అభినందనీయమని ప్రశంసించారు. తన పొలంలో నాట్లువేసిన కూలీలకు దిగుబడిగా వచ్చిన వడ్లను బియ్యంగా మార్చి తిరిగి వారికి ఉచితంగా పంచటం శ్లాఘనీయమన్నారు. కాగా కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు గూడపాటి శ్రీనివాస్, కుంచపు నారాయణ, బజార్‌సాయి, చిల్లకల్లు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

## జగ్గయ్యపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**జగ్గయ్యపేట, జూలై 19, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. సామినేని విశ్వనాధం మున్సిపల్ పార్కులోని టాయిలెట్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్కుకు వచ్చే వారికి, ప్రయాణీకులకు సౌకర్యం రూ.5 లక్షల ఖర్చుతో పార్కులో టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టామన్నారు. పార్కులో ప్రస్తుతం గ్రీనరీని మెరుగుపరుస్తూ బాలలు ఆడుకునేందుకు చిల్డ్రన్ జోన్‌లో ఓపెన్ జిమ్ మరిన్ని సదుపాయాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. పట్టణాన్ని క్లీన్ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, వట్టెం మనోహర్, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రామయ్య, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు కాశీ కిశోర్, అప్పారావు, కృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలి

**వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**

**పోలవరం ప్రాజెక్టు బకాయిలన్నీ చెల్లించాలి**

**ఎస్సీ, ఎస్టీ తరహాలో బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి**

**రైల్వేజోన్ ఏర్పాటుపై మాట నిలబెట్టుకోవాలి**

**ఢిల్లీ అఖిలపక్ష సమావేశంలో రాష్ట్ర సమస్యల్ని లేవనెత్తిన ఎంపి విజయసాయిరెడ్డి**



**విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నిర్వహణపై బుధవారం ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి వైఎస్సార్సీపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను లేవనెత్తిన అంశాలను వివరించారు. బిసిలకు సంబంధించి వైఎస్సార్‌సిపి మొదట్నుంచీ చాలా స్పష్టమైన విధివిధానాలతో ఉంది. ఎసీ ్స,ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన ఏ రకంగానైతే చట్టసభల్లో రిజర్వేషన్‌లను అమలుచేస్తున్నారో...అంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్‌ను అమలులో ఉంది. అదే మాదిరిగా దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ ప్రస్తుతం 27 శాతానికి పరిమితమైంది. జనాభా ప్రాతిపదికన చూస్తే బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని వైఎస్సార్‌సిపి తరుపున సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు ఆయన చెప్పారు. **పార్టీ ఫిరాయింపుల చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలి:** పార్టీ ఫిరాయింపుల చట్టం విషయానికి వస్తే ఆజ్యాంగం 10వ షెడ్యూల్‌లో దీనిని పొందుపరిచినప్పటికి అది పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. అటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటు బిజెపి ప్రభుత్వం రెండు కూడా ఆ చట్టం అమలులో చిత్తశుద్దితో వ్యవహరించలేదు. ఇదే విషయాన్ని అఃలపక్ష సమావేశం దృష్టికి తీసుకొచ్చాం. రాష్ట్రాల్లో, లోక్‌సభలో ప్రిసైడింగ్ అధికారులుగా ఉన్న స్పీకర్లు పార్టీ ఫిరాయింపుల చట్టం అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన ఆవశ్యకత గురించి తాను ప్రస్తావించినట్టు విజయసాయిరెడ్డి చెపా ్పరు.

**ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు:** అదేవిధంగా ఆంధ్రరాష్ట్రానికి ప్రతే ్యక హోదా విషయాన్ని కూడా మేం చర్చలో పెట్టాం. ప్రతే ్యక హోదా అనేది అప్పటి కాంగ్రెస్ ప్రభుత ్వంలో ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ రాజ్యసభలో స్వయంగా హామీ ఇవ్వడం జరిగింది. పదేళ్ళపాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను కల్పిస్తామన్నారు. మరి, కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్లిపోయి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్ళైనా ఈ రోజు వరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు. విడిపోయిన ఆంధ్రరాష్ట్రానికి ప్రతే ్యక హోదా అనేది అవసరమని...అది ఆంధ్రల హక్కుగా దీన్ని మేం అడుగుతున్నాం. ఇప్పటికైనా ఆ హోదాను కల్పించమని అఃలపో సమావేశంలో ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేసినట్టు ఆయన తెలిపారు.

**పోలవరం ప్రాజెక్టుకు త్వరితగతిన నిధులు ఇవ్వాలి:** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి బిజెపిప్రభుత్వం నిధులు మంజూరులో సానుకూలంగానే వ్యవహరిస్తుంది. ఇటీవల ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఫేజ్1లో రూ.12911 కోట్లు మంజూరు చేసింది. మిగిలిన నిధులు రూ.4,233 కోట్లుకూడా త్వరలోనే విడుదల చేయాలని కేంద్రానికి మేం విజ్ఞప్తిచేయడం జరిగిందని విజయసాయిరెడ్డి వివరించారు. ఇక ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1313 కోట్లు ఖర్చుపెట్టగా, ఆ బకాయిల మొత్తాన్ని కూడా త్వరలో విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినట్టు విజయసాయిరెడ్డి తెలిపారు.

**రైల్వేజోన్ ఏర్పాటుపై కాలయాపన తగదు:** ఇక సౌత్‌కోస్టల్ రైల్వేజోన్ విషయంలో...ఎపి పునర్విభజన చట్టం షెడ్యూల్ 13,8వ పాయింట్‌లో విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. సౌత్ కోస్టల్ రైల్వేజోన్ ఏర్పాటుచేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించి నాలుగేళ్ళు అయ్యింది. రైల్వేజోన్ ఏర్పాటుపై డిపిఆర్ సమర్పించి మూడేళ్ళయ్యింది. కానీ, సౌత్ కోస్టల్ రైల్వేజోన్ మాత్రం ఇంతవరకు ప్రారంభం కాలేదు. దీనిపై కాలయాపన తగదని అఃలపక్ష సమావేశంలో చెప్పి రైల్వేజోన్ ప్రారంభాన్ని త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వానిక విజ్ఞప్తి చేసినట్టు విజయసాయిరెడ్డి తెలిపారు. **వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని మళ్ళీ స్పష్టం చేశాం:** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై వెఎస్సార్‌సిపి అభిప్రాయాన్ని ఇప్పటికే అనేకసార్లు కేంద్రానికి చెప్పినట్టు స్పష్టం చేశామని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈరోజు అఃలపక్ష సమావేశం వేదికగా మరోమారు దీనిని ప్రస్తావించాం. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయలనే కేంద్ర నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోను ఆమోదయోగ్యం కాదని, కానుక ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని అఃలపక్షంలో కేంద్రప్రభుత్వానికి స్పష్టంగా చెప్పాం. నష్టాల్లో ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరించాలనేది బిజెపి ప్రభుత్వ విధానం. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ లాభాల్లో ఉన్న సంస్థ. లాభాల్లో ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలనే బిజెపి ప్రభుత్వ నిర్ణయం చాలా తప్పు అనే విషయాన్ని మేం పదే పదే చెప్పాం. ఈ రోజు అఖిలపక్ష సమావేశం ద్వారా కేంద్రానికి మరోమారు అదే విషయం స్పష్టంచేసాం. ఈ అంశాలన్నింటినీ ఈ పార్లమెంట్ సమావేశాలలో లేవనెత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరుపున వైఎస్‌ఆర్‌సిపి ఎంపిలంతా పోరాటం చేయనున్నట్టు విజయసాయిరెడ్డి తెలిపారు.

## మహిళా కమిషన్ చైర్మన్‌గా ఐదేళ్ళ పదవీ కాలంలో కొనసాగనున్న వాసిరెడ్డి పద్మ



**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద ్మ గతంలో ఉన్న నిబంధనలను అనుసరించి అయిదేళ్ళ పాటు పదవి కాలంలో కొనసాగుతారు. ప్రభుత్వం 2023 చట్టం నెంబరు 9ను సవరించింది.తాజా సవరణను అనుసరించి మహిళా కమీషన్ చైర్మన్,సభ్యుల పదవి కాలాన్ని 2 సంవత్సరాల కుదించింది.ఈ చట్టాన్ని అనుసరించి చైర్మన్, సభ్యుల పదవి కాలాన్ని గరిష్టంగా మరో రెండేళ్ళ వరకు పొడిగించవచ్చు.ఈ సవరణ ఇంకా నోటిఫైడ్ కావాల్సివుంది.నోటిఫైడ్ తేది తరువాత అమలులోకి వస్తుంది.ఇదే సందర్భంలో సవరణ అమలులోకి రాక ముందు చట్టంలోని 6లోని ఆంధ్ర ప్రదేశ్ కమిషన్ చట్టం 1988(చట్టం నెంబరు 9,1998) ప్రకారం ప్రస్తుత మహిళా కమీషన్ చైర్మన్ ,సభ్యులు నియమితులయ్యారు.చట్టంలోని గతనిబంధనల ప్రకారం వారు నియమితులైనందున వారు తమ 5 సంవత్సరాల వ్యవధి పూర్తయ్యే వరకు పదవిలో ఉంటారు.

## ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ జాయింట్ సెక్రటరీపై ఎసిబి దాడులు



ప్రసాద్‌బాబు ఇంట్లో సోదాలను నిర్వహిస్తున్న దృశ్యం

**విజయవాడ క్రైం,జులై 19,ప్రభాతవార్త:** ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్న కెడివిఎం ప్రసాద బాబుపై అక్రమఆస్థులను కూడబెట్టాడనే సమాచారం అందుకున్న ఎసిబి అధికారులు ఆయన ఇంటితో పాటు వివిధ ప్రాంతాల్లో సోదాలను నిర్వహించారు. ప్రసాదబాబు1991లో హైదరాబాద్‌లో ఐటిబిపి కానిస్టేబుల్‌గా పనిచేసారు. అనంతరం ఎస్‌పిఎఫ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గాను,ఎస్ఐ,సిఐ పదోన్నతి పొందారు. 2007లో ఎపిపిఎస్‌సి ద్వారా గ్రూప్‌-1 అధికారిగా ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో ఎటిఓగా చేరారు. అనంతరం భువనగిరి జిల్లా ఎటిఓగా ట్రెజరీ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ డివిజన్ ట్రెజరీ అధికారిగా విజయవాడలో పనిచేశారు. అనంతరం డిప్యుటేషన్‌పై కృష్ణాజిల్లా,ఎస్ఎస్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కూడ పనిచేశారు. ప్రస్తుతం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన ్స సొసైటీలో జాయింట్ సెక్రటరీ హోదాలో విధులను నిర్వహిస్తున్నారు. దాడుల్లో కోట్లాది రూపాయల విలువైన అక్రమ ఆస్తులను అధికారులు గుర్తించారు. ఏలూరులో రెండు ప్లాట్లు,విజయవాడ పోరంకిలో రెండు ప్లాట్లు,ఏలూరు రోలని మాదేపల్లిలో ఆర్‌సిసి ఇల్లు,ఏలూరు మాదేపల్లిలో ఒక భవనం,హైదరాబాద్ లోని బూదన్ పోచంపల్లి వద్ద జి+2 భవనం,పామర్రు గ్రామంలో ఓపెన్ ప్లాట్,దెందులూరు మండలంలో 90 సెంట్ల వ్యవసాయ భూమిలను ఎసిబి అధికారులు గుర్తించారు. ఇవే కాక స్కోడా ర్యాపిడ్ ఫోర్ వీలర్,ఫోర్ వీలర్ మారుటి ఎర్టిగా ఎస్‌హెచ్‌విఎస్,జెడ్‌డిఐ+బిఎస్4 ఇంజను, ఫోర్ వీలర్ ఇన్నోవా సదన్,టూ వీలర్ బుల్లెట్ క్లాసిక్,ద్విచక్ర వాహనం యాక్టివా ఎలక్ట్రికల్ సిబిఎస్‌-బిఎస్‌-3,యాక్టివా 5జి గ్రే కలర్ మోటారు సైకిల్,గృహోపకరణాలు,సుమారు 500 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.30 వేల నగదుతో పాటు రూ.15లక్షల ఎల్ఐసి పాలసీలు,మౌనిక ఆక్వా ఫామ్‌లలో అధిక మొత్తంలో పెట్టుబడి, మౌనిక ఆక్వా ఫార్మ్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఖర్చు రూ.30లక్షలు,ఇతర వ్యక్తులకు ఇచ్చిన మూడు ప్రామిసరీ నోట్లు రూ. 26లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని సోదాల అనంతరం ప్రసాదబాబును కోర్టులో హాజరుపరుస్తామని ఎసిబి అధికారులు తెలిపారు.

## ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ధర్మవరం గేట్ ఆర్‌యుబి నిర్మాణం పూర్తి

**గుంతకల్లు రైల్వే, జులై 19 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలోని రెవెన్యూ, దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కేంద్రమైన గుంతకల్లు పట్టణ వాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ధర ్మవరం రైల్వే గేటును రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి)గా మార్చే నిర్మాణపు పనులను ప్రస్తుత ఆర్తిక సంవత్సరంలోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామని రైల్వే వర్గాలు తెలిపాయి. గత కొన్ని దశాబ్దాలుగా ఫైళ్లలో మగ్గుతున్న ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి రైల్వే అధికార యంత్రాంగంతోను, రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతోపాటు, స్థానికులతో చర్చలు, సమావేశాలు నిర్వహించి సమస్యను కొలిక్కి తెచ్చారు. దీతో ప్రస్తుతం ధర్మవరం లెవెల్ క్రాసింగ్ గేట్‌ను ఎత్తివేసి దాని స్థానంలో రైల్వే భద్రతా నిధులతో ఆర్‌యుబి నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు. రైల్వే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగాలు సంయుక్తంగా రూపొందించిన పట్టణ రహదారి రేఖాచిత్రం (రోడ్డుమ్యాప్) ఆధారంగానే ఆర్‌యుబి నిర్మాణం ఉంటుందని అధికార వర్గాల సమాచారం. ఏదిఏమైనా ఇందుకు సంబంధించిన నిర్మాణపు పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలనే లక్ష్యంతో రైల్వేశాఖ ముందుకెళ్తోంది.

## నేడు బాధ్యతలు చేపట్టనున్న కొత్త డిఆర్ఎం



**గుంతకల్లు రైల్వే, జులై 19 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా నియమితులైన మనీష్ అగర్వాల్ గురువారం డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం రానున్న రెండేళ్ల కాలానికి రైల్వే మంత్రిత్వ శాఖలో దేశ వ్యాప్తంగా ఏర్పడే ఖాళీల మేరకు 35 మంది అధికారులకు డిఆర్‌ఎంలుగా నియమించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు, ఈశాన్య రైల్వే జోన్‌లో యాంత్రిక విభాగంలో పని చేస్తున్న మనీష్ అగర్వాల్‌ను గుంతకల్లు డిఆర్ఎంగా నియమించడంతో ఆయన బుధవారం రిలీవు అయ్యారు. గోరఖ్‌పూర్ నుంచి విమాన మార్గం మీదుగా సికింద్రాబాద్ చేరుకుని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని, గురువారం గుంతకల్లు డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లు అధికార వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా మనీష్ అగర్వాల్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ 1971 మే 28న జన్మించారు. 1992లో స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి హైదరాబాద్ డివిజన్ పరిధిలోని మౌలాలి డీజిల్ షెడ్‌లో ఎఎంఇగా, సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట డీజిల్ షెడ్‌లో డిఎంఇగా, అక్నోలోని ఆర్‌డిఎస్‌ఓ రైల్వే పరిశోధన సంస్థలో ప్రొఫెసర్‌గా, ఈశాన్య రైల్వేజోన్‌లో ప్లానింగ్ విభాగం చీఫ్ మెడికల్ ఇంజనీర్‌గా, చీఫ్, రోలింగ్ స్టాక్ ఇంజనీర్‌గా పని చేశారు.

# కెసిఆర్ అవినీతిపై కేంద్రం స్పందించాలి

● మాజీ ఎంపి, బిజెపి నేత రవీంద్రనాయక్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబం చేస్తున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని బిజెపి నేత మాజీ ఎంపి రవీంద్రనాయక్ అన్నారు. తాను బిజెపి నేతగానే మాట్లాడుతున్నానని కెసిఆర్ తిన్న భూములు డబ్బులు కక్కించి ..తెలంగాణ అమరులకు న్యాయం చేయాల న్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ అమరుల ఆశయ సాధన జెఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయ్, మాజీ ఎంఎల్‌సి రాములు నాయక్, అమర్‌సింగ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా రవీంద్రనాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ఓచీటర్ అని అమరులు త్యాగం చేస్తే అయన పదవిని అనుభవిస్తున్నా డన్నారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలద్వారా కెసిఆర్ తిన్న భూమలు డబ్బులు కక్కించి తెలంగాణ కోసం త్యాగం చేసిన అమరులకు న్యాయం చేయాల న్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుత కెసిఆర్‌ను దించేందుకు మరోపోరాటం చేయడం కోసం జేఏసీ ఇటీవల ఏర్పాటైందన్నారు. రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో సభలు సమావేశాలు పెట్టి ..కెసిఆర్ ఉద్యమకారులకు చేస్తున్న మోసాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఉద్యమంలో 1200మంది అమరులయ్యారని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన కెసిఆర్, 600మందిని మాత్రమే గుర్తించి మిగతావారిని పట్టించుకోవడం లేదన్నారు. త్వరలో అన్నిజిల్లాల్లో పర్యటించి అమరులకుటుంబాలను కలుస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల ఫోరం అధ్యక్షులు భూమన్నయాదవ్, రాంరెడ్డి, శ్రీనివాస్, కెవి ప్రతాప్, కరుణాకర్, యాదగిరి, బింగిరాములు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రవీంద్రనాయక్, రాములునాయక్, మృత్యుంజయం తదితరులు

# రైతుల ఖాతాల్లో 27న పిఎం కిసాన్ నిధులు జమ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించి 14వ విడత విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం పిఎం కిసాన్ పథకం కింద రైతుల బ్యాంక్ ఖాతాల్లో వచ్చే వారం నగదు జమ చేయబోతున్నట్లు వెల్లడించింది. ఈ నెల 27వ తేదీన రాజస్థాన్‌లోని సీకర్‌లో రైతులతో నిర్వహించే ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. ఈసారి మొత్తంగా 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు డైరక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పద్ధతిన ప్రధాని బదిలీ చేయనున్నారు. దేశ వ్యాప్తంగా ఈసారి 8.5 కోట్ల మంది రైతులు పెట్టుబడి సాయాన్ని అందుకోనున్నారు. ఇంతకు ముందు ఫిబ్రవరి 27న రైతుల ఖాతాకు పీఎం కిసాన్ 13వ విడత పంపిణీ చేశారు. ఈపథకం కింద రైతుల ఖాతాల్లో 2వేల రూపాయల చొప్పున జమ కానున్నాయి. పీఎంకిసాన్ సమ్మాన్‌నిధి యోజన కింద ఏటా 6 వేల రూపాయలను మూడువిడతలుగా అర్హులైనరైతులబ్యాంకుఖాతాల్లో జమ చేస్తోంది.



బుధవారం సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు రేలంగి నాగేశ్వరరావు

## జై జనసంఘం నూతన పార్టీ ఆవిర్భావం

**విజయవాడ, జులై 19, ప్రభాతవార్త :** జైజన సంఘ నూతనపార్టీ ఆవిర్భావోత్సవ వేడుకను గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో జై జన సంఘం పార్టీ అధ్యక్షులు రేలంగి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలు ఈ ప్రభుత్వంతో ఎంతో ఇబ్బంది పడుతున్నారు. నేను కూలీ పనిచేసి వచ్చి, ఇప్పుడు 250 మందికి ఉపాధి కల్పిస్తున్నానన్నారు. నా ఉద్యమ స్పూర్తికి మెచ్చి పవన్‌కళ్యాణ్ నన్ను పిలిపించి మొన్న ఎలక్షన్‌లో పోటీ చేయించారు. నేను జనసేన పార్టీ నుండి నాకు నేనుగా వచ్చాను. పవన్‌కళ్యాణ్ మంచి నాయకులు అన్నారు. ప్రభుత్వంలో డబ్బున్నవాడే నాయకుడై ఎస్సీఎస్టీ కులాల ఓటు బ్యాంకింగ్ వాడుకుని వదిలేస్తున్నారన్నారు. వెనుకబడ్డ జనం హక్కులు కాపాడాలంటే మన చేతిలో ఉన్న ఆయుదం మన ఓటేనని, నా జీవితం ప్రజలకు అంకితం చేసి అంబేద్కర్ ఆశయాలను కాపాడడానికే పార్టీ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం సెంట్ భూమి యిచ్చి, ఇల్లు కట్టకపోతే తిరిగి లాగేసుకుంటున్నారు. స్థలం పోతుందనే భయంతో ప్రజలు 5రూపాయలు 10రూపాయలు వడ్డీకి అప్పు తెచ్చి అప్పులపాలవుతున్నారన్నారు. మా పార్టీ మానిఫెస్టోని విడుదల చేశామని, ప్రజలు మా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో రాగుల రాఘవులు కొండ సురేష్ కేతా సత్తిబాబు, మేడిశెట్టి భీమార్జున బిసి సంఘం నాయకులు మేడిశెట్టి సత్యనారాయణ నెకూరి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## కూటమికి 'ఇండియా' పేరు వినియోగంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**న్యూఢిల్లీ, జులై 19:** 26 పార్టీలతో కూడిన ప్రతిపక్షాల ఫ్రంట్ భారత్ పేరును అక్రమంగా ఉపయోగించారని పోలీస్ కేసు నమోదయింది. రెండు రోజుల పాటు బెంగళూరులో సమావేశమైన విపక్షాలు తమ కూటమికి ఐ ఎన్ డి ఐ ఎ అని పేరు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఇండియా పేరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యూఢిల్లీలోని బరాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పేరును వినియోగించడం ఎంబ్లమ్ యాక్ట్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈచట్టం ప్రకారం భారతదేశం పేరును తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎవరూ ఉపయోగించుకోలేరని పేర్కొన్నారు. ఇది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉందన్నారు. ఈ పేరునుపెట్టుకోవడం ద్వారా 26 రాజకీయ పార్టీలు దేశం పేరును దుర్వినియోగం చేశాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

## పరువునష్టం కేసులో జీవిత, రాజశేఖర్‌లకు జైలుశిక్ష .. బెయిల్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** పరువునష్టం కేసులో సినీనటుడు జీవిత, రాజశేఖర్ దంపతులకు నాంపల్లి 17వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఏడాది జైలుశిక్ష రూ.5వేలు జరిమానా విధించింది. వారు 2011లో చిరంజీవి బ్లడ్‌బ్యాంకుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, దాతల నుంచి ఉచితంగా సేకరించిన రక్తాన్ని మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారంటూ సినీనిర్మాత అల్లు అరవింద్ అప్పట్లోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. చిరంజీవి పేరుతో నడుస్తున్న సేవా కార్యక్రమాలపై, ట్రస్ట్ సేవలపై అసత్య ఆరోపణలు చేశారంటూ పరువునష్టం దావా వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి కోర్టు తీర్పు వెల్లడించింది. జరిమానా చెల్లించడంతో అప్పీలుకు అవకాశమిస్తూ న్యాయస్థానం వారికి బెయిల్ మంజూరు చేసింది.

# 'లియో' మూవీతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పంపిణీ రంగంలోకి



ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వైవిధ్యమైన ఆసక్తికరమైన చిత్రాలను నిర్మిస్తూ దూసుకుపోతోంది.. పాన్‌ఇండియా స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇతర భాషలకు చెందిన వివిధ అగ్ర నటులతో కూడ చేతులు కలుపుతున్నారు.కాగా ధనుష్ సార్ మూవీతో తమిళచిత్ర రంగంలోకి ప్రవేశించారు.. ఇపుడు దళపతి విజయ్ నటిస్తున్న తాజా చిత్రం లియోలో భాగస్వాములు కాబోతున్నారు. ఈచిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్ వంటి ప్రముఖ దర్శకులు కూడ నటిస్తున్నారు. మన్సూర్ ఆలీఖాన్ , ప్రియా ఆనంద్, మాథ్యూ థామస్, జాఫర్ సాధిక్, మడోన్నా సెబాస్టియన్,అనురాగ్ కశ్యప్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా వచ్చే ఏడాది అక్టోబర్ 19న విడుదల కానుంది.. లియో చిత్రంతో తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ రంగంలోకి అడుగుపెట్టాలని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్ణయించుకుంది. ఇలాంటి సంచలన సినిమాతో పంపిణీలోకి అడుగు పెట్టటం సంతోషంగా ఉందని , దళపతి విజయ్ నటిస్తున్న ఈచిత్రాన్ని ఆయన మార్కెట్, పాపులారిటీని దృష్టిలో పెట్టుకుని తెలుగులో ఆయన చిత్రాలకు మునుపెన్నడూ లేనివిధంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నామని సితార సంస్థ పేర్కొంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ఉస్తాద్' నుంచి 'చుక్కల్లోంచి' లిరికల్ సాంగ్ రిలీజ్

వైవిధ్యమైన కథాంశాలు ఉన్న సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు పొందిన యంగ్ హీరో శ్రీసింహా కోడూరి . హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.. ఆగస్టు 12న విడుదల కానుంది. వారాహి చలనచిత్రం.



క్రిష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రాని ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి,రాకేష్‌రెడ్డి గడ్డం, హేమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు. ఈమూవీ అనౌన్స్ మెంట్ నుంచి అందరి అటెన్షన్‌ను సంపాదించుకుంది. రీసెంట్‌గా విడుదలైన టీజర్ ఆకట్టు కుంది.. తాజాగా ఈసినిమా నుంచి చుక్కల్లోంచి.. అనే లిరికల్ సాంగ్ ను యూనిట్ విడుదల చేసింది. హీరోయిన్ బస్సులో స్నేహితులతో కలిసి ప్రయాణిస్తుంటుంది.. ఆ బస్సు అనుకోకుండా ఆగిపోతుంది.. దీంతో హీరో ఉన్న టెంపో వ్యాన్‌లో ఎక్కుతుంది.. అపుడు హీరోయిన్‌పై ఉన్న ప్రేమను ఊహించుకుంటూ పాడే పాటే ఇది.. సాంగ్ చాలా కూల్‌గా వినసొంపుగాసాగింది.. ఈచిత్రంలో బలగం ఫేం కళ్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు..

# 'బేబి' మూవీ నా మనసుకు నచ్చింది

మాస్ మూవీ మేకర్‌న బ్యానర్‌పై ఎస్‌కెఎన్ నిర్మించిన చిత్రం బేబి.. ఈచిత్రానికి సాయిరాజేష్ దర్శకత్వం వహించారు ఈసినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. ఈనెల తాజాగా ఈనెల 14న విడుదలైన బ్లాక్‌బస్టర్ హిట్ అందకుంది..దీంతో దర్శకుడు సాయి రాజేష్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. సేలం జిల్లాలో ఓ అమ్మాయి, ఇద్దరబ్బాయిలతో ఉన్న ఫొటోలు చక్కర్లు కొట్టాయి.. ఆ ఇద్దరబ్బా యిలు కలిసి అమ్మా యి మీద క్రూరంగా దాడిచేసిన ఫొటోలు కన్పించాయి.. అసలు ఆ అమ్మాయికి ఏం జరిగి ఉంటుందని ఆమె పాయింట్ ఆఫ్ వ్యూలో ఆలోచించటం మొదలు పెట్టనపుడు బేబి కథ పుట్టింది.. కానీ క్లైమాక్స్ అలా ఉంచకూడదని, సమాజం మీద దుష్ప్రభావం చూపిస్తుందని అను కున్నాను.. ఆనంద్ దేవరకొండ ఫాదర్ నాకు ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్.. ఆనంద్ టెన్త్‌క్లాస్ ఫొటోను అందులో చూశా ను.. అలా ఆనంద్‌ను ఫిక్స్ అయ్యాను. అప్ప టి ఇంకా మిడిల్‌క్లాస్ మెలొడీస్ సిని మా రాలేదు.. తెలుగమ్మాయి కావాలని హీరోయిన్ విషయంలో ఫిక్స్ అయ్యాను.. ఒక వైష్ణవిని ఓ మేనేజర్ ద్వారా కలిశాను. వైష్ణవి, వాళ్ల పేరెంట్స్‌ను ఒప్పించాను. కలర్ ఫొటో సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది. ఆచిత్రానికి స్టోరీ ఇచ్చింది నేనే.. సినిమాను నిర్మించింది నేనే..కానీ దర్శకుడిని, హీరోకు పేరు ఎక్కువగా వచ్చింది.. కానీ నేను ఇలాంటి ప్రేమకథ తీయగలనా? లేదా? అని జనాల్లో ఆ అనుమానం ఉండేది.. బేబి సినిమాకు స్క్రిప్టు లేదు. .రేపు సీన్ అంటే..ఈ రోజు రాసుకునేవాడిని.. రాత్రి డ్రాఫ్ట్ రాసి టీంకు పంపించేవాడిని.. ఉదయం వరకు ప్రాపర్టీస్ వచ్చేవి.. లోకేషన్లను దగ్గర దగ్గరగా ఉండటంతో తాపీగా సీన్లు తీశాను.. బేబి సినిమా నా మనసుకు నచ్చింది.. నా నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు సేఫ్ అవుతారని నమ్మకం ఉంది..నేను మంచి ఉద్దేశ్యం తోనే సినిమాను తీశాను.. కానీ జనాలు ఎక్కడైతే రియాక్ట్ కాకూడదో అక్కడ రియాక్ట్ అవుతు న్నారు.. నా సినిమా అప్పలరాజుగా మారిపోయింది.. తొలిప్రేమకు మరణం లేదు. మనసు పొరల్లో శాశ్వతంగా సమాధి చేయడి ఉంటుంది అని చెప్పాలని అను కున్నా.. అందుకే చివరి షాట్ అలా పెట్టాను. హీరోహీరోయిన్లు తొలిప్రేమను తలచుకుని బాధపడే షాట్లు పెట్టాను.



# 'పేక మేడలు' ఫస్ట్‌లుక్ రిలీజ్



బాహుబలి చిత్రంలో సేతుపతిగా నటించి మెప్పించిన యువ నటుడు రాకేష్ వర్రే తన స్వీయ దర్శక త్వంలో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ పతాకంపై హీరోగా చేసిన చిత్రం 'ఎవ్వరికీ చెప్పొద్దు'.. 2019 దసరా కి థియేటర్లలో సందడి చేసింది.. ఇపుడు అదే క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై రాకేష్ వర్రే కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ పేకమేడలు అనే చిత్రాన్ని నిర్మించి విడుదలకు సిద్ధం చేస్తున్నారు.. ఈ చిత్రం ద్వారా నా పేరు శివ, అందగారం.. వంటి హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్, నూతన నటి అనూష కృష్ణలను తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. నీలగిరి మామిళ్ల అనే నూతన దర్శకుడు తెలుగు సినిమా పరిశ్రమకి పరిచయం అవుతున్నారు.



# 'ప్రాజెక్టు కె' నుంచి ప్రభాస్ మైండ్ బ్లోయింగ్ లుక్

సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్టు కె' కోసం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులను మరోసారి ఆకట్టుకుంది వైజయంతీ మూవీస్.. ఈచిత్ర భారీ తారాగణంలో కమల్ హాసన్ చేరికతో సంచలన సృష్టించింది. తర్వాత శాన్ డియాగో కామిక్, కాన్‌లో పాల్గొనే మొదటి భారతీయ చిత్రంగా నిలిచింది.. తాజాగా విడుదలైన దీపికాపదుకొనే ఇంటెన్స్ ఫస్ట్‌లుక్ అందరినీ సర్‌ప్రైజ్ చేసింది.. తాజాగా ఈచిత్రం నుంచి ప్రభాస్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఇది గొప్ప సినిమాటిక్ అనుభూతిని కల్గిస్తోంది.. సెపియా బోన్డ్ క్యాప్టివేటింగ్ ఇమేజ్‌లో ప్రభాస్ పవర్ ఫుల్ లుక్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది.. అద్భుతంగా రూపొందించిన ఫస్ట్‌లుక్ విజువల్ ఈచిత్రం ఎక్స్ టార్డినరీ నిర్మాణ విలువలకు నిదర్శనంగా నిలుస్తోంది.. ఇప్పటికే ఫస్ట్‌లుక్ సోషల్‌మీడియాలో, ప్రపంచ వ్యాప్తంగా సినీ అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.ఈచిత్రం శాన్ డియాగో కామిక్-కాన్‌లోని ప్రతిష్టాత్మకమైన హెచ్ హాల్‌లో లాంచ్ అవ్వటానికి సిద్ధంఅ ఉంది.. ఈ మహత్తరమైన ఈవెంట్‌లో క్రియేటర్లు సినిమా టైటిల్, టీజర్‌ను రివీల్ చేసే మరపురాని ప్రయాణం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు..




# 'నాతో నేను' ప్రీరిలీజ్ ఈవెంట్




సాయికుమార్, ఆదిత్యా ఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజ్‌పుత్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం నాతో నేను.. శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాం త్ టంగుటూరి నిర్మించారు. ఈనెల 21న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. సాయికుమార్ మాట్లాడూత, నాన్న అమ్మ ఇచ్చిన స్వరం, సంస్కారంతో నేనీ స్థాయిలో ఉన్నానని అన్నారు. చక్కని కథలతో వైవిధ్య మైన పాత్రలతో నటుడిగా నిలబడ్డాను అని అన్నారు. తాజాగా నటించిన నాతో నేను కూడ మంచి కథ అన్నారు. మనసును కదిలించే కథతోసినిమా రూపొందించారని అన్నారు. పాటలు, మాటలు అన్ని చక్కగా ఉంటాయన్నారు. నిర్మాత తన శక్తి దాటి ఖర్చు పెట్టారన్నారు. మంచి కథ, మంచి టీంతో ఇంతవరకూ రాగలిగామని అన్నారు. కార్యక్రమలో శ్రీనివాస్ సాయి, శాంతికుమార్ తదితరులు మాట్లాడారు. నిర్మాత మాట్లాడుతూ, చిన్న సినిమాగా మొదలుపెట్టామని, చక్కని కథకు అన్నీ సమపాళ్లతో కుదరటంతో మా వరకూ పెద్ద సినిమాగా నిలిచిందన్నారు. కరోనా వల్ల కాస్త డిలే అయ్యిందని మంచి సమయంలో విడుదల చేస్తున్నామని అన్నారు.

# 'మిథునం' రచయిత రమణ కన్నుమూత



ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, లక్ష్మీప్రధాన పాత్రల్లో తనికెళ్ల భరణి దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మిథునం' సినిమాకు కథను అందించిన రమణ అనారోగ్యంతో కన్ను మూశారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో బుధవారం తెల్లవారుజామున మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. .బాపు, రమణతో కలిసి సుదీర్ఘకాలంగా పనిచేసి పేరడి రచనలకు ప్రసిద్ధిగాంచిన రమణ ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుజిల్లా వేమూరు మండలం అగ్రహారంలో జన్మించారు.. బాపట్ల ఆర్ట్స్ కళాశాలలో పియుసి పూర్తిచేసిన ఆయన పలు పత్రికల్లో శీర్షికల రాయటం ద్వారా రచయితగా మంచిపేరు తెచ్చుకున్నారు. 'నవ్య' వారపత్రికకలకు సుదీర్ఘకాలం ఎడిటర్‌గా పనిచేశారు.. బాపు, రమణలు చేసిన పలు ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావటంతోపాటు ఇంకా పలు సినిమాలు, ఇతర కథల్లో తనవంతు భాగస్వామ్యంగా ఉన్నారు. మిథునం వంటి ఒక అద్భుతమైన కథను అందించిన రమణ మృతి అందరినీ కలచివేసింది.. ఇండస్ట్రీలోని పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.పలువురు సోషల్‌మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు.

**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం బ్రో... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈసినిమాకు వివేక్ కూచిభొట్ల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 28న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో తాజాగా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మీడియాతో మాట్లాడారు.**



## వంద సినిమాలు నిర్మించాలనేది మా లక్ష్యం..

**'బ్రో' ప్రయాణం ఎలా మొదలైంది?**

మేం ఒక మంచి ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తున్న సమయంలో త్రివిక్రమ్‌గారు ఈచిత్రాన్ని తమిళంలో చూసి తెలుగులో చేస్తే బాగుంటుందని సూచించారు. మా బ్యానంలో రూపొందుతున్న చాలా పెద్ద ప్రాజెక్టులతో ఇదొకటి.. పవన్‌కళ్యాణగారితో సినిమా అంటే ఎవరైనా ప్రతిష్టాత్మకంగానే తీసుకుంటారు

**మాతృకతో పోలిస్తే 'బ్రో' ఎలా ఉండబోతుంది?**

తమిళ చిత్రంతో పోలిస్తే ఇది భారీగా ఉంటుంది.. బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తోపాటు కమర్షి యల్ ఎలిమెంట్స్ ఉంటాయి.. కథలోని ఆత్మ అలాగే ఉంటుంది. కానీ స్క్రీన్‌ప్లే పరంగా కమర్షి యల్ ఎలిమెంట్స్ పరంగా కొత్తగా ఉంటుంది.. మాతృక చూసిన వారికి కూడ ఈసినిమా కొత్త అనుభూతిని ఇస్తుంది.. సముద్రఖని గారు తమిళంలో సినిమాను చాలా చక్కగా తీశారు.. అయితే ఇక్కడ పవన్‌కళ్యాణ్‌గారి రాకతో సినిమా స్థాయి ఎన్నో రెట్లు పెరిగింది.

**ఇది సందేశాత్మక చిత్రం కదా.. పవన్‌కళ్యాణ్‌గారి ఇమేజ్‌కి సరిపోతుందా?**

ఇది పూర్తి సందేశాత్మక చిత్రంకాదు.. కమర్షియల్ ఎలిమెంట్స్, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న చిత్రం.. అందరూ మెచ్చేలా ఉంటుంది

**మార్క్ పాత్రకు ముందుగా వేరే హీరో పేరు పరిశీలించారా?**

లేదు.. ముందు నుంచి సాయి ధరమ్‌తేజ్ గారినే అనుకున్నాం.

**బడ్జెట్ పరిమితి దాటిందా? టికెట్ రేట్లు పెంచే ఆలోచన ఉందా?**

అనుకున్న బడ్జెట్‌లో మేం సినిమాను పూర్తిచేయగలిగాం.. బిజినెస్ పట్ల కూడ చాలా సంతృప్తిగా ఉన్నాం.. టికెట్ ధరలు పెంచే ఆలోచన లేదు.. టికెట్ ధరలు పెంచాలని మేం రెండు రాష్ట్ర ప్రభుత్వాలనుకోరలేదు.. ఇపుడున్న ధరలతోనే విడుదల చేయాలని అనుకున్నాం.

**ఈసినిమాకి 'బ్రో' అనే టైటిల్ ఎలా వచ్చింది?**

సినిమాలో సాయిధరమ్‌తేజ్‌గారు పవన్‌కళ్యాణ్‌గారిని బ్రో అని పిలుస్తుంటారు. అలా ఈ టైటిల్ పెట్టటం జరిగింది.

**ప్రమోషనల్ సాంగ్‌ను ఎపుడు విడుదల చేస్తున్నారు?**

ముందుగా ట్రైలర్ విడుదల చేయాలి అనుకున్నాం. 21 లేదా 22న విడుదల చేస్తాం.. 25న ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నాం.. ఇలా పక్కా ప్రణాళికతో ప్రమోషన్స్ చేయబోతున్నాం.

**మీరు పనిచేయాలనుకుంటున్న డ్రీమ్ హీరో ఎవరు?**

అందరి హీరోలతో సినిమాలు చేయాలని ఉంది.. ఆ దిశగానే అడుగులు సాగుతున్నాయి.. నా డ్రీం హీరో మాత్రం చిరంజీవిగారు.. చిన్నప్పటి నుంచి నేను ఆయనకు వీరాభిమానిని.. ఆయనతో సినిమా చేయటం నాకు ప్రత్యేకంగా ఉంటుంది.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉన్నాయి?**

వేగంగా వంద సినిమాలు నిర్మించాలనేది మా లక్ష్యం.. బ్రో అనేది మా 25వ సినిమా. త్వరలో 50మార్క్‌ను అందుకుని వంద మార్క్ దిశగా అడుగులు వేస్తాం.. 15-20 చిత్రాలు నిర్మాణ దశలోఉన్నాయి. కొన్ని చర్చల దశలో ఉన్నాయి. అలాగే ఓటిటి సినిమాలు కూడ చేయబోతున్నాం.. బాలీవుడ్‌లోనూ సినిమాలు చేసే ఆలోచనలు ఉన్నాయి. త్వరలో ముంబైలో ఆఫీస్ ఓపెన్ చేయాలని అనుకుంటున్నాం.

# అందుకే ప్రేక్షకులు ఇంత పెద్ద విజయం అందించారు

టాలీవుడ్ తాజా సెన్సేషన్ చిత్రం 'బేబి'. ఈచిత్రానికి సంబంధించి కల్ట్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటనకు నిర్మాతగా ఎస్‌కెఎన్ అభిరుచికి , సాయి రాజేష్ దర్శకత్వంపై ముఖ్యఅతిథులు విజయ్ దేవరకొండ,



అల్లు అరవింద్, నాగబాబు, మైత్రీ మూవీస్ వై.రవిశంకర్ ప్రశంసలు కురిపించారు.. అల్లు అరవింద్ మాట్లాడుతూ, సాయి రాజేష్‌ను చూస్తే ఇంత బాగా ఆలోచించి మూవీ చేస్తాడని అన్పించలేదన్నారు. అందరూ చక్కగా నటించారని అన్నారు. నాగబాబు మాట్లాడుతూ, ఒక రియల్ సక్సెస్ పొందిన సంతోష్ మీ అందరిలో కన్పిస్తోందని తెలిపారు..ప్రముఖ నిర్మాత వై.రవిశంకర్,విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య, ఆనంద్ దేవరకొండ, దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత బన్నీవాసు, ప్రముఖ దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్కేఎన్, విజయ్ దేవరకొండ తదితరులు మాట్లాడారు.

# 'బెదురులంక 2012'



కార్తికేయ గుమ్మకొండ, డీజే టిల్లు ఫేం నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 3గా రవీంద్ర బెనర్జీ ముప్పా నేని నిర్మించారు. సి.యువ రాజ్ సమర్ప కులు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆగస్టు 25న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. తాజాగా సినిమాలోని రెండో పాట 'సొల్లుడా. శివ'ను విడుదల చేశారు.. చిత్ర నిర్మాత బన్నీ మాట్లాడుతూ, మణిశర్మగారు అద్భుతమైన సంగీతం అందించా రన్నారు. ఇప్పటికే విడుదలైన పాటకు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇపుడీ పాటకు కూడ అద్భుతమైన స్పందన లభిస్తోందని తెలిపారు. అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్నారు. కొత్త కంటెంట్, బ్యూటిఫుల్ విజువల్స్, మంచి పాటలతో మేం బెదురులంక 2012 ను తీశామననఆనరు. గోదావరి నేపథ్యంలో ఇప్పటి వరకు వచ్చిన రూరల్ డ్రామాలకు చాలా భిన్నంగా ఉంటుందన్నారు. గోదావరి బేస్డ్ రూరల్ డ్రామా అంటే బెదురులంక 2012 ఒక బెంచ్ మార్క్ సెట్ చేస్తుందన్నారు. ఆగస్టు 25న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రంలో అజయ్ ఘోష్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటో రామ్‌ప్రసాద్, గోపరాజు రమణ, ఎల్బీశ్రీరామ్, సత్య, సురభి ప్రభావతి, కిట్టయ్య, అనితానాథ్, దివ్య నార్ని తదితరులు నటిస్తున్నారు.

# ఆడపిల్లల్లో ధైర్యం, తెగువ నూరిపోస్తూ..



ఒక్క క్షణతం గడిస్తే.. ఆమె మెడకు ఉరిపడేదే! కానీ ఆ ఒక్క క్షణంలోనే తన జీవితం మలుపు తిరిగింది. అత్తింటి వేధింపులు తట్టుకోలేక చనిపోదామయనుకున్న సవితా ప్రధాన్ ఇద్దరు పిల్లలతో ఒంటరి పోరాటం చేసింది. ఐఎఎస్ సాధించి.. హిమ్మత్‌వాలీ లడ్కియా పేరుతో నేటితరం ఆడపిల్లల్లో ధైర్యాన్నీ, స్థైర్యాన్నీ నూరిపోస్తోందిలా..

తెలివైన ఐఎఎస్ అధికారిగా గుర్తింపు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్, చంబల్‌కు అర్బన్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ హోదా. ఇది ప్రస్తుతం.. ఆకలికి తట్టుకోలేక లోదుస్తుల్లో రొట్టెలు దాచుకుని బాత్‌రూమ్‌లో గుట్టుగా తిన్న చేదు గతం మరోవైపు. మధ్యప్రదేశ్‌లోని మండీ గ్రామం మాది. ఆదివాసి కుటుంబం. అమ్మానాన్నలకు మేం ఏడుగురం నేను మూడో సంతానం. బిడి ఆకులు ఏరుతూ, కూలీ చేసుకుంటూ పొట్ట పోషించుకునేవాళ్లం. చదివించాలని లేకపోయినా నాకొచ్చే రూ.75 స్కాలర్‌షిప్ డబ్బులు. ఒక పూట జావ, జత యూనిఫాం కోసం పాఠశాలలో చేర్చారు. ఉద్దేశం ఏదైనా కష్టపడి చదివి పది పాసయ్యా. మా ఊళ్లో పది పూర్తి చేసిన మొదటి అమ్మాయిని చాలా సంతోసించా. ఇంతలోనే పెళ్లన్నారు. నాకన్నా పదకొండేళ్లు పెద్దవాడు. పెళ్లిచూపుల్లోనే అతని దురుసుతనం బయటపడింది. నాకీ పెళ్లివద్దని చెబితే.. పెద్దింటి సంబంధమని నోరు నొక్కేశారు. అత్తింట్లో పరిస్థితి మరీ దారుణం. వాళ్లకికావాల్సింది కోడలుకాదు, పనమ్మాయి అందరూ తిన్న తర్వాతే నేను తినాలి. ఒకవేళ ఏమీ మిగలకపోతే మళ్లీ వండకూడదు. నలుగురిలోకి రాకూడదు. తలమీద చెంగు తీయకూడదు. నవ్వకూడదు. టివి చూడకూడదు. ఎదురు తిరిగితే రక్తం కారేలా కొట్టేవాడు నా భర్త. నవ్వడం ఎప్పుడో మరిచిపోయా. ఆత్మహత్య చేసుకుందామనుకొనే సమయానికి.. గర్భవతిని అని తెలిసింది. అలాంటి సమయంలో కూడా సరిగా తిండి పెట్టేవారుకాదు. దాంతో ఆకలికి తట్టుకోలేక నాలుగు రొట్టెలు దొంగిలించి లోదుస్తుల్లో దాచుకుని రహస్యంగా స్నానాలగదిలో తినేదాన్ని. ఇవన్నీ అమ్మకు చెబితే ఒక బిడ్డపుడితే అంతా సర్దుకుంటుందిలే అంది. ఇద్దరు పుట్టారు. యుజుష్, అథర్వ్. పరిస్థితిలో ఏ మార్పూ రాలేదు.

**ఆఖరి క్షణంలో....** ఈ కష్టాలతో విసిగిపోయి ఉరిపోసుకోవడానికి సిద్ధమయ్యా. చీర ఫ్యాన్‌కి బిగించా. మెడకు చుట్టుకునేటప్పుడు అనుకోకుండా నా చూపుకిటికీ వైపు పడింది. అక్కడ మా అత్తగారు నేను చేసేదంతా కన్నార్పకుండా చూస్తుందే తప్ప ఆపలేదు. కనీసం ఎందుకిలా చేస్తున్నావ్ అని అడిగే ప్రయత్నం కూడా చేయలేదు. 'ఛీ ఇలాంటి వాళ్ల కోసమా నేను చావాలనుకుంటుంది. అయినా నేను పోయాక పిల్లల పరిస్థితి ఏంటి? అన్న ఆలోచన వచ్చింది. పిల్లల కోసమైనా బతకాలి. బయటకెళ్లి.. పాచిపని చేసుకునైనా నా బిడ్డల్ని సాకుతా తప్ప ఇక అక్కడ ఒక క్షణం కూడా ఉండకూడదని నిశ్చయించుకున్నా.

**నాలుగంకెల జీతం...** రెండువేల రూపాయలతో ఇంట్లోంచి బయటకు వచ్చాను. ఓ బ్యూటీపార్లర్‌లో సహాయకురాలిగా చేరా. చిన్నపిల్లలకు ట్యూషన్లు చెప్పడం. ఇంట్లో వంటపనులు చేయడం. ఇలా దొరికిన పనల్లాచేశా. ఇవన్నీ చేస్తూనే బిఎ పరీక్షలు రాశా. ఎంఎ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేశా. యూనివర్సిటీ ఫస్ట్. కొన్ని రోజులకి అమ్మ సాయం కూడా తోడైంది. చిన్న ఉద్యోగం వస్తే చాలనుకుని దినపత్రికలు తిగేస్తోంటే..యూపిఎస్సీ నోటిఫికేషన్ కనిపించింది. అందులో నాకు మొదట కనిపించింది మంచి జీతమే. ఎంతకష్టమైన సాధించాలన గట్టిగా అనుకున్నా రేయిబవళ్లు చదివి మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించా. 24 ఏళ్లకే ఐఎఎస్ ఆఫీసర్‌నయ్యా.

**నా జీవితమే పాఠంగా...** ఇల్లొదిలి వచ్చినా నా కళ్లపై నేను నిలబడినా నా భర్త వేధింపులు తగ్గలేదు. ఎక్కడుంటే అక్కడకు వచ్చి కొట్టేవాడు. ఆఖరికి పోలీసులకు ఫిర్యాదు చేసి అతన్నుంచి విడాకులు తీసుకున్నా. నాకు నచ్చిన హర్షని రెండో వివాహం చేసుకున్నా. నాలా మౌనంగా బాధలు భరించే ఆడపిల్లల కోసం హిమ్మత్ వాలి లడ్కియా (బ్రేవ్ గర్ల్స్) పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను మొదలుపెట్టా. నా జీవితాన్నే వాళ్లకి పాఠాలుగా చెబుతూ.. అమ్మాయిలకు ధైర్యం, తెగువ నూరి పోస్తున్నా. ❑

# తెల్ల జుట్టు తగ్గించే నూనెలు



**నాలుగు పదులు దాటగానే మొదలయ్యే తెల్ల వెంట్రుకలు..** ఇప్పుడు చిన్న వయసులోనే కనిపిస్తున్నాయి. జీవనశైలి మార్పులూ, పోషకాల లేమి, మెలనిన్ తక్కువగా ఉండటం వంటివన్నీ ఇందుకు కారణాలే. ఈ సమస్యను అధిగమించడానికి ఈ చిట్కాలు కొంతవరకూ తోడ్పడతాయి.

విటమిన్ మాత్రలతో.. సి,ఇ,బి7, బి9, బి12.. వంటి విటమిన్ల లోపం కారణంగా కూడా తెల్ల జుట్టు రావొచ్చు. తీవ్రమైన ఐరన్, జింక్ లోపంతోనూ ఈ ఇబ్బంది ఎదురవుతుంది. ఇలాంటప్పుడు వైద్యుల్ని సంప్రదిస్తే.. సంబంధిత సప్లిమెంట్లను సూచిస్తా. ఆహారంతోనూ ఈ పరిస్థితిని అధిగమించొచ్చు.

**ఉసిరి...** ఈ కాయల్లో యాంటాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు నెరసిపోకుండా కాపాడతాయి. పెరుగుదలకూ సహాయపడతాయి. ఉసిరిని చిన్న ముక్కలుగా కోసం గ్లాసు నీటిలో వేసి మరిగించాలి. సగం నీరయ్యాక దించి చల్లారనిచ్చి మాడుకు పట్టించాలి. అరగంట ఆగి మాములు నీళ్లతో తలస్నానం చేయాలి.

**కొబ్బరినూనె...** జుట్టుకు సరైన పోషకాలు అందకపోవడం వల్ల కూడా తెల్లవెంట్రుకలు వస్తుంటాయి తలకు కొబ్బరి నూనెను రోజూ పట్టించాలి.

**కరివేపాకు నూనె :** దీనిలో బయోయాక్టివ్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జట్టు సంరక్షణకు దోహదపడతాయి. ఇందుకు కప్పు కొబ్బరి నూనెలో గుప్పెడు కరివేపాకు వేసి మరిగించాలి. చల్లారాక వడపోసి దాన్ని మాడు నుంచి కుదుళ్ల వరకు పట్టించాలి. గంట తర్వాత గాఢత తక్కువ ఉండే షాంపుతో తలస్నానం చేస్తే సరి. ఇలా నెలకు రెండుసార్లైనా చేస్తే ఫలితం ఉంటుంది.

**కలబంద గుజ్జు :** క్యాల్షియం, సెలెనియం, జింక్, క్రోమియం వంటి పోషకాలు తల నెరవకుండా దోహదపడతాయి. ఇవన్నీ కలబంద గుజ్జులో పుష్కలంగా ఉంటాయి. ఈ గుజ్జుకి హెన్నా, కాఫీ, టీ డికాషన్ కలిపి తలకు రాస్తే క్రమంగా సమస్య తగ్గుతుంది.

**భృంగరాజ్ ఆయిల్:** వీటిలో మెలనిన్ ఉత్పత్తికి దోహదపడే బయోయాక్టివ్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జట్టుకు సహజమైన మెరుపును అందిస్తాయి. భంగరాజ్ నూనెను తలకు పట్టించి గంట తర్వాత గాఢత తక్కువ ఉండే షాంపుతో తలస్నానం చేయాలి. ఈ పొడికి నీటిని కలిపి పేస్ట్‌లా తయారుచేసి కూడా వాడుకోవచ్చు. ❑

# అందానికి గండభేరుండ డిజైన్లు





ఆధునికతను అందిపుచ్చుకోవడంలోనే కాదు.. సంప్రదాయ వైభవాన్ని ఫ్యాషన్ల రూపంలో చాటి చెప్పడంలోనూ ఈ తరం ఒకడుగు ముందే ఉంటోంది. అలా వైవిధ్యం కోరుకునే వారికోసం పాతకాలం నాటి డిజైన్లు ఇప్పుడు కొత్త సొగసులద్దుకుని మురిసిపోతున్నాయి. అలా నారసింహ రూపావతారాల్లో ఒకటైన గండభేరుండ ఆకృతిలో చేసిన పెండెంట్లూ, హారాల హవా నడుస్తోందిప్పుడు, కుందన్లూ, రాళ్లు నవరత్నాలు పొదిగిన ఈ నగలు మగువల మనసు దోచేస్తున్నాయి.









# చర్మం మంట నివారణకు..

మెడ, నడుము, మోచేతులు, మోకాళ్లు ఇలా చర్మం ముడతలుపడే చోట కొద్ది నల్లగా అవుతుంటుంది. కొందరిలో ఎర్రబారి దదుర్లు కూడా వస్తాయి. అందవిహీనతనూ, బాధనూ కలిగించే దీని నివారణ మన చేతిలోనే ఉంది.

- మెడ, నడుము, చేతి ముడతల వద్ద కనిపించని దుమ్ము పేరుకుని ఈ సమస్య మొదలవుతుంది. బూట్లు, సాక్స్ ధరించడం వల్ల గాలి సోకనందువల్లా దద్దురు వస్తుంది. అధిక బరువు కూడా కారణమే. చర్మం పరిశుభ్రంగా ఉంచుకోవడం, ముడతల్లో తడి లేకుండా చూడటం, తగినంత వ్యాయామం ద్వారా ఈ సమస్యను నివారించవచ్చు. చెమటగా అనిపించినప్పుడు స్నానం చేయండి లేదా వెట్ టిష్యూ వైప్స్‌తో మెల్లగా తుడవండి.
- కొన్నిసార్లు మెడ, చేతులు, కాళ్ల ముడతల్లో దురదగా లేదా మంటగా ఉంటుంది. అలాంటప్పుడు రుద్దినా, గోకినా చేస్తే పుండ్లు పడతాయి. బదులుగా టాల్కం పౌడర్ లేదా పెట్రోలియం జెల్లీ ఉపయోగించండి. దద్దుర్లు వచ్చిన ప్రదేశంలో హెయిర్ డ్రయర్ సాయంతో వేడి గాలి ప్రసరింపచేయడం ద్వారానూ ఫలితం ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది.
- మోచేతులూ మోకాళ్లకు క్రమం తప్పక కొబ్బరి నూనె రాసి మర్దనా చేస్తే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బిగుతుగా ఉండే దుస్తులు వేసుకోవద్దు. చెమటపట్టే సింథటిక్ వస్త్రాలను బదులు నూలువి ధరిస్తే మంచిది. ❑



**చెలి చిట్కా**

గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నాన బెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరం లోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# పనీర్ బొబ్బట్లు

**కావలసినవి :** పనీర్ తురుము, మైదాపిండి- 1 కప్పు చొప్పున, పంచదార పొడి- అరకప్పు, ఏలకుల పొడి-అరటీస్పూన్, పచ్చికోవా-కొద్దిగా, ఉప్పు-సరిపడా , నెయ్యి-4 టేబుల్ స్పూన్ల పైనే ,

**తయారీ :** ముందుగా మైదాపిండి, తగినంత ఉప్పు వేసుకుని.. నీల్లు పోసుంటూ చపాతీ ముద్దలా చేసుకుని పెట్టుకోవాలి. 2. అనంతరం ఒక బౌల్ తీసుకుని. అందులో పనీర్ తురుము, పంచదారపొడి, పచ్చికోవాల, ఏలకుల పొడి వేసుకుని చిన్న చిన్న బాల్స్‌లా చేసుకోవాలి. 3. ఇప్పుడు కొద్దికొద్దిగా మైదా మిశ్రమాన్ని తీసుకుని.. చిన్న చిన్న అట్లు మాదిరి ఒత్తుకోవాలి. 4. మధ్యలో పనీర్ మిశ్రమంతో తయారు చేసుకున్న బాల్స్‌ని ఉంచి చుట్టూ మైదా మిశ్రమంతో మళ్లీ బాల్స్‌లా చేసుకుని వాటిని అట్లుగా ఒత్తుకోవాలి. 5. వాటిని ఒకదాని తర్వాత ఒకటి పెనంపైన నేతిలో వేయిస్తే భలే రుచిగా ఉంటాయి. ❑




# ఆత్మవిశ్వాసాన్ని పెంచండి..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా పాపకు 13 సంవత్సరాలు. ఎనిమిదవ తరగతి చదువుతోంది. అమ్మాయిలో చాల ప్రవర్తనా లోపాలు ఉన్నాయి. ఎప్పుడు చూసినా గోళ్ల కొరుకుతూఉంటుంది. చదివేటపుడు, అన్నం తినే సమయంలోను గోళ్ల కొరుకుతుంది. రాసుకునే సమయంలోకూడ కుడి చేత్తో రాస్తూ, ఎడమ చేయి గోళ్ల కొరకుతుంటుంది. కొరికి కొరికి వేళ్ల మొద్దుబారి పోయాయి. ఒక్కోసారి రక్తం కూడ వచ్చేలా కొరుకుతుంది. ఇలా గోళ్ల కొరకడం మంచిదికాదు. అరిష్టం అని ఎన్ని సార్లు చెప్పినా వినిపించుకోదు. తిట్టికొట్టినా మార్పు రావటం లేదు. ఇటీవల ఒకరోజు కాలిగోళ్ల కొరకే ప్రయత్నం చేసింది. వీలు పడక పోవడంతో ఒదిలేసింది. ఆదృశ్యం చూసిన మా చిన్నమ్మాయికి నవ్వు ఆగలేదు. అమ్మా అక్కకు యోగా నేర్పిస్తే మంచిది, అప్పుడుకాళ్ళు కూడా నోటి వద్దకు తెచ్చుకుని తనివితీరా కాలివేలి గోళ్ల కొరికి తింటుందని హేళన చేస్తోంది. ఇదిలా ఉండగా ఎవరైనా కొత్తవారు ఇంటికివస్తే తన గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంటుంది. వారితో కలవాలన్నా, మాట్లాడాలన్నా భయపడుతుంది. రాత్రుల్లో పీడకలలు రావడం వల్ల ఉలిక్కిపడి లేవడం, తనలో తాను మాట్లాడటం చేస్తుంది. అప్పుడప్పుడు నిద్రలో పళ్ల కొరుకుతుంది. వారంలో కనీసం మూడుసార్లు అయినా నిద్రలో పక్క తడుపుతుంది. అన్నం తినడం, స్నానం చేయడం చూస్తే నత్తనడక గుర్తుకు వస్తుంది. చాల నిదానంగా తింటుంది. అర్థగంటకుపైగా స్నానం చేస్తుంది. ఎన్ని సార్లు చెప్పినా ఆమె ప్రవర్తనలో మార్పు రావడం లేదు. రెండేళ్ళకు ముందు మంత్రం వేయించి తాయత్తు కూడా కట్టించాము. అయినా ప్రయోజనం కనిపించడం లేదు. ఈ మధ్య కాలంలో చదువుపట్ల ఏకాగ్రత నిలపలేకపోతున్నది. చదువుతూ, చదువుతూ ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా ఉంటోంది. అలాగే చదివింది మొత్తం మరుసటి రోజుకే మరచి పోతున్నది. పది రోజుల క్రితం మాకు తెలిసిన ఒక డాక్టరు వద్దకు తీసుకెళ్లాము. ఆయన అమ్మాయితో చాల సమయం మాట్లాడిన తరువాత, ఆరోగ్య సమస్యలు యేవీలేవని చెప్పారు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమన్నారు. గోళ్ల కొరకడం కూడా మానసిక సమస్య అంటే నమ్మలేకపోతున్నాము. కాబట్టి మాకు సరైన పరిష్కారం చెప్పండి. **- ఒక సోదరి, తిరుపతి**

**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో ఆందోళన, సిగ్గు, బిడియం ఉన్నట్టు అర్థం అవుతున్నది. అలాగే ఈ సమస్య దీర్ఘకాలం కొనసాగడం వల్ల అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి) లక్షణాలు కూడా తలెత్తాయి. సాధారణంగా తీవ్రమైన సమస్యలను మాత్రమే మానసిక రుగ్మతలుగా భావిస్తుంటారు. అయితే అసాధరణ ప్రవర్తనలన్ని మానసిక సమస్యల లక్షణంగా భావించాలి. సాధారణంగా ఎప్పుడో ఒకప్పుడు గోళ్ళు కొరకడం అందరూ చేస్తుంటారు. అయితే నిత్యం గోళ్ల కొరకడం మాత్రం ఆందోళను, చిహ్నం భయం, ఆందోళన ఆత్మన్యూనత ఉన్నవాళ్ళు తరచు గోళ్ల కొరుకుతుంటారు. మీ అమ్మాయిలో ఈ సమస్య ఎక్కువగా ఉన్నందున దీన్ని దీర్ఘకాళిక, తీవ్ర సమస్యగా భావించాలి. సైకాలజిస్టు కౌన్సెలింగ్ ద్వారా ఆమెలో భయం పోగొట్టి ఆందోళన తగ్గిస్తారు. తనంతకు తాను ఈ సమస్య నుంచి బయట పడేందుకు తగిన మార్గాలను సూచిస్తారు. నిజానికి గోళ్ల కొరకడం మంచిదికాదు. ఈ అలవాటు వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాలు ఉన్నాయి. ఇది చెడు అలవాటు మాత్రమేకాదు. మానసిక సమస్యలకు చిహ్నం, అనారోగ్యానికి హేతువు. ఈ అలవాటు వల్ల గోళ్ల పాడవడమే కాకుండా సార్మేనేలా, క్లెబ్సిల్లా ఇతర చెడుబ్యాక్టీరియా నోట్లోకి వెళ్లడంవల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వేళ్ళ చివరి చర్మం, కణజాలం దెబ్బతింటుంది. ఒక్కోసారి గోళ్ల చుట్టూ పుండ్లు ఏర్పడుతాయి. కొందరికి కడుపు ప్రేగుల్లో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. కొందరిలో కాల్షియంలోపం వల్ల ఈ సమస్య వస్తుంది. మీ అమ్మాయిని పరీక్షించిన డాక్టరు ఇలాంటివి యేమీ లేదనడం ఒక విధంగా అదృష్టంగా భావించాలి. కౌన్సెలింగ్ చేయించడం ద్వారా ఆమె ఆలోచన ప్రవర్తనలో మార్పు తీసుకరావడం మొదట చేయాల్సినపని. అలాగే గోళ్లకు నెయిల్ పాలిష్ వేయడం వల్ల వేళ్ళు నోట్లోపెట్టుకోగానే పాలిష్ వాసన వస్తుంది. దీని వల్ల అయిష్టత ఏర్పడుతుంది. అలాగే చేతిపేళ్ల చివర్ల గోళ్లకు ఆలోవెరా జల్ రాయడం చేయవచ్చు. దీనివల్ల వేళ్ల నోటిలో పెట్టగానే చేదుగా ఉండటం వల్ల వెంటనే తీసేస్తారు. అలాగే గోళ్లను చిన్నగా కత్తిరించడం చేయాలి. టెన్షన్ వల్ల గోళ్ళు కొరికే వారికి చూయింగ్ గమ్ ఇస్తే మంచిది. అది నములుతున్నందువల్ల గోళ్ల కొరకాలన్న తపన జనించదు. అలాగే స్ట్రెస్‌బాల్ నలుపుతుండటం కూడ ఒక మార్గం అయితే ఇవన్నీ విరక్తికలిగించడాని, డైవర్షకు తోడ్పడుతాయి. ఆందోళన తగ్గించి, ఆత్మవిశ్వాసం పెంచడం శాశ్వత పరిష్కారం, ఆమెలో గూడు గట్టుకున్న భయం, ఆందోళన, ఆత్మన్యూనతను వెలికితీసి, బయట పడేయాలి. దీనికి నిపుణుల సహాయం తప్పనిసరని గుర్తించండి. అంతే తప్ప తిట్టి, కొట్టి అలవాట్లను మాన్పించడం వీలుకాదు. దీనివల్ల మరింత ఆందోళన కలిగే అవకాశం ఉంది. కాగా మంత్రాలు వేయించడం, తాయత్తులు కట్టించడం వల్ల మానసిక సమస్యలు తగ్గవని గుర్తించండి. ఇలాంటి వాటివల్ల చిన్నస్థాయి సమస్యలు తగ్గవచ్చు తప్ప దీర్ఘకాలిక సమస్యలు తగ్గవు. అంటే నమ్మకం వల్ల ధైర్యం వచ్చి చిన్న చిన్న సమస్యలనుంచి బయటపడవచ్చని అర్థం. ❑



వ్యధ

# కుదరదా? సరేలే !

ఆధ్యాత్మికం




**13 మార్చి 1924న** హార్దా నుండి కృష్ణారావు నారాణరావ్ పారూళ్కర్ కుటుంబంతో సాయంకాలం నర్మదా నదీ తీరం చేరుకున్నారు. అప్పటికి కొంచెం చీకటి పడుతోంది. వారు ఆ నర్మదా నదిని దాటి ఆవలితీరం చేరాలి. వారు అసలు ఎప్పుడో అక్కడకు చేరుకుని ఉండవలసినది. దారిలో బండి చక్రం ఇరుసు ఊడిపోవటం వలన అంత ఆలస్యం అయింది. కారణం ఇది అని చెప్పినా ఎవరూ నదిని దాటిస్తామని ముందుకు రాలేదు. డబ్బు ఎక్కువగానే ఇస్తామన్నారు అయినా ఒప్పుకోలేదు. అందరికి నిరాశ ఏర్పడ్డది. వెనుకకు వెళ్లిపోదాం అనే నిశ్చయానికి వచ్చారు కృష్ణారావ్. ఈ లోగా ఎవరో ఫకీరు వచ్చాడు. వస్తూనే జబర్దస్తీగా ఫకీరు మేము పగలంతా అటూ, ఇటూ తిరుగున్నాము. పద, మమ్మల్ని ఆవలి తీరం చేర్చు అన్నాడు. ఆ ఫకీరు కృష్ణారావ్ కుటుంబం ఉన్న చోటుకు వచ్చి మీరు ఆవలి తీరం చేరాలా? అని అడిగాడు. అవును అన్నారు వారు. కారణం కూడా చెప్పారు ఫకీరుకు. పడవ వాడు రానన్నాడు. అప్పుడు ఆ ఫకీరు ఇక్కడ అజమాయిషీ అంతా ఎవరు చేస్తారు? అని అడిగాడు. ఇదంతా ఆంగ్లేయుల అధీనంలో ఉన్నది అన్నాడు పడవవాడు. సరే నేను ఇప్పుడే స్టేషనుకు వెళ్లి ఉత్తర్వులు తీసుకువస్తాను అని ఆ ఫకీరు వెళ్ళిపోయాడు స్టేషన్ వైపు. ఆ పడవవాడు మిమ్మల్ని పడవలో ఆవలి తీరానికి తీసుకువెళతాను రండిఅన్నాడు కృష్ణారావ్ కుటుంబాన్ని చూసి. మనస్సు మార్చుకోవటానికి కారణం ఏమి చెప్పలేదు ఆ పడవవాడు. ఇంకా ఆ పడవ వాడు తొందరగా రండి అనసాగాడు. అందరూ సామాన్లతో పడవ ఎక్కారు. పడవ కదిలింది ఆవలి తీరం చేరింది. కృష్ణారావ్ కుటుంబ సభ్యులకు కళ్ళ నుండి నీళ్లు వచ్చాయి. ఆ ఫకీరు ఎవరో కాదు సాయిబాబాయే అని వారు గ్రహించారు. కృష్ణారావ్ మావంటి మూర్ఖులు, సంసార చక్రంలో ఇరుక్కుపోయిన వారికి ఇటువంటి లీలలను చూపకుంటే సాయిబాబా చరణాలపై శ్రద్ధ కలగదు. సాయి చరణాలపై శ్రద్ధ కలిగేటట్లు చేయమని సాయిని ప్రార్థిస్తున్నాను అంటారు. నది ఆవలి తీరం చేర్చటమే కాదు, సంసార సాగరాన్ని కూడా దాటిస్తాడు సాయి.

\- యం.పి.సాయినాథ్



## బజ్‌రంగ్, వినేశ్ 'ఎంట్రీ'పై వివాదం

**న్యూఢిల్లీ:** బజ్‌రంగ్ పునియా, వినేశ్‌ఫొగాట్‌కు ఆసియా క్రీడల్లో నేరుగా ప్రవేశం కల్పించినట్లు డబ్ల్యుఎఫ్‌ఐ అడ్‌హక్ కమిటీ చేసిన ప్రకటనపై వివాదం రాజుకుంది. ట్రయల్స్ నుంచి వీరిద్దరికీ మినహాయింపు కల్పించడంపై కొందరు రెజ్లర్లుతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎంపిక ప్రక్రియపై భారత ఒలింపిక్ సంఘం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆసియా గేమ్స్‌కు బయల్దేరే కొద్ది రోజుల ముందు రెజ్లర్ల తుది ఎంపిక ఉంటుందని వెల్లడించింది. వ్యక్తిగత ఈవెంట్లలో ఆటగాళ్ల ఎంపిక ప్రక్రియ అథ్లెట్ల నిలకడైన ప్రదర్శన, అత్యున్నత స్థాయిలో పోటీపడే సామర్థ్యాలపై ఆధారపడే ఉంటుంది. అలాంటి సమయంలో నైపుణ్యం, పోటీతత్వంలో తమ ట్రాక్ రికార్డ్‌ను నిరూపించుకున్న బృందానికి భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించే అవకాశం లభిస్తుంది అని ఒలింపిక్ సంఘం వెల్లడించింది. ఇక రెజ్లింగ్ విషయానికొస్తే ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు రెజ్లర్ల ఎంపిక ప్రక్రియఅంతర్జాతీయ సమాఖ్య నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా న్యాయపరంగా ఉంటుంది.

# విండీస్‌తో రెండో టెస్టు!

## కీలక అప్‌డేట్ ఇచ్చిన రోహిత్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో రెండో టెస్టుకు టీమిండియా సిద్ధమయింది. ఈ క్రమంలో ఇప్పటికే ట్రినిడాడ్‌కు చేరుకున్న రోహిత్ సేన క్వీన్స్ పార్క్ ఓవల్‌లో జరుగనున్న మ్యాచ్‌కు సన్నద్ధమవుతోంది. కాగా రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటికే భారత జట్టు 1,0తో ఆధిక్యంలో ఉన్న విషయం తెలిసిందే. స్పిన్‌కు అనుకూలించిన డొమినక పిచ్‌పై టీమిండియా స్టార్ బౌలర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా తిప్పేడయంతో ఆతిథ్య జట్టుకు భారీ ఓటమి తప్పలేదు. టర్నింగ్ పిచ్‌పై అశూ ఏకంగా 12 వికెట్లు పడగొట్టగా జడ్డూ 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ఓపెనర్లు రోహిత్‌శర్మ, యశస్వి జైశ్వాల్ సెంచరీలతో చెలరేగడం టీమిండియాకు కలసివచ్చింది. స్పిన్నర్ల మాయాజాలం, ఓపెనర్ల శుభారంభంతో టీమిండియాకు విజయం నల్లేరు మీద నడకే అయింది.

ఏకంగా ఇన్నింగ్స్ మీద 141 పరుగులతో గెలుపు భారత్ సొంతమైంది. దీంతో స్పిన్‌కు అనుకూలించే పిచ్ తయారు చేయించి తమ గొయ్యి తామే తీసుకున్నారంటూ విండీస్ బోర్డుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ట్రినిడాడ్‌లోని పోర్ట్ ఆఫ్ స్పెయిన్ పిచ్ ఎలా ఉంటుందన్న ఆసక్తి నెలకొంది. అదేవిధంగా టీమిండియాలో మార్పులపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రెండో టెస్టుకు ముందు ప్రెస్‌తో మాట్లాడిన భారత సారథి రోహిత్‌శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. డొమినికాలో పిచ్‌చూడగానే మాకు పూర్తి అవగాహన వచ్చింది. అక్కడి పరిస్థితులు కూడా అవగతయ్యాయి. కానీ ఇక్కడ పరిస్థితి ఎలా ఉంటుందో మాకు తెలియదు. వర్షం పడే అవకాశాలు ఉన్నాయనే మాటలు వినిపిస్తున్నాయి. ఇక జట్టులో పెద్దగా మార్పులు ఉండక పోవచ్చు. అయితే పిచ్‌పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటాం. అని జట్టు కూర్పుపై అప్‌డేట్ ఇచ్చాడు. ఇక జట్టులోకి యశస్వి వంటి యువ ఆటగాళ్ల రాక గురించి మాట్లాడుతూ ఖచ్చితంగా మార్పు అనేది ఉండాలి. అది ఈ రోజైనా రేపైనా కావచ్చు. అయితే మా కుర్రాళ్లు అద్భుతంగా ఆడుతున్నారు. సీనియర్లుగా వాళ్లకు మేం చెప్పాలో అది చేతల్లో చూస్తున్నాం. వాళ్ల పాత్ర అర్థమయ్యేలా చెబుతున్నాం. ఇప్పుడు వాళ్ల వంతు. మ్యాచ్‌కు ఎలా సన్నద్ధమవ్వాలి. ఎలా ఆడాలి అన్నది వాళ్లే చూసుకోవాలి అని సీనియర్లు, జూనియర్లను ఉద్దేశించి రోహిత్ చెప్పుకొచ్చాడు. కాగా జులై 20 నుంచి విండీస్, టీమిండియా మధ్య రెండో టెస్టు ఆరంభం కానుంది. ఇదిలా ఉంటే స్పిన్ విభాగంలో అశూ, జడ్డూలతో పాటు అక్షర్ పటేల్‌కు చోటు దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు పేసర్లకు చాన్స్ ఇచ్చే క్రమంలో సిరాజ్‌తో పాటు ముకేశ్ కుమార్‌ను ఆడించాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. దీంతో శార్దూల్ ఠాకూర్, జయదేవ్ ఉనాద్కట్‌లపై వేటు పడే అవకాశం ఉంది.



ఆట

## భారత్, పాకిస్థాన్ మ్యాచ్

### ఆసియా కప్ షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ:** క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2023 షెడ్యూల్ వచ్చేసింది. ఎదురు చూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ షెడ్యూల్‌ను ఆసియా క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. ఆగస్టు 30న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 17న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగియనుంది. టోర్నీలో అత్యంత కీలకమైన భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 2న శ్రీలంకలోని కాండీ వేదికగా జరగనుంది. మొత్తం 6 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో రెండు గ్రూపులుగా విభజించారు. ఇండియా, పాకిస్థాన్, నేపాల్ జట్లు గ్రూప్ ఏలో ఉన్నాయి. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక గ్రూప్ బిలో ఉన్నాయి. ఆయా గ్రూపుల్లో టాప్ 2లో నిలిచిన జట్లు 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో టాప్ 2లో నిలిచిన జట్లు ఫైనల్‌లో తలపడతాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత జట్టు పాకిస్థాన్‌తోపాటు నేపాల్‌తో కూడా ఓ మ్యాచ్ ఆడనుంది. సెప్టెంబర్ 2 ఇండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. సెప్టెంబర్ 4నభారత జట్టు నేపాల్‌తో తలపడనుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈటోర్నీలో భారత్, పాకిస్థాన్ 3 సార్లు తలపడే అవకాశాలున్నాయి. లీగ్‌స్టేజ్, సూపర్ 4, ఫైనల్‌లో ఈ 2 జట్లు తలపడే అవకాశాలు ఉన్నాయి. ఇక ఆగస్టు 30న జరగనున్న టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో పాకిస్థాన్, నేపాల్ తలపడనున్నాయి. పాకిస్థాన్‌లో ఈ మ్యాచ్ జరగనుంది. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 5 వరకు గ్రూప్ దశ పోటీలు జరగనున్నాయి. సెప్టెంబర్ 6 నుంచి 15 వరకు సూపర్ 4 పోటీలు జరగనున్నాయి. శ్రీలంకలోని కొలంబో వేదికగా సెప్టెంబర్ 17న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో టోర్నీ ముగుస్తుంది. ప్రపంచకప్‌నకు ముందు జరగనున్న ఆసియా కప్ ఈసారి వన్డే ఫార్మాట్‌లో జరగనుంది. ఆసియా కప్‌కు ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో శ్రీలంక, పాకిసాథన్ అతిథ్యమివ్వనున్నాయి. టోర్నీలో మొత్తం 13 మ్యాచ్‌లు జరగనున్నాయి. అందులో శ్రీలంకలో 9, పాకిస్థాన్‌లో 4 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరగనున్నాయి.

## ఐసిసి నుంచి బిసిసిఐకి 230 మిలియన్‌డాలర్ల వాటా

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్య దేశాలకు తన ఆదాయంలో వాటాల శాతాన్ని ఇటీవల ప్రకటించింది. 600 మిలియన్ డాలర్ల నుంచి ఆయా బోర్డులకు వీటిని కేటాయించింది. ఈ పంపకాల్లో తమకు వచ్చిన వాటాపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పంపకాల్లో 2024, 27 సైకిల్‌లో పెద్ద మొత్తంలో బిసిసిఐకి రానుంది. 230 మిలియన్ డాలర్లను అది సొంతం చేసుకుంది.

ఇది ఐసిసి మొత్తం ఆదాయంలో 38.5 శాతం. గతంతో పోల్చుకుంటే బిసిసిఐ వాటా 72 శాతం పెరగడం విశేషం. ఇక మరోవైపు దాయాది పాకిస్థాన్‌కు 5.75 శాతం మాత్రమే రానుంది. 2024, 27 సైకిల్‌కు ఆదేశం ఐసిసి నుంచి 34.51 మిలియన్ డాలర్లు మాత్రమే పొందనుంది. గతంతో పోల్చుకుంటే పాకిస్థాన్ వాటా రెట్టింపు స్థాయిలో ఉన్నప్పటికీ పిసిబి దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆదాయంలో వాటాలను నిర్ణయించే పద్ధతిపై తన అసమ్మతిని తెలిపింది. ఇక కొత్త మోడల్ ఆమోదానికి చెందిన ఓటింగ్ ప్రక్రియను వచ్చే ఐసిసి సమావేశానికి వాయిదా వేయాలని పిసిబి ప్రతిపాదించగా ఇతర సభ్యులు వ్యతిరేకించారు. అంతిమంగా మెజారిటీ సభ్యులు దీన్ని వాయిదా వేసేందుకు ఎలాంటి కారణ: లేదని తెలిపారు. మోడల్‌కు అనుకూలంగా ఓటు వేశారు. అయితే పాక్ తన అసమ్మతిని తెలిపింది అని పిసిబి ఓ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఆసియా కప్ షెడ్యూల్‌ను పిసిబి ఈ వారం వెల్లడించే అవకాశం ఉంది.



## గూగుల్, చాట్‌జిపిటికి పోటీగా మెటా

**వాషింగ్టన్, జులై 19:** గత కొంతకాలంగా కృత్రిమ మేథపై అనేక కంపెనీలు విపరీతంగా ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా కూడా ఏఐ రంగంలో సేవలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే ఓపెన్ సోర్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను ప్రారంభిస్తున్నట్లు సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ వెల్లడించారు. ఓపెన్ ఏఐ చాట్‌జిపిటి, గూగుల్ బార్డ్ చాట్‌బాట్‌లకు పోటీగా మెటా దీన్ని తీసుకొచ్చింది. కాగా దీన్నిఉచితంగా వినియోగదారులకు అందించనున్నట్లు జుకర్‌బర్గ్ తెలిపారు. చాట్‌జిపిటి, బార్డ్ చాట్‌బాట్‌లకు కీలకమైన లాంగ్వేజ్ మోడల్‌ను ఓపెన్‌ఏఐ, గూగుల్ ఇప్పటికే అభివృద్ధి చేశాయి. ఈ రెండు టెక్ రంగంలో విశేష ఆదరణసొంతం చేసుకున్నాయి. ఈక్రమంలోనే కొద్ది నెలల క్రితం కృత్రిమ మేధ రంగంలోకి అడుగుపెట్టిన మెటా, లీమా అనే పేరుతో సరికొత్త లాంగ్వేజ్ మోడల్‌ను అందుబాటులోకి తెచ్చింది. అయితే ఇది నేరుగా వినియోగదారులకు కాకుండా పరిశోధకులు మాత్రమే ఉపయోగించుకునేలా రూపొందించింది. ఇప్పుడు ఏఐకిఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో పరిశోధకులతో పాటు, వాణిజ్య అవసరాల నిమిత్తం లీమా2 పేరుతో మరో శక్తిమంతమైన లాంగ్వేజ్ మోడల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇదిఓపెన్‌సోర్స్ ఏఐ మోడల్. మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో కలిసి తీసుకొచ్చింది. ఓపెన్ సోర్స్ అనేది ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఎందుకంటే ఇది ఎక్కువ సంఖ్యలో డెవలపర్లకు కొత్త టెక్నాలజీతో మమేకం అవడానికి వీలు కల్పిస్తుంది. భద్రతవిషయంలో కూడా మెరుగ్గా పనిచేస్తుంది అని మెటా సిఇఒ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో తెలిపారు.

## యుకెలో టాటా భారీ పెట్టుబడి..

**లండన్, జులై 19:** దేశీయ వ్యాపా ర దిగ్గజం టాటా గ్రూప్ భారత్ వెలుపల భారీ పెట్టు బడి పెట్టనుంది. బ్రిటన్‌లో 4 బిలి యన్ పౌండ్లతో ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ ప్లాంట్ (గిగా ఫ్యాక్టరీ)ను ఏర్పాటు చేయనుంది. టాటా గ్రూప్ నిర్ణయం పట్ల బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ప్రశంసలు కురిపించారు. టాటా గ్రూప్ పెట్టుబడి ద్వారా వేలాది సంఖ్యలో ఉద్యోగ సృష్టి జరగబోతోందని చెప్పారు. టాటా గ్రూప్‌నకు దేశీయంగా టాటా మోటార్స్‌తో పాటు యూకేలో లగ్జరీ కార్లు తయారు చేసే జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఉంది. ఈ నేపథ్యంలో 40జిడబ్ల్యుహెచ్ గిగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. 2026లో కొత్త గిగా ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది. ఒకసారి గిగా ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చాక జెఎల్‌ఆర్‌తో పాటు ఇతర కార్ల తయారీదారులకు ఉపయోగపడనుంది. సోమర్‌సెట్‌లో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యుకేలో టాటా గ్రూప్ ఏర్పాటుచేయబోతున్న గిగా ఫ్యాక్టరీ, తమ కార్ల తయారీ పరిశ్రమను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని రిషి సునాక్ పేర్కొన్నారు. దీనివల్ల ఎంతోమందిని ఉపాధిద అవకాశాలు లభిస్తాయని చెప్పారు. నెట్ జీరో వైపు అడుగులకు ఇది దోహదం చేయడంతో పాటు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఉపకరిస్తుందని తెలిపారు. భారత్ వెలుపల టాటా గ్రూప్ తన తొలి గిగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు బ్రిటన్‌ను ఎంచుకోవడం గర్వంగా ఉందని సునాక్ పేర్కొన్నారు.

## 'కాకా' లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జులై 19:** కాకా ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. కంపెనీ షేర్లు దాదాపు 100శాతం ప్రీమియంతో బిఎస్‌ఇలో రూ.115.71 వద్ద లిస్ట్ అయ్యాయి. లిస్టింగ్‌లో కాకా ఇండస్ట్రీస్ లిమిటెడ్ స్టాక్ 5శాతం ఎగువ సర్క్యూట్‌లో ముగిసింది. కంపెనీ షేర్ ఐపిఒ ఇష్యూ ధర కంటే రూ.5.71 ఎక్కువకు లిస్టింగ్ జరిగింది. కంపెనీ ప్రైస్ బ్యాండ్ పరిశీలిస్తే రూ.55–58గా కంపెనీ నిర్ణయించింది. కాకా ఇండస్ట్రీస్ ఐపిఒ లాట్ పరిమాణం 2వేల షేర్లుగా ఉంది. ఐపిఒ మొదటి రోజు జులై 10న కాగా ఇండస్ట్రీస్ 19.23 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. జులై 11న ఇష్యూ ముగిసింది. జులై 17న షేర్ల కేటాయింపు జరిగింది. బిగ్‌షేర్ సర్వీసెస్



ప్రైవేట్ లిమిటెడ్ ఐపిఒకి రిజిస్ట్రార్‌గా ఉంది. హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ మేనేజర్‌గా ఉంది. కాకా ఇండస్ట్రీస్ ప్రాథమికంగా తలుపులు, కిటికీలు, ఫాల్స్ సీలింగ్‌లు, వాల్ ప్యానలింగ్, కిచెన్ క్యాబినెట్స్‌తో పాటు ఇతర ఇంటీరియర్ వర్క్‌లలో ఉపయోగించే పాలిమర్ ఆధారిత ప్రొఫైల్‌లను తయారీ వ్యాపారంలో ఉంది. దీని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో పివిసి ప్రొఫైల్‌లు, యుపివిసి డోర్స్ అండ్ విండో ప్రొఫైల్‌లు, డబ్ల్యూపిఐ ప్రొఫైల్‌లతో పాటు 1200 కంటే ఎక్కువ ఎస్‌కెయులు ఉన్నాయి.

## యూనికార్న్‌లకు లాభాల జోష్

**న్యూఢిల్లీ, జులై 19:** దేశంలోని యూనికార్న్ కంపెనీలు భవిష్యత్తులో మెరుగైన లాభాలను సాధించనున్నాయని ఓ నివేదిక వెల్లడించింది. గత కొన్ని నెలలుగా కంపెనీలు ఖర్చులను ఆదా చేయడం, ఆదాయం పెంచే చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో 2021–22లో లాభదాయకమైన భారతీయ యూనికార్న్‌ల సంఖ్య 30 ఉండగా, ఇది 2026–27 నాటికి 55కి చేరుకుంటుందని నవేదిక అంచనా వేసింది. ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ రెడ్‌సీర్ స్ట్రాటజీ తాజా నివేదిక ప్రకారం, ఇదే సమయంలో యూనికార్న్ కంపెనీల మొత్తం నష్టం 7.1 బిలియన్ డాలర్ల నుంచి 1.9 బిలియన్ డాలర్లకు తగ్గనుంది.



ప్రస్తుతం దేశంలో 100 యూనికార్న్ కంపెనీలున్నాయి. అందులో 50 శాతం యూనికార్న్ కంపెనీలు 2027 నాటికి లాభదాయకంగా మారనున్నాయి. ప్రస్తుతం వాటిలో 20శాతం కంపెనీలు నియంత్రణ పరమైన సవాళ్లు, మెరుగైన వ్యాపార నమూనా లేని కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. కొంతకాలంగా యూనికార్న్ కంపెనీలు నిధుల సమీకరణ, వాల్యూయేషన్ తగ్గుదల, కొత్త విధానాలకు మారడం వంటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అందుకే 2021–22లో 68 యూనికార్న్‌లు నష్టాలను చూశాయి. ఈ యేడాదిలో ఆ సంఖ్య 43కి తగ్గే అవకాశం ఉంది. గత యేడాది ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2026–27 నాటికి యూనికార్న్ కంపెనీలు తమ లాభాలను ఐదు రెట్లు పెంచుకోవచ్చని రెడ్‌సీర్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ఫిన్‌టెక్, ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్, ఇ–కామర్స్ రంగాల్లోని యూనికార్న్‌లు రానున్న రోజుల్లో అధిక లాభాలను ఆర్జించగలవని నివేదిక పేర్కొంది.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.